TGTEL/25/A0880

# నమస్తే భారత్

తెలుగు దినపత్రిక

NAMASTHE BHARAT TELUGU DAILY

విలేకరులు కావలెను


నమస్తే భారత్ తెలుగు దినపత్రిక

తెలంగాణ వ్యాప్తంగా అన్ని జిల్లాలు,
నియోజకవర్గాలు, మండలాల వారిగా విలేకర్లు కావలెను.
పొలిటికల్, ప్రజాసమస్యలు, అక్రమాలపై వార్త రాసే పట్టు కలిగిన
వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వబడును.

9490617567 9490617666

మల్కాజిగిరి MALKAJGIRI | సంపుటి : 01 VOLUME : 01 | సంచిక : 98 ISSUE NO : 98 | చీఫ్ ఎడిటర్ : చిన్నబాబు CHIEF EDITOR : CHINNABABU | శనివారం, సెప్టెంబర్ 13 2025 Saturday,September,13,2025 | పేజీలు : 8 PAGES : 8 | వెల : రూ. 4/- RS : 4/-

## జాతుల ఘర్షణల తర్వాత మణిపూర్‌కు తొలిసారి ప్రధాని మోదీ




**ఇంఫాల్:** ప్రధాని నరేంద్ర మోదీ శనివారం మణిపూర్‌లో పర్యటించనున్నారు. 2024 మే నెలలో మణిపూర్‌లో రెండు వర్గాల మధ్య తీవ్రమైన హింస చోటుచేసుకున్న విషయం తెలిసిందే. ఆ ఘటన తర్వాత ఆ రాష్ట్రాన్ని మొదటిసారి మోదీ విజిట్ చేయనున్నారు. ఈశాన్య రాష్ట్రాల్లో ప్రధాని మోదీ పర్యటించనున్న విషయాన్ని ఇవాళ పీఐబీ వెల్లడించింది. మణిపూర్‌తో పాటు మిజోరం, అస్సం, బెంగాల్, బీహార్ రాష్ట్రాల్లో 13వ తేదీ నుంచి 15వ తేదీ వరకు మోదీ పర్యటిస్తారని పీఐబీ పేర్కొన్నది.సమగ్ర, సుస్థిర, సమృద్ధికరమైన అభివృద్ధి సాధించే దిశగా ప్రధాని మోదీ పర్యటన సాగనున్నది. మణిపూర్‌లోని చురాచాంద్‌పుర్‌లో సుమారు 7300 కోట్లకు సంబంధించిన పలు అభివృద్ధి పనులకు ప్రధాని మోదీ శంకుస్థాపన చేయనున్నారు. మణిపూర్ అర్బన్ రోడ్స్, డ్రైనేజీ, అసెట్ మేనేజ్మెంట్ ప్రాజెక్టు కోసం 3600 కోట్లు ఖర్చు చేస్తున్నారు. 2500 ఖర్చుతో అయిదు జాతీయ రహదారులు నిర్మించనున్నారు. మణిపూర్ ఇన్ఫోటెక్ డెవలప్మెంట్ ప్రాజెక్టు, 9 ప్రదేశాల్లో వర్కింగ్ వుమెన్స్ హాస్టల్స్ నిర్మాణం కోసం పనులు ప్రారంభించనున్నారు. ఇంఫాల్‌లో సుమారు 1200 కోట్ల ఖర్చుతో చేపట్టనున్న అభివృద్ధి ప్రాజెక్టులను ఆవిష్కరించనున్నారు.ఈశాన్య రాష్ట్రాల్లో సుమారు 71,850 కోట్ల ఖరీదైన ప్రాజెక్టులకు మోదీ శంకుస్థాపన చేయనున్నారు. బీహార్‌లో జాతీయ మకానా బోర్డును ప్రారంభించ నున్నారు. ప్రాంతీయ సంబంధాలను బలోపేతం చేసేందుకు.. బీహార్‌లోని పుర్నియా విమానాశ్రయంలో కొత్త టర్మినల్ బిల్డింగ్‌ను ప్రారంభించనున్నారు. పుర్నియాలో సుమారు 36 వేల కోట్ల ఖరీదైన ప్రాజెక్టుల చేపట్టనున్నారు. మిజోరంలోని ఐజ్వాల్‌లో సుమారు 9 వేల కోట్ల ఖరీదైన డెవలప్మెంట్ పనులు ప్రారంభంకానున్నాయి. మిజోరంలో బైరాబి–సైరంగ్ మధ్య కొత్త రైల్వే లైన్‌ను ప్రారంభించనున్నారు.గౌహతిలో జరగనున్న డాక్టర్ భూపెన్ హజారికా శత జయంతి ఉత్సవాల్లో మోదీ పాల్గొంటారు. అస్సాం లో సుమారు 18,350 కోట్ల విలువైన పనులకు ప్రఘధాని మోదీ శంకుస్థాపన చేస్తారు. మణిపూర్‌లో మోదీ పర్యటించనున్న అంశంపై రాహుల్ గాంధీ స్పందించారు. మణిపూర్ ఇష్యూ చాన్నాళ్ల నుంచి ఉందన్నారు. ప్రధాని అక్కడకు వెళ్లడం సంతోష కరం అన్నారు. కానీ ప్రస్తుతం వోట్ చోరీ అంశం కీలకమై ఒదన్నారను. హర్యానా, మహారాష్ట్రలో ఎన్నికల ఫలితాలను మార్చేశారన్నారు. వోట్ చోరీ జరిగినట్లు ప్రజలు ఆరోపిస్తున్నారని రాహుల్ అన్నారు.మోదీ మణిపూర్ పర్యటన గురించి సీపీఎం నేత బృందా కారత్ స్పందించారు. తీవ్రమైన సంక్షోభం నెలకొన్న ఓ రాష్ట్రాన్ని ప్రధాని ఇన్నాళ్ల వరకు విజిట్ చేయకపోవడం వరల్డ్ రికార్డుగా భావించాల్సి వస్తోందన్నారు. సంక్షోభం ఉన్న పరిస్థితుల్లో ప్రధాని జోక్యం చేసుకోవాలన్నారు. మణిపూర్ రగిలిపోతున్న సమయంలో.. ప్రధాని మోదీ మౌనంగా ఉన్నారని ఆరోపించారు. రెండేళ్ల నుంచి అక్కడ జరుగుతున్న అక్రమాలకు ఆయన బాధ్యత తీసుకోవడం లేదని ఆమె పేర్కొన్నారు.

## రాహుల్ గాంధీ ఈ చోరీ సంగతేంటి మరి



తెలంగాణ ప్రభుత్వానికి సంబంధించి.. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని ఉద్దేశించి.. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తాజాగా ఓ ట్వీట్ చేశారు. రాహుల్ గాంధీ ఓట్ల చోరీ ఆరోపణలకు కౌంటర్‌గా.. ఎమ్మెల్యేల చోరీ అంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను కాంగ్రెస్ పార్టీలోకి చేర్చుకున్నారంటూ.. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై కేటీఆర్ మరోసారి తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఇక వీళ్లను మీరు గుర్తుపట్టగలరా అంటూ రాహుల్ గాంధీకి కేటీఆర్ సెటైర్లు కూడా వేశారు.తెలంగాణలో పార్టీ మారిన ఎమ్మెల్యేల వ్యవహారం తీవ్ర చర్చనీయాంశంగా మారిన సంగతి తెలిసిందే. ఈ విషయంలో బీఆర్ఎస్ పార్టీ.. సుప్రీంకోర్టును ఆశ్రయించగా.. దీనిపై తుది నిర్ణయం స్పీకర్‌కే అప్పగించింది. ఇప్పుడు స్పీకర్ ఏం నిర్ణయం తీసుకుంటారు అనేది.. సర్వత్రా ఉత్కంఠగా మారింది. అయితే రాజకీయంగా మాత్రం. ఎమ్మెల్యేల పార్టీ మార్పు వ్యవహారం అధికార కాంగ్రెస్.. ప్రతిపక్ష బీఆర్ఎస్, బీజేపీల మధ్య తీవ్ర మాటల యుద్ధానికి కారణం అవుతోంది. కాంగ్రెస్ పార్టీలో చేరిన పార్టీ ఎమ్మెల్యేలపై వేటు వేయాలని బీఆర్ఎస్ పార్టీ వాదిస్తుండగా.. గతంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలను బీఆర్ఎస్ చేర్చుకుంది కదా అంటూ హస్తం పార్టీ ఎదురుదాడి చేస్తోంది. ఇక బీఆర్ఎస్, కాంగ్రెస్ రెండు పార్టీలు రాజ్యాంగాన్ని అపహాస్యం చేస్తున్నాయని బీజేపీ ఆరోపిస్తోంది.ఈ నేపథ్యంలోనే తాజాగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీమంత్రి కేటీఆర్.. లోక్‌సభలో ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని ఉద్దేశించి ఎక్స్‌లో ఒక ట్వీట్ చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు. కాంగ్రెస్ పార్టీలో చేరినప్పటి ఫొటోలను ఆ ట్వీట్‌లో కేటీఆర్ షేర్ చేశారు. ఈ ఫొటోల్లో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్న వాళ్లను రాహుల్ గాంధీ గుర్తు పడతారా అని ప్రశ్నించారు. వారు ఢిల్లీలో కూడా రాహుల్ గాంధీని కలిశారని పేర్కొన్నారు.ఫిరాయించిన ఎమ్మెల్యేలు తాము పార్టీ మారలేదని చెబుతున్నారని.. అయితే వారు వేసుకున్నది కాంగ్రెస్ పార్టీ కండువా కాదా అని నిలదీశారు. దీనికి రాహుల్ గాంధీ అంగీకరిస్తారా అని కేటీఆర్ ప్రశ్నించారు. ఇది ఎమ్మెల్యేల చోరీ కాదా.. ఓట్ చోరీ కంటే ఇది చిన్న విషయమా అంటూ రాహుల్ గాంధీకి కేటీఆర్ ప్రశ్నల వర్షం కురిపించారు

## భారత ప్రధానిగా నాలుగోసారి నరేంద్రమోదీనే



**అమరావతి, సెప్టెంబర్ 12:** భారతదేశానికి నాలుగోసారి ప్రధానిగా నరేంద్రమోదీనే ఉంటారని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు చెప్పారు. వచ్చే దశాబ్దంలో ఏపీతోపాటు, దేశంలో అద్భుతాలు జరుగుతాయని ఆయన అన్నారు. ఒక సీఎంగా భావితరాల కోసం ఆలోచన చేయాలని చంద్రబాబు స్పష్టం చేశారు. అమరావతిలో నిర్వహించిన ఓ ప్రైవేట్ కాంక్లేవ్‌లో పాల్గొన్న ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ వ్యాఖ్యలు చేశారు.వచ్చే దశాబ్ద కాలంలో ఏపీ రూపురేఖలు ఎలా ఉండబోతున్నాయనే అంశాన్ని సీఎం చంద్రబాబు ఈ సందర్భంగా ఆవిష్కరించారు. '1994లో చాలా కఠిన నిర్ణయాలు తీసుకున్నా. 1999లో గెలిచా. 1999 ప్రభుత్వం వచ్చాక ఓ తపనతో పని చేశా. కొంచెం బ్యాలెన్స్ చేయలేకపోయాం. కానీ ఇప్పుడు పూర్తి బ్యాలెన్స్ చేస్తున్నాం. సంపద సృష్టిస్తున్నాం.. పేదలకు అందిస్తున్నాం. భారత ప్రధానిగా నాలుగోసారి కూడా మోదీనే వస్తారు. రాష్ట్రంలో కూడా ఎన్డీఏ ప్రభుత్వమే వస్తుంది. ఎలాంటి అనుమానాలు అక్కర్లేదు' అని చంద్రబాబు తేల్చి చెప్పారుఏపీలోని స్టేక్ హోల్డర్లను భాగస్వాములను చేస్తూ ఈ తరహా కాంక్లేవ్ నిర్వహించడం మంచి పరిణామం అని సీఎం చంద్రబాబు అన్నారు. విజన్ రూపకల్పన చేయడమే కాదు.. దాన్ని సాధ్యం చేసే దిశగా పని చేయాలని ఆయన సూచించారు. జాతీయ స్థాయిలో వికసిత్ భారత్–2047, రాష్ట్ర స్థాయిలో స్వర్ణాంధ్ర–2047 డాక్యుమెంట్లను సిద్ధం చేశామని తెలిపారు. '20–25 ఏళ్ల క్రితం భారతీయులకు సరైన గుర్తింపు లేని సమయంలో తెలుగు బిడ్డ పీవీ నరసింహారావు సంస్కరణలకు శ్రీకారం చుట్టారు. అప్పటి నుంచి భారతదేశం అభివృద్ధి అన్ స్టాపబుల్ గా మారింది. 2038 నాటికి భారతదేశం నెంబర్–1 అవుతుంది. ఇందులో తెలుగు వారి పాత్ర ప్రధానంగా ఉండాలని భావిస్తున్నా' అని చంద్రబాబు వెల్లడించారు.ఏ ఏడాదికి ఆ ఏడాది ప్రణాళికలు రూపొందించుకున్నామని తెలిపిన చంద్రబాబు.. ఈ సంవత్సరం డబుల్ డిజిట్ గ్రోత్ సాధించగలిగామని చెప్పారు. '2028–29 నాటికి రూ.29,29,402 కోట్ల మేర జీఎస్డీపీ సాధించగలం.. 2029–2034 నాటికి రూ.57,21,610 కోట్ల జీఎస్డీపీ సాధించేలా ప్రణాళికలు ఉన్నాయి. దీన్ని సాధించే బాధ్యత ఎన్డీఏ కూటమి తీసుకుంటుంది' అని చంద్రబాబు స్పష్టం చేశారు.

## భారత నూతన ఉపరాష్ట్రపతిగా సీపీ రాధాకృష్ణన్ ప్రమాణ స్వీకారం చేశారు.



**న్యూ ఢిల్లీ :** రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆయనతో శుక్రవారం ఉదయం ప్రమాణం చేయిం చారు. రాష్ట్రపతి భవన్?లో జరిగిన కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీ, హోంమంత్రి అమిత్ షాతోపాటు పలువురు కేంద్రమం త్రులు హాజరయ్యారు. మాజీ ఉప రాష్ట్రపతు లు జగ్‌దీప్ ధన్‌ఖడ్, వెంకయ్యనా యుడు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తదితరులు పాల్గొన్నారు.అయిదే జగదీప్ ధన్‌ఖడ్ ఆకస్మిక రాజీనామాతో ఉపరాష్ట్రపతి పదవికి ఎన్నిక అనివార్యమైంది. సీపీ రాధాకృష్ణన్ ఎన్డీఏ కూటమి రంగంలోకి దింపగా, ప్రతిపక్ష ఉమ్మడి అభ్యర్థిగా జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డి పోటీ చేశారు. ఈనెల 9న జరిగిన పోలింగ్‌లో సీపీ రాధాకృష్ణన్ తన ప్రత్యర్థిపై 152 ఓట్ల భారీ మెజారిటీతో విజయం సాధించారు. ముందుకు నుంచి ఉన్న అంచనాల తగ్గట్లు ఉపరాష్ట్రపతి అయ్యారు. ఇప్పుడు ఎన్నిక లాంఛనాలన్నీ పూర్తి కావడంతో గురువారం మహారాష్ట్ర గవర్నర్ పదవికి సీపీ రాధాకృష్ణన్ రాజీనామా చేశారు. దీంతో మహారాష్ట్ర బాధ్యతలను గుజరాత్ గవర్నర్ ఆచార్య దేవవ్రత్‌కు రాష్ట్రపతి ముర్ము అప్పగిం చారు. ఇప్పుడు రాధాకృష్ణన్?తో ఉపరాష్ట్ర పతిగా ప్రమాణం చేయించారు. అయితే రాజీనామా చేసిన తర్వాత ధన్?ఖడ్ బహిరంగ కార్యక్రమంలో కనపడడం నేడే తొలిసారి.సీపీ రాధాకృష్ణన్ ఎవరుసీపీ రాధాకృష్ణన్ 1957 అక్టోబరు 20న తమిళనాడులోని తిరుప్పూర్‌లో జన్మించారు. ఆయన పూర్తి పేరు చంద్రపురం పొన్నుసామి రాధాకృష్ణన్. ఇందులో పొన్నుసామి ఆయన తండ్రి పేరు. పట్టభద్రుడైన సీపీ రాధాకృష్ణన్, కళాశాల రోజుల్లో టేబుల్ టెన్నిస్, అథ్లెట్‌గా ఉన్నారు. క్రికెట్, వాలీబాల్ క్రీడలపై అమితాసక్తి కనబరిచేవారు. భారత తొలి ఉపరాష్ట్రపతిగా, రెండో రాష్ట్రపతిగా పనిచేసిన సర్వేపల్లి రాధాకృష్ణన్ స్థాయికి చేరుకోవాలనే కోరికతో పేరునే రాధాకృష్ణన్‌కు ఆయన తల్లి పెట్టారు. సీపీ రాధాకృష్ణన్ 2016 నుంచి 2020 మధ్యకాలంలో కాయిర్–కొబ్బరి పీచు బోర్డు ఛైర్మన్‌గా సేవలందించారు. 2020లో కేరళ బీజేపీ వ్యవహారాల ఇన్‌ఛార్జిగా నియమితులై 2022 వరకు పనిచేశారు. ప్రస్తుతం దేశ రెండో అత్యున్నత పదవికి ఎన్నికయ్యారు.


## సింగరేణి బోర్డు కీలక నిర్ణయం

## ఖనిజాల తవ్వకాలపై ఫోకస్



**హైదరాబాద్:** సింగరేణి సంస్థ కేవలం బొగ్గు గనులకే పరిమితం కాకుండా ఖనిజాల తవ్వ కాల్లో కూడా పాల్గొనాలని సింగరేణి బోర్డు నిర్ణయం తీసుకుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. సింగరేణిలో బొగ్గు నిల్వలు తగ్గుతున్నాయని పేర్కొన్నారు. తద్వారా సింగరేణి సంస్థకు నష్టం జరుగుతుందని అన్నారు. ఈ మేరకు ఆయన (శుక్రవారం) మీడియాతో మాట్లాడారు..సింగరేణి బోర్డు బొగ్గు తవ్వకాలు పెంచడంతో పాటు ఇతర మినరల్స్ మైనింగ్ చేయాలని నిర్ణయం తీసుకుందని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. రాయచూరు, దేవదుర్గ ప్రాంతాల్లో కాపర్ అండ్ గోల్డ్ మైనింగ్ యాక్షన్‌లో సింగరేణి పాల్గొందని గుర్తు చేశారు. దాని వల్ల సింగరేణి 37.75 శాతం వాటాను దక్కించుకుందని హర్షం వ్యక్తం చేశారు. పలు రాష్ట్రాల్లోని ఎన్టీపీసీలకు సింగరేణి బొగ్గు సరఫరా చేస్తోందని చెప్పుకొచ్చారు. రాష్ట్రంలో మరో 25 ఏళ్లకు సరిపడా మాత్రమే బొగ్గు నిల్వలు ఉన్నాయని చెప్పారు. సింగరేణి సంస్థ వేలంలో పాల్గొనకపోతే బొగ్గు బ్లాక్‌లు ప్రైవేటు వ్యక్తులకు వెళ్తాయని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. సత్తుపల్లి, కోయగూడెం బ్లాక్‌లు ఇప్పటికే ప్రైవేటు వ్యక్తులకు వెళ్లాయని గుర్తు చేశారు. అందుకే సింగరేణి సంస్థ వేలంలో పాల్గొనాలని సూచించారు. దాంతో సింగరేణిలో మరిన్ని ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయని వివరించారు. సింగరేణి గ్రీన్ ఎనర్జీ స్టోరేజ్‌లో భాగస్వామ్యం అవుతోందని పేర్కొన్నారు. దేశానికి క్రిటికల్ మినరల్స్ అందించడంలో భాగస్వామ్యం ఉండాలనే లక్ష్యంతో సింగరేణి ముందుకు వెళ్తుందని భట్టి విక్రమార్క ధీమా వ్యక్తం చేశారు.

## రాష్ట్రంలో అతి భారీ వర్షాలు



**హైదరాబాద్:** రాష్ట్రంలోని పలు జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఈ మేరకు ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, సూర్యాపేట, మహబూబాబాద్ జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. అలాగే మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, నల్గొండ, వరంగల్, హనుమ కొండ, రంగారెడ్డి, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, నాగర్‌కర్నూలు జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది.ఈ మేరకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. అలాగే 30 నుంచి 40 కిలోమీటర్ల ఉరుములు మెరుపులతో కూడిన ఈదురుగాలులు వీస్తాయని తెలిపింది.

## పుష్కరాలకు భారీ ఏర్పాట్లు

- ప్రధాన ఆలయాలు, పుష్కర ఘాట్ల అభివృద్ధి
- భక్తులకు కల్పించాల్సిన సదుపాయాలు



**హైదరాబాద్:** తెలంగాణలో జరగనున్న గోదావరి పుష్కరాలను దక్షిణ భారతదేశ కుంభమేళా స్థాయిలో ఘనంగా నిర్వహించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. 2027 జూలై 23 నుండి ప్రారంభం కానున్న ఈ పుష్కరాలకు ఇంకా సమయం ఉన్నందున, శాశ్వత ప్రాతిపదికన మౌలిక వసతులు, అభివృద్ధి పనులను చేపట్టాలని సూచించారు.మహారాష్ట్ర నుండి తెలంగాణలోకి ప్రవేశించే గోదావరి నది తీరం వెంట ఉన్న ప్రధాన ఆలయాలైన ధర్మపురి, కాళేశ్వరంతో సహా బాసర నుంచి భద్రాచలం వరకు ఉన్న అన్ని ముఖ్య ఆలయా లను మొదటగా అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఈ ఆలయాలకు భక్తుల రద్దీ ఎక్కువగా ఉంటుందని అంచనా వేసి, అందుకు తగ్గట్టుగా మౌలిక వసతులు కల్పించాలని సూచించారు.రాష్ట్రంలో 560 కిలోమీటర్ల గోదావరి నది తీరం వెంట దాదాపు 74 పుష్కర ఘాట్లను ఏర్పాటు చేయాలని అధికారులు వివరించారు. లక్షలాది భక్తులు పుష్కర స్నానాలు ఆచరించేందుకు వీలుగా ఈ ఘాట్ల నిర్మాణం చేపట్టాలని, అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు.లక్షలాది మంది భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సదుపాయాలు కల్పించడానికి ప్రత్యేక ప్రణాళిక ్ను సిద్ధం చేసుకోవాలని సీఎం ఆదేశించారు. రోడ్లు, వాహనాల పార్కింగ్, తాగునీరు, మరుగు దొడ్లు, వసతి సౌకర్యాలు వంటి అన్ని మౌలిక వసతులు అందుబాటులో ఉండేలా చూడాలని చెప్పారు. ఒకే రోజు రెండు లక్షల మంది వచ్చినా కూడా ఇబ్బందులు లేకుండా ట్రాఫిక్ నిర్వహణకు ప్రత్యేక చర్యలు సూచించారు.స్వచ్ఛ భారత్, జల్ జీవన్ మిషన్ వంటి కేంద్ర ప్రభుత్వ పథకాలతో అభివృద్ధి పనులను చేపట్టాలని ముఖ్యమంత్రి తెలిపారు. పుష్కరాల ఏర్పాట్ల కోసం కేంద్రం నుంచి ప్రత్యేక ప్యాకేజీని కోరేందుకు వీలుగా పనుల జాబితాను సిద్ధం చేయాలని చెప్పారు.మహా కుంభమేళా, గతంలో ఇతర రాష్ట్రాల్లో జరిగిన పుష్కరాల నిర్వహణలో అనుభవం ఉన్న కన్సల్టెన్సీల సలహాలు తీసుకోవాలని సీఎం సూచిం చారు. స్థానిక పరిస్థితులకు అనుగుణంగా ఆలయాల అభివృద్ధికి డిజైన్లు రూపొందించాలని ఆదేశించారు.మంత్రి కొండా సురేఖ, సలహా దారు వేం నరేందర్ రెడ్డితో పాటు ఉన్నతాది, కారులు పాల్గొన్నారు. పుష్కరాల ఏర్పాట్లకు పర్యాటక, నీటి పారుదల, దేవాదా య శాఖలు సమన్వయంతో పనిచేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

## 'నేను మీ బ్రహ్మానందం' పుస్తకావిష్కరణ




**ఢిల్లీ:** తెలుగు సినిమా పరిశ్రమకు దొరికిన వజ్రం హాస్యనటుడు బ్రహ్మానందం. తెలుగు చిత్రాల్లోనే కాకుండా అనేక విభిన్న భాషా చిత్రాల్లో నటించి తనకంటూ ప్రత్యేకస్థానం సంపాదించుకున్నారు. ప్రపంచవ్యాప్తంగా పరిచయం అక్కర్లేని వ్యక్తిగా ఎదిగిన ఆయన ప్రయాణం ఎంతోమందికి మార్గదర్శకం. అయితే.. బ్రహ్మానందం తాజాగా.. 'నేను మీ బ్రహ్మానందం' అనే ఆత్మకథ రాశారు. ఈ పుస్తకావిష్కరణ కార్యక్రమం దేశ రాజధాని ఢిల్లీలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు పాల్గొన్నారు. బ్రహ్మానందం అని వెంకయ్య నాయుడు కొనియాడారు. గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో స్థానం సంపాదించిన గొప్పనటుడని ప్రశంసించారు. పాకపాకలు షో ద్వారా బ్రహ్మానందం సినీరంగంలోకి అడుగుపెట్టారని గుర్తు చేశారు.సాధారణ కుటుంబం నుంచి సినీ రంగంలోకి వచ్చి శిఖరాగ్ర స్థానానికి చేరుకున్న ఆయన ప్రస్థానం ఒక ప్రభంజనమని కొనియాడారు. ఈ పుస్తకం దేశవ్యాప్తంగా ఉన్న పాఠకులకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. సేవా కార్యక్రమాల్లోనూ ముందుండే బ్రహ్మానందం.. మానవతా విలువలకు ప్రతీకని వెంకయ్య నాయుడు పేర్కొన్నారు. బ్రహ్మానందం ఆత్మకథ పుస్తకం ఇప్పటికే ఆరు భాషల్లో ప్రచురణలో ఉన్న విషయం తెలిసిందే.

## జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి: సీఐ శివశంకర్.



**నారాయణపేట్ జిల్లా / నమస్తే భారత్ :** నారాయణపేట టౌన్, రూరల్, దామరగిద్ద పరిధిలో చాలా కాలంగా కోర్టులో పెండిగ్‌లో వున్న కేసుల పరిష్కారం కోసం కక్షిదారులు జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని నారాయణ పేట సీఐ శివశంకర్ ఒక ప్రకటనలో ప్రజలకు తెలిపారు. ఈ నెల 13వ తేదిన జాతీయ న్యాయ సేవాధికార సంస్థ అధ్వర్యంలో నారాయణపేట కోర్టు ప్రాంగణాల్లో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించబడును. ఈ లోక్ అదాలత్ ద్వారా చట్టరీత్యా రాజీకి అర్హమైన క్రిమినల్ కేసులతో పాటు రాజీపడదగిన సివిల్ కేసులు, భూ వివాదాలు, వాహన ప్రమాద పరిహార కేసులు, చిట్‌ఫండ్ కేసులు, చెక్‌బౌన్స్‌కేసులు, వైవాహిక కేసులు, తగాదాలు, అన్ని రకాల ట్రాఫిక్ కేసులకు సంబంధించి జాతీయ లోక్ అదాలత్‌నందు ఇరువర్గాల కక్షిదారులు అంగీకారయోగ్యమైన సత్వర పరిష్కారం ఈ లోక్ అదాలత్ ద్వారా పొందవచ్చుని. మరిన్ని వివరాలను లోకల్ పోలీస్ స్టేషన్ అధికారులను సంప్రదించాల్సిందిగా సిఐ తెలిపారు.

## జేజమ్మను కలిసిన బంగ్ల లక్ష్మీకాంత్ రెడ్డి



**నమస్తే భారత్,,,రిపోర్టర్ లక్ష్మణ్,,,12=9=2025** : మహబూబ్నగర్ పార్లమెంట్ సభ్యురాలు, తెలంగాణ SFC చైర్పర్సన్ శ్రీమతి డీకే అరుణమ్మగారిని హైదరాబాద్ ,జూబ్లీ హిల్స్ లోని తన ఇంట్లో మర్యాదపూర్వకంగా కలిసి, మక్తల్ నియోజకవర్గం, కృష్ణా రైల్వే స్టేషన్లో 3 సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను నిలిపే విదంగా కృషి చేసినందుకు కృతజ్ఞతలు తెలిపిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు %ణతీ%. బంగ్ల లక్ష్మీకాంత్ రెడ్డి ,అనంతరం ఆత్మకూరు మండలంలోని విద్యా,వైద్యం, రవాణా, రోడ్ల మరమ్మతులు, వీధి దీపాలు, మంచినీటి సమస్యలపైన శ్రీమతి డీకే.అరుణమ్మ గారితో చర్చించారు. సానుకూలంగా స్పందించిన జేజమ్మగారు మాట్లాడుతూ త్వరలో జరుగబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో బీజేపీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పనిచేయాలని, ఆత్మకూరు మండల అభివృద్ధికి కావాల్సినన్ని నిధులు సమకూరుస్తానని, అదేవిదంగా ఈనెల 17 వ తారీకు రోజు మన ప్రధాని శ్రీ నరేంద్రమోడీ గారి జన్మదినాన్ని పురస్కరించుకొని రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేసి ఎక్కువమంది కార్యకర్తలనుండి రక్త దానం చేయించాలని 18,19 వ తేదీలల్లో మక్తల్ నియోజకవర్గంలో పర్యటిస్తానని తెలియజేసారు. ఇట్టికార్యక్రమంలో అచ్చంపేట్ మాజీ ఎమ్మేల్యే శ్రీ గువ్వల బాల్ రాజు ,బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు శ్రీ కంబళాపురం రాము ,ఆత్మకూరు మండలం రూరల్ మాజీ బీజేపీ అధ్యక్షులు శ్రీ విష్ణువర్ధన్ రెడ్డి , పాల్గొన్నారు.

## శ్రీ ఆంజనేయ స్వామి గుడి నిర్మాణానికి శ్రీకారం



**నమస్తే భారత్,,రిపోర్టర్ లక్ష్మణ్,,, 12/9/2025/నారాయణపేట జిల్లా :** మక్తల్ పట్టణంలో "బీ.సీ కాలనీలో నిర్మాణం చేసే శ్రీ ఆంజనేయస్వామి గుడి" నిర్మాణానికి సిల్పీ పాండుకు శుక్రవారం మూడు లక్షల రూపాయల నగదును చెల్లించి గుడి నిర్మాణానికి శ్రీకారం చేశారు శ్రీ పడమటి ఆంజనేయ స్వామి దేవాలయంలో గుడి నిర్మాణ పై అఖిలపక్ష నాయకులు చర్చించి త్వరగా గుడి నిర్మాణం పూర్తి చేయుటకు అందరు సహకరించాలని కోరారు ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు బి కొండయ్య, లక్ష్మారెడ్డి, పి.నర్సింహాగౌడ్, రాజుల ఆసిరెడ్డి, జె.చిన్నహన్మంతు, మధుసూదన్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, రంజిత్ రెడ్డి, నీలప్ప, కావలి వెంకటేశ్, సత్యనారాయణ గౌడ్, వల్లంపల్లిలక్ష్మన్, జుట్లశంకరు, అంబదాస్, మిఠాయి రమేష్, కథలప్ప, తదితరులు పాల్గొన్నారు

## అంగన్వాడి హెల్పర్ కుటుంబానికి అండగా నిలిచి, అంగన్వాడీ టీచర్లు



**నమస్తే భారత్ :-మరిపెడ :**కష్టకాలం లో ఉన్న ఎలమంచిలి తండ టు అంగన్వాడి హెల్పర్ కుటుంబానికి అండగా నిలిచి, అంగన్వాడీ టీచర్లు మానవత్వాన్ని చాటు కున్నారు. మూడు వారాల కిందట పత్తి చేనులో పాముకాటుకు గురై మృత్యువుతో పోరాడి గెలిచిన రిపోర్టర్ ప్రవీణ్ నాయక్ సతీమణి శారదను(అంగన్వాడి హెల్పర్) వారు నివాసంలో పరామర్శించారు. వివరాల్లో కి వెళితే, టి.డబ్ల్యూ.జె.ఏ నేత అయిన ప్రవీణ్ భార్య పాముకాటుకు గురై ఇంట్లో కోలుకుంటున్న విషయం తెలుసుకున్న టీచర్లు, వెంటనే స్పందించారు. శారద ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, ఆమెకు మనోధైర్యాన్ని నూరిపోశారు. ఈ కష్ట సమయంలో మేమున్నామని, మీకేం భయం లేదని భరోసా ఇచ్చి తమ ఉదారతను చాటుకున్నారు. వారి ఆత్మీయ పలకరింపుతో ఆ కుటుంబంలో కొత్త ధైర్యం నిండింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ కుమ్మరిగండ్ల జ్యోతి, జి కవిత, పద్మ, సరిత, ఉమా ,మల్లికాంబ, పార్వతి, విజయ తదితరులు పాల్గొన్నారు.,

## ఒకే ఇంటి పై రెండు పిడుగులు. సొమ్మసిల్లిన ఇంటి యజమానురాలు



**నమస్తే భారత్ :-మరిపెడ:** ఒకే ఇంటిపై రెండు పిడుగులు పడి ఇల్లు ధ్వంసమైన ఘటన మహబూబాబాద్ జిల్లా మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం ఎల్లంపేట గ్రామంలో గురువారం రాత్రి చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం. గ్రామంలోని ఎస్సీ కాలనీలో వంగూరి వెంకన్న, వెంకటమ్మ దంపతులు నివాసముంటున్నారు. కాగా గురువారం రాత్రి గ్రామంలో ఉరుములు మెరుపులతో కూడిన భారీ వర్షం పడింది. ఈ క్రమంలో వెంకన్న ఇంటి మెట్ల పై పిడుగు పడింది. దీంతో ఒక్కసారిగా ఇంట్లో ఉన్న దంపతులు ఉలిక్కి పడ్డారు. ఏం జరుగుతుందో చూసే లోపే ఐదు నిమిషాల వ్యవధిలో ఇంటి స్లాబ్ పై మరో పిడుగు పడింది. దీంతో గృహోపకరణాలు కాలిపోగా. స్లాబ్ పెచ్చులూడి పడ్డాయి. ఈ ఘటనతో యజమానురాలు వెంకటమ్మ సొమ్మసిల్లి పడిపోగా ఆస్పత్రికి తరలించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఘటన స్థలాన్ని గ్రామ పరిపాలన అధికారి గణేష్ పరిశీలించి పంచనామా నిర్వహించారు. కాగా పిడుగుపాటుకు పేదవాడైనా వెంకన్నకు ఆస్తి నష్టం వాటిల్లిందని, ప్రభుత్వం చొరవ తీసుకొని నష్టపరిహారం ఇప్పించాలని మరిపెడ పిఏసిఎస్ వైస్ చైర్మన్ గండి మహేష్ కోరారు.

# క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి

### ఊరట్టం పీజీ హెడ్ మాస్టర్ కల్తీ శ్రీనివాస్









**ములుగు జిల్లా నమస్తే భారత్ ప్రతినిధి :** క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని ఊరట్టం ఆశ్రమ హై స్కూల్ పీజీ హెడ్ మాస్టారు కల్తీ శ్రీనివాస్ అన్నారు శుక్రవారం తాడ్వాయి మండలం ఊరట్టం గ్రామం లోని స్కూల్ లో మండల స్థాయి క్రీడలు ప్రారంభించారు ఈ సందర్భంగా కల్తీ శ్రీనివాస్ మాట్లాడుతూ క్రీడలు శరీర దారుఢ్యంతోపాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని, చిన్నతనం నుంచే క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలన్నారు పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చునని, క్రీడా పోటీల్లో ప్రతి ఒక్కరూ గెలుపు ఓట ములను పట్టించుకోకుండా క్రీడా స్ఫూర్తిని చాటాలన్నారు క్రీడల్లో ముందుకు సాగాలంటే సాధననే ముఖ్యమని తెలిపార. ఈ కార్యక్రమంలో మేడారం స్కూల్ హెడ్ మాస్టర్ సాయి బాబా స్పోర్ట్స్ ఆఫీసర్ యాలం ఆదినారాయణ, పీడీ ఆదినారాయణ, మైపతి సంతోష్, యూత్ లీడర్ చెర్ప రవీందర్, కోటే నర్సయ్య తదితరులు పాల్గొన్నారు

## ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారం సమ్మక్క సారక్క మహా జాతర ప్రతీ రెండేళ్ళకొకసారి మేడారం మహా జాతర సందర్భంగా పంట నష్టపోతున్న భూములకు యాభై(50) వేల రూపాయలు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని రైతుల అఖిలపక్షం డిమాండ్

### మేడారం జాతర పంట నష్టపరిహార సాధన సమితి అధ్యక్షులు ఆలం కృష్ణార్జున్

**ములుగు జిల్లా నమస్తే భారత్ ప్రతినిధి :** మేడారం గిరిజన భవనములో జరిగిన రైతుల విస్తృత స్థాయి సమావేశానికి ముఖ్య అతిధిలుగా BRS నియోజక వర్గ ఇంచార్జ్ బడే నాగజ్యోతీ, BJP జిల్లా అధ్యక్షులు సిరికొండ బలరాం, CPM రైతు సంఘం జిల్లా కార్యదర్శి తుమ్మ వెంకటరెడ్డి ములుగు బార్ అసోసియేషన్ అధ్యక్షులు వేణుగోపాల్ హాజరు అయ్యారు వారు మాట్లాడుతూ మేడారం జాతర సందర్భంగా రెండవ పంట నష్టపోతున్న మేడారం, ఊరట్టం, నార్లాపూర్, వెంగళపూర్ రైతులు మేడారం జాతర పంట నష్టపరిహార సాధన సమితి అనే సంస్థను ఏర్పాటు చేసుకొని పంట నష్టపోతున్న ప్రతీ ఎకరానికి 50 వేల రూపాయలు పంట నష్టపరిహారం ఇవ్వాలి అని చేస్తున్న పోరాటానికి సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్టు తెలిపారు పంట




నష్టపరిహారానికి సంబంధించిన ప్రభుత్వ G.O ఇచ్చేంత వరకు రైతులు ఐకమత్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. అలాగే మేడారం ప్రాంత రైతుల ప్రధాన సమస్య అయినటువంటి కరకట్టను ఎత్తు పెంచాలని, తూముల వాగు పై కరకట్ట నిర్మించాలని డిమాండ్ చేశారు రైతులు పంట నష్టపరిహారం సాధించే వరకు రైతుల వెన్నంటే ఉంటామని తెలిపారు ఈ కార్యక్రమంలో అధ్యక్షులు రామ సహాయం శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచులు గొంది శ్రీధర్, చిడం బాబురావు,గడ్డం




అరుణ,సిద్ధబోయిన శివరాజ్, కమిటి ఉపాధ్యాక్షులు జంగా హనుమంత రెడ్డి, భుక్య శ్రీను, అల్లెం కిరణ్, గొంది రమేష్,మొక్క నరేందర్, ప్రధాన కార్యదర్శులు చర్ప చంద్రశేఖర్,ముర్తేష్,సతీష్, సంకె ప్రణయ్ BJP నాయకులు బజార్ శ్యామ్ ప్రసాద్, గూగులోత్ స్వరూప, పళ్ళ బుచ్చయ్య, జవహర్,కృష్ణాకర్ రావు, తాళ్ళపల్లి లక్ష్మణ్ గౌడ్, మాదిరి శ్రీకాంత్, CPM జిల్లా నాయకులు ఆలేం అశోక్, మహిళా అధ్యక్షురాలు సరోజన, ప్రధాన కార్యదర్శి కొప్పుల బతుకమ్మ పాటు 500 మంది రైతులు పాల్గొన్నారు.


## మేడారం మహా జాతరకు సంబంధించి తప్పుడు వార్తలు రాస్తున్న నమస్తే తెలంగాణ పత్రిక పై తీవ్రంగా మండిపడ్డ తాడ్వాయి మాజీ సర్పంచ్ ఇర్ప సునీల్ దొర మరియు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ రేగ కళ్యాణి

**ములుగు జిల్లా నమస్తే భారత్ ప్రతినిధి :** తాడ్వాయి మండల కేంద్రము లో తాడ్వాయి మాజీ సర్పంచ్ ఇర్ప సునీల్ దొర మీడియా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ తాడ్వాయి మండలం , మేడారం జాతర ఆసియా ఖండంలోనే అతిపెద్ద గిరిజన జాతర అయిన శ్రీ సమ్మక్క సారలమ్మ మేడారం పూజరుల నిర్ణయం మేరకే గద్దెల మార్పునకు నిర్ణయం తీసుకున్నట్టు ప్రభుత్వం ఆలోచనలో ఉంది ఈ జాతరకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు అనుముల రేవంత్ రెడ్డి గారు 300 కోట్ల రూపాయలతో శాశ్వత అభివృద్ధి పనులు చేయడానికి ముందడుగు వేయడం ఆదివాసులకు శుభపరిణామం , దీనివలన అడివాసులం అయిన మేము హార్షం వ్యక్తం చేస్తున్నాం , దానిపై ఈరోజు కుట్రలు , కుతంత్రాలు టిఆర్ఎస్ పార్టీ సూక్తులుగా మారి ఉన్న నమస్తే తెలంగాణ బ్రోకర్ పత్రిక ఈరోజు దానిపై దృష్ప్రచారాన్ని రాసి సోషల్ మీడియాలో విచ్చలవిడిగా ప్రచారం చేస్తున్నారు అని అన్నారు అనవసరంగా అబద్ధపు వార్తలు రాసిన నమస్తే తెలంగాణ పత్రికా రిపోర్టర్లకు , యాజమాన్యానికి సవాలు విసురుతున్న ఇప్పటికైనా తప్పుడు వార్తలు రాయడం మానుకోండి లేదంటే దైవ సాక్షిగా చెప్తున్న సమ్మక్క సారలమ్మ తల్లుల యొక్క శాపం మీకు తప్పకుండా తగులుతుందని నేను మీకు తెలియజేస్తున్నానీ అన్నారు అమ్మవార్ల దర్శనం కొరకు కోటి మందికి పైగా వచ్చే భక్తులకు దర్శించుకునే సమయంలో ప్రతీ ఏటా ఈ ఇబ్బందికి గురవుతున్నారు ఈ సారి ఎలాంటి ఇబ్బంది కలగకుండా చేయడమే ప్రజా ప్రభుత్వం లక్ష్యం అని పేర్కొన్నారు ఆదివాసి మహిళా మంత్రిగా ఉన్న మా సీతక్క చొరవతో రాష్ట్ర ముఖ్య మంత్రివర్యులు అనుముల రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో 2026



మహా జాతర సమ్మక్క సారలమ్మ మహా కుంభమేళా గా నిర్వహిస్తుంటే కళ్ళు మండి దుష్ప్రచారాలకు తెరలేపి అసత్యపు వార్తలు రాస్తూ ప్రజలను మభ్యపెడుతూ మేము రాయడం వల్లనే రేవంత్ రెడ్డి సర్కార్ దిగి వచ్చిందని నమస్తే తెలంగాణ పత్రిక ఇవన్నీటికి కారణం మేమే అని చెప్పుకుంటున్న రిపోర్టర్లకు మరియు యాజమాన్యం తప్పకుండా మీ పైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది టిఆర్ఎస్ పార్టీకి తొత్తుగా మారి ఇష్టం వచ్చినట్టు రాయడం కాదు ఒకసారి మీ కెసిఆర్ మరియు కేటీఆర్ ని అడగండి 10 ఏళ్ల అధికారంలో ఉన్నప్పుడు మేడారం వన దేవతలను ఎన్నిసార్లు దర్శనం చేసుకున్నారో , మరియు ఎన్ని నిధులు మంజూరు చేశారో మేడారం మరియు మేడారం చుట్టుపక్కల గ్రామాలను ఎంత అభివృద్ధి పథంలో ముందుకు నడిపారో ఒకసారి తెలుసుకొండి. ఇకనైనా తప్పుడు వార్తలు రాయడం మానేసి మీకు వీలైతే సలహాలు సూచనలు ఇచ్చి సహకరించాలని అన్నారు సమ్మక్క సారలమ్మ దర్శనంకు వచ్చే లక్షలాది మంది భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా దర్శనం చేసుకునే విధంగా మొదటగా సమ్మక్క మరియ సారలమ్మ , గద్దేలను దర్శించుకొని వెళ్ళడం జరుగుతోంది అనంతరం సమ్మక్క భర్త అయిన పగిడిద్దరాజు , గోవిందరాజుల గద్దెలను దర్శనం చేసుకొనుటకు భక్తులకు ఇబ్బంది జరుగుతుంది అందుకే ప్రతి ఒక్కరికి ఈ నాలుగు గద్దేలను భక్తులకు ఒకే సారి దర్శనం అయ్యేవిధంగా మార్చుటకు పుజారుల నిర్ణయం మేరకే ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు అదేవిదంగా మేడారం , మేడారం చుట్టుపక్కల గ్రామాల రైతులకు సమ్మక్క సారలమ్మ జాతర సందర్భంగా రైతులకు పంట నష్టం జరుగుతున్నది వాస్తవమే ఈసారి రైతన్నలకు పంట నష్టపరిహారం గురించి మంత్రి సీతక్క గారి దృష్టికి తీసుకెళ్లి వారికి పంట నష్టపరిహారం అందించేలా చూస్తామని , రైతులెవ్వరు అధైర్య పడద్దు రైతులకు అండగా కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం ఉంటుందని తెలిపారు ఈ సందర్భంగా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ రేగ కళ్యాణి మాట్లాడుతూ ఆదివాసుల ఆరాధ్య దైవం అయిన శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర ను మరింత అభివృద్ధి చేసేందుకు ప్రజా ప్రభుత్వం ముందుకు వచ్చింది దీనిని ఓర్చుకోలేక బీఆర్ఎస్ పార్టీకి తొత్తుగా మారిన నమస్తే తెలంగాణ పత్రిక అబద్ధపు వార్తలను రాస్తూ శునకానందం పొందుతున్నారని అన్నారు మంత్రీ సీతక్క చొరవతో రాష్ట్ర ముఖ్య మంత్రివర్యులు అనుముల రేవంత్ రెడ్డి శాశ్వత అభివృద్ధి పనులకు 300 కోట్ల రూపాయలు మంజూరు చేయడం వల్ల హర్షం వ్యక్తం చేస్తున్నానని అన్నారు ఈ కార్యక్రమంలో ఆదివాసి సంఘాల నాయకులు పాల్గొన్నారు

# కోస్గి సామాజిక ఆరోగ్య కేంద్రం రాష్ట్రంలో ఆదర్శంగా నిలవాలి



**-అన్ని రకాల వైద్య సేవలు అందించేలా ఏర్పాట్లు.**
**-వసతి సౌకర్యాల కల్పనకు కృషి.**
**-స్టేట్ హెల్త్ మెడికల్ అండ్**
**-ఫ్యామిలీ వెల్ఫేర్ శాఖ కార్యదర్శి క్రిస్టినా చొంగ్తూ.**

**నారాయణపేట్ జిల్లా / నమస్తే భారత్:**నారాయణపేట జిల్లా కోస్గి సామాజిక ఆరోగ్య కేంద్రం రాష్ట్రంలోని మిగతా ఆరోగ్య కేంద్రాలకు (మోడల్) ఆదర్శంగా నిలవాలని స్టేట్ హెల్త్ మెడికల్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ శాఖ కార్యదర్శి క్రిస్టినా చోంగ్తు అన్నారు. ఇటీవల కాలంలో కోస్గి సీ హెచ్ సీ కి వచ్చే రోగుల సంఖ్య గణనీయంగా పెరిగిందని, ప్రజారోగ్యం కాపాడటంలో వైద్యులు చిత్త శుద్ధితో వైద్య సేవలు అందించాలని ఆమె సూచించారు. శుక్రవారం నారాయణ పేట జిల్లాలోని కోస్గి సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తో కలిసి ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలోని గైనిక్, పీడియాట్రిక్, మెయిల్, ఫిమేల్ సర్జికల్ వార్డు, ట్రై ఏజ్, ఆపరేషన్ థియేటర్ ను పరిశీలించారు. చిన్న పిల్లల వార్డులోకి వెళ్ళి అక్కడ చికిత్స పొందుతున్న పలువురు చిన్నారులను చూసి ఆప్యాయంగా పలకరించారు. ఆ చిన్నారుల తల్లులతో మాట్లాడి పిల్లలకు వచ్చిన డెంగ్యూ జ్వరం ఎన్ని రోజుల క్రితం నుంచి ఉందని,ఆస్పత్రిలో ఎన్ని రోజుల నుంచి చికిత్స పొందుతున్నారని అడిగి తెలుసుకున్నారు. జ్వరం తగ్గేవరకు చాలా జాగ్రత్తగా పిల్లలను చూసుకోవాలని తెలిపారు. వాటితో పాటు



రోజు వారి ఓపీ, ఐ పి వివరాల గురించి అడిగి తెలుసుకున్నారు. వైద్య సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. ఎంతమంది మెడికల్ ఆఫీసర్లు ఉన్నారని, ట్రైనింగ్ అయిన నర్సింగ్ వాళ్లు ల్యాబ్ లో ఎన్ని టెస్టులు చేస్తున్నారననే విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సమీక్ష లో వైద్య విధాన పరిషత్ కమిషనర్ డాక్టర్ అజయే కుమార్, టి జి ఎం ఎస్ ఐ డి సి మేనేజింగ్ డైరెక్టర్ ఫణీంద్ర రెడ్డి, ఈడీ కౌటిల్య, సిఐఓ మంజునాథ్ నాయక్, అసిస్టెంట్ డైరెక్టర్ మసూద్ ఖాన్, ఐ టీ ఈ అండ్ సీ అధికారి యశ్వంత్, ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ మల్లికార్జున్, వైద్యులు అనిరుద్ తదితరులు పాల్గొన్నారు.

మల్కాజిగిరి

Volume : 1
Issue No : 98

Saturday,september,13,2025

శనివారం,
సెప్టెంబర్ 13, 2025

నమస్తే భారత్
తెలుగు దినపత్రిక
NAMASTHE BHARAT TELUGU DAILY



# భారతీయ జనతాపార్టీ కొత్త ఇంఛార్జీలు కన్వీనర్లు



**నమస్తే భారత్ షాద్ నగర్ సెప్టెంబర్ 12:**భారతీయ జనతా పార్టీ రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గానికి సేవ పక్వాడ్ కార్యక్రమానికి నూతన ఇన్‌చార్జీలు, కన్వీనర్లు, కో-కన్వీనర్లను నియమిస్తూ జిల్లా బీజేపీ అధ్యక్షులు రాజ్ భూపాల్ ప్రకటన విడుదల చేశారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ" పార్టీ సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 02 వరకు ఇచ్చిన ప్రత్యేక కార్యక్రమం ద్వారా పార్టీ బలోపేతం కోసం కేడర్ సమన్వయం, బూత్ స్థాయి నుండి కార్యకర్తల శక్తిని మరింతగా పెంచేందుకు ఈ నియామకాలు చేపట్టబడ్డాయి. ప్రతి మండలంలో బీజేపీ జెండా ఎగురవేయ డానికి కృషి చేస్తాము" అని అన్నారు.షాద్ నియోజకవర్గం షాద్ నగర్ టౌన్ సేవ పక్వాడ్ ఇన్‌చార్జిగా భూపాలచారి కన్వీనర్‌గా శ్యామసుందర్, కో-కన్వీనర్‌లుగా షేరీ విష్ణు వర్ధన్ రెడ్డి, కాసోజు శివ నియమితుల య్యారు.ఫరూక్‌నగర్ సేవ పక్వాడ్ ఇన్‌చార్జిగా మనోహర్ రెడ్డి, కన్వీనర్‌గా ఎం.గణేష్, కో-కన్వీనర్‌లుగా రఘు గౌడ్, రాజు నాయక్ ఎంపికయ్యారు.కొందుర్గ్ అధ్యక్షుడిగా సేవ పక్వాడ్ ఇన్‌చార్జిగా పాలమూరు విష్ణు వర్ధన్ రెడ్డి కన్వీనర్‌గా బోయ శంకర్, కో-కన్వీనర్‌లుగా శ్రీశైలం బోయ అశోక్ నియమించబడ్డారు.నందిగామ సేవ పక్వాడ్ ఇన్‌చార్జిగా నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి కన్వీనర్‌గా ప్రభాకర్ చారి, కో-కన్వీనర్‌లుగా విక్రాంత్ గౌడ్ నియమితులయ్యారు.కొత్తూర్ సేవ పక్వాడ్ ఇన్‌చార్జిగా వెంకటేశ్ గుప్తా, కన్వీనర్‌గా మంగలి ప్రశాంత్, కో-కన్వీనర్‌లుగా హనుమంత్ నాయక్ నియమితులయ్యారు.కొత్తూర్ సేవ పక్వాడ్ టౌన్ ఇన్‌చార్జిగా చెంది మహేందర్ రెడ్డి, కన్వీనర్‌గా బొడ్డు జగన్, కో-కన్వీనర్‌లుగా సురేందర్, ప్రదీప్ ఎంపికయ్యారు.కేశంపేట్ సేవ పక్వాడ్ ఇన్‌చార్జిగా ఆందె బాబయ్య ,కన్వీనర్‌గా కొకళ్ళ కుమార్, కో-కన్వీనర్‌లుగా ఎం.ఐలయ్య నరేందర్ రెడ్డి నియమితులయ్యారు.చౌదర్ గూడ సేవ పక్వాడ్ ఇన్‌చార్జిగా దేపల్లి అశోక్, కన్వీనర్‌గా నల్ల ప్రభు, కో-కన్వీనర్‌లుగా నరేష్, ఇంద్రనగర్ రవి నియమించబడ్డారు.జిల్లా సేవ పక్వాడ్ కో కన్వీనర్ పసుపుల ప్రశాంత్ ముదిరాజ్.

# సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి :ప్రాథమిక ఆరోగ్యకేంద్రం డా.క్రాంతి కుమార్



**మెదక్,సెప్టెంబర్12( నమస్తే భారత్ ప్రతినిధి):** సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ క్రాంతి కుమార్ అన్నారు.శుక్రవారం మండల పరిధిలోని చికోడ్ లింగాయిపల్లి ప్రభుత్వ బాలుర వసతి గృహంలో మెడికల్ క్యాంపు,పేరెంట్స్ మీటింగ్ ను హాస్టల్ వార్డెన్ జి శ్రీనివాస్ నిర్వహించారు.ఈ సందర్భంగా పాపన్నపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్ర డాక్టర్లు విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి కావలసిన మందులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరంతరంగా కురుస్తున్న వర్షాల వలన వచ్చే వ్యాధుల నుండి రక్షణ ఎలా పొందాలని విద్యార్థులకు డాక్టర్లు చిట్కాలు సూచించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని వారి సందేహాలను నివృత్తి చేసుకొన్నారు.ఈ కార్యక్రమంలో పాపన్నపేట గవర్నమెంట్ హాస్పిటల్ డాక్టర్ క్రాంతి కుమార్ శ్రీనివాస్, ఏఎన్ఎం సరిత, గ్రామపంచాయతీ సెక్రటరీ సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ నాయకున్ని పరామర్శించిన మాజీ జిల్లా అధ్యక్షుడు



**మెదక్,సెప్టెంబర్12(నమస్తే భారత్ ప్రతినిధి ):**పాపన్నపేట మండల పరిధిలోని యూసుఫ్ పెట్ గ్రామానికి చెందిన బీజేపీ సీనియర్ నాయకులు మల్లేమ్ నారాయణ మాతృమూర్తి గత నాలుగు రోజుల క్రితం మృతి చెందింది.ఈ విషయం తెలుసుకున్న బీజేపీ మాజీ జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్ శు క్రవారం రోజు ఆయన కుటుంబాన్ని పరామర్శించారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ బీజేపీ నాయకులకు కష్ట కాలంలో వెన్నంటి ఉంటానని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా ఓబిసి మోర్చా అధ్యక్షులు గడ్డం కాశీనాథ్, జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు బైండ్ల సత్యనారాయణ ముదిరాజ్,జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి ఎం ఎల్ ఎన్ రెడ్డి,జిల్లా కార్యవర్గ సభ్యులు బీకొండ రాములు నేత నారాయణ కుటుంబ సభ్యులను పరామర్శించిన వారిలో ఉన్నారు.

# చపాతీలను నెయ్యితో కాల్చి తినండి.. అనేక లాభాలను పొందవచ్చు..!

ఆరోగ్యంగా ఉండాలని చెప్పి చాలా మంది రోజూ చపాతీలను తింటుంటారు. రాత్రి పూట అన్నం మానేసి చపాతీలను తింటే బరువు తగ్గుతారని, షుగర్, కొలెస్ట్రాల్ నియంత్రణలో ఉంటాయని చాలా మంది రాత్రి పూట కేవలం చపాతీలను మాత్రమే తింటుంటారు. అయితే ఇది వాస్తవమే అయినప్పటికీ చపాతీలపై నెయ్యి రాసి తింటే ఇంకా ఎంతో మేలు చేస్తాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. నెయ్యిని మనం తరచూ ఉపయోగిస్తూనే ఉంటాం. దీంతో అనేక రకాల స్వీట్లను తయారు చేస్తారు. పలు కూరల్లో, బిర్యానీ వంటకాల్లోనూ నెయ్యిని వేస్తుంటారు. అయితే చపాతీలపై నెయ్యిని రాసి తింటే ఎంతో రుచిగా ఉండడమే కాకుండా అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయని పోషకాహార నిపుణులు సూచిస్తున్నారు. చపాతీలను ఈ విధంగా తినడం వల్ల ఎంతో మేలు జరుగుతుందని అంటున్నారు.జీర్ణ వ్యవస్థకు. .సాధారణంగా చపాతీలను గోధుమ పిండితో తయారు చేస్తారు. ఇందులో ఫైబర్, సంక్లిష్టమైన పిండి పదార్థాల కారణంగా కొందరికి చపాతీలను తింటే సరిగ్గా జీర్ణం కావు. అజీర్తి, గ్యాస్, కడుపు ఉబ్బరం వంటి సమస్యలు వస్తాయి. అయితే చపాతీలను కాల్చేటప్పుడు వాటిపై కాస్త నెయ్యిని వేసి కాల్చాలి. అలా తయారు చేసిన చపాతీలను తినాలి. ఇలా చపాతీలను తింటే సులభంగా జీర్ణం అవుతాయి. అజీర్తి, గ్యాస్, కడుపు ఉబ్బరం వంటి సమస్యలు ఏర్పడవు. నెయ్యిలో బ్యుటైరేట్ అనే ఫ్యాటీ యాసిడ్ ఉంటుంది. ఇది జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. బ్యుటైరేట్ వల్ల జీర్ణాశయం, పేగుల గోడలు దృఢంగా మారి ఆరోగ్యంగా ఉంటాయి. జీర్ణ వ్యవస్థలో మంచి బ్యాక్టీరియా వృద్ధి చెందుతుంది. ఇది జీర్ణ శక్తిని మెరుగు పరుస్తుంది. మలబద్ధకాన్ని తగ్గిస్తుంది.షుగర్ ఉన్నవారికి..చపాతీలకు నెయ్యిని రాయడం వల్ల చపాతీల గ్లైసీమిక్ ఇండెక్స్ చాలా వరకు తగ్గుతుంది. నెయ్యిలో ఉండే ఆరోగ్యవంతమైన కొవ్వుల కారణంగా చపాతీల్లో ఉండే పిండి పదార్థాలు రక్తంలో నెమ్మదిగా గ్లూకోజ్‌గా మారుతాయి. దీని వల్ల షుగర్ లెవల్స్ అమాంతం పెరగకుండా ఉంటాయి. ఇది డయాబెటిస్ ఉన్నవారికి ఎంతో మేలు చేస్తుంది. దీని వల్ల షుగర్ లెవల్స్‌ను నియంత్రణలో ఉంచుకోవచ్చు. నెయ్యిలో ఆరోగ్య కరమైన కొవ్వులు అధికంగా ఉంటాయి కనుక ఇవి మెటబాలిజంను మెరుగు పరుస్తాయి. నెయ్యి లో ఉండే శాచురేటెడ్ కొవ్వులతోపాటు ఒమెగా 3, ఒమెగా 3 కొవ్వులు గుండె ఆరోగ్యానికి మేలు చేస్తాయి.గుండె కండరాలు, రక్త నాళాల వాపులను తగ్గిస్తాయి. దీని వల్ల గుండె ఆరోగ్యంగా ఉంటుంది. ఈ కొవ్వులు శరీరానికి నిరంతరం శక్తి అందేలా చూస్తాయి.

# ఆదివాసీల చారిత్రక మూలాలు బొమ్మలతో గుడి నిర్మాణం ప్రణాళిక చేసిన పూజారులు, ఆదివాసి ప్రతినిధులు

## మంత్రి సీతక్క జిల్లా కలెక్టర్ చొరవతో గుడి నిర్మాణంపై ప్రత్యేక సమావేశం నిర్వహణ



**ములుగు జిల్లా నమస్తే భారత్ ప్రతినిధ:**మేడారం ఐటిడిఎ క్యాంప్ ఆఫీస్ యందు మేడారం జాతర పూజారులు మరియు ఆదివాసి సంఘాల ముఖ్య ప్రతినిధుల సమావేశం పూజారుల సంఘం అధ్యక్షులు సిద్ధబోయిన జగ్గారావు అధ్యక్షతన జరిగింది ఆలయ నిర్మాణం యొక్క ఆర్కిటెక్చర్ మరియు కోయల చారిత్రక మూలాలు చిత్రలిపి పడగ గుడ్డ ల లిపి 3 నుండి 7 గొట్ల మూలాలపై సుదీర్ఘంగా చర్చించారు కోయల రాజరిక చరిత్ర ఆనవాళ్లు పై చర్చింది ప్రస్తుతం ప్రభుత్వం నిర్మించే గుడి లో ఏ మతం ప్రభావం ఉండవద్దు అని అందుకే మళ్ళీ 1000 సంవత్సరాలు సజీవంగా ఉండేలా కోయల చరిత్ర నిలిచేలా వేల్పు జాతర ల చరిత్ర బాహ్య ప్రపంచం కి తెలిసేలా ఆలయం లోన గాని ప్రహరీ నిర్మాణం ఇరువైపుల ఉండాలని తీర్మానించారు. డాలు గుడ్డ లో ఉన్న పూర్వ చరిత్ర చిత్రలిపి నీ ఆదివాసి జీవన విధానం గోడలపై నిర్మించాలని తీర్మానించారు ఆలయ ద్వారాలు కూడ పూర్వం కోయ ద్వారాలు ఉన్న విధంగానే నిర్మించే విధంగా ప్రధాన ద్వారం పై 5 గొట్టు సమ్మక్క మూడవ గొట్టు సారలమ్మ పూజారులు సిద్ధనోయిన, మరియు గోవిందరాజు మూలాలు కోయల గొట్టు గోత్రాల ఏర్పాటు సందర్భాలు ఉంటాయని అన్నారు. పవిత్ర జంతువులు చెట్లు పక్షులు ఉంటాయని అన్నారు సిద్ధబోయిన వారి పూజ విధాన పద్ధతులు ఉంటాయని అన్నారు. అలానే ఇంకా మిగిలిన 8 ద్వారాలలో 5 వ గొట్టు సమ్మక్క 3 వ గొట్టు సారలమ్మ 4 వ గొట్టు పగిడిద్దరాజు,గోవిందరాజు మరియు వడ్డే పూజారి గోత్రం ద్వారాలు ప్రత్యేకంగా ఏర్పాటు చేస్తూ అందులో ఆ వంశ మూల చరిత్ర వస్తుంది అన్నారు. ఇంకా 3 ద్వారాలు 3,4,5 గొట్ల చరిత్ర తో వస్తాయి అని అన్నార పరాయి మత బొమ్మలు మా ఆలయం లో నిర్మించటం మేము ఒప్పు కొము అని తీర్మానించారు. పూర్తిగా మేడారం ప్రకృతి జాతర అని జంతువులు చెట్లు పక్షులు ప్రకృతితో ఆదివాసీల సంబంధం మా పూర్వ చరిత్ర లే గుడి పై వచి ప్రపంచం లో ప్రకృతి జాతర గా మా ముందు తరాలకు అందిస్తాం అని సమావేశం తీర్మానం చేసిందీ అనంతరం గుడి లో పేర్చే బొమ్మల ను పెన్ డ్రైవ్ లో వేసి జిల్లా కలెక్టర్ కి పంపినట్టు తెలిపారు ఈ చర్చలో తుడుందేబ రాష్ట్ర అధ్యక్షులు డా.మైపతి.అరుణ్ కుమార్, పూజారులు చందా రఘుపతి,సిద్ధబోయిన స్వామి,నర్సింగరావు,అరుణ్, కోక్కర రమేష్ %ూాఖ% రాష్ట్ర అధ్యక్షులు కొప్పుల రవి ఆదివాసి నేత ముద్దే బోయిన రవి సమ్మక్క సారలమ్మ పరిశోధన కేంద్రం కోరం లక్మన్ తోపాటు ప్రతినిధులు పాల్గొన్నారు

# కుమారుని జ్ఞాపకార్థం ప్రభుత్వ పాఠశాలలో పుస్తకాలు,స్కూల్ యూనిఫామ్ పంపిణీ





**నమస్తే భారత్ :-నెల్లికుదురు బీ**మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి మండలం చిన్న ముప్పారం గ్రామంలో విద్యార్థిని విద్యార్థులకు పుస్తకాలు,బట్టలు,పెన్నుల పంపిణీ చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి గౌరవ ముఖ్య అతిథులు డి.పి.ఆర్.ఓ రాజేంద్రప్రసాద్ ఇనుగుర్తి మండల ఎమ్మార్వో తరంగిణి మరియు స్థానిక సర్పంచ్ మాజీ సర్పంచ్,ఎంపిటిసి పి.ఏ.సి.ఎస్ చైర్మన్ పాల్గొనడం జరిగింది.ఇట్టి కార్యక్రమాన్ని ఉద్దేశించి డిపిఆర్ఓ రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ ఇసంపెల్లి సాయికుమార్ సంధ్య కుమారుడు బాహు భరత్ తేజ్ చెరువులో ఈత కోసం వెళ్ళి చనిపోవడం చాలా బాధాకరం,తన కుమారుని జ్ఞాపకార్థం చిన్నముప్పారం హై స్కూల్ మరియు యు.పి.ఎస్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థి,విద్యార్థులకు,పుస్తకాల,పెన్నులు స్కూల్ యూనిఫామ్ ఇవ్వడం చాలా సంతోషకరం ఇలాంటి కార్యక్రమాలు గ్రామాలలో చేయడం ఎంతో మంచి కార్యక్రమం ప్రతి ఒక్కరిని కలిచి వేసింది. ప్రభుత్వ పాఠశాలలో దాతలు ముందుకొచ్చి పాఠశాలలను అభివృద్ధి చేసే విధంగా గ్రామ పెద్దలు కూడా ముందుండాలంటే మాట్లాడడం జరిగింది. ఆ తర్వాత మండల ఎమ్మార్వో తరంగిణి మాట్లాడుతూ బాహు భరత్ తేజ్ పుట్టినరోజు సందర్భంగా తన జ్ఞాపకార్థంతో స్కూల్ పిల్లలకు పుస్తకాలు పెన్నులు బట్టలు ఇవ్వడం చాలా సంతోషకరం అంటూ తల్లిదండ్రులను పిల్లలు ఎటు వెళ్లకుండా జాగ్రత్తగా చూసు కోవాలని పిల్లలు అందరూ ఎవరు కూడా ఈత కోసమని సెల్ఫోన్లో సెల్ఫీల కోసమని పోయి ప్రాణాల మీదికి తెచ్చుకోవద్దంటూ మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమన్నీ ఉద్దేశించి సాయికుమార్ సంధ్య పాల్గొని పిల్లలను ఉద్దేశించి మాట్లాడుతూ, మా కుమారుని జ్ఞాపకార్థంతో విద్యార్థిని విద్యార్థులకు. యూనిఫామ్,పెన్నులు,పుస్తకాలు ఇవ్వడం ప్రతి మనిషిలో మా బాబు ను చూసుకుంటామని,గత కొన్ని రోజులు ముందు మా కుమారుడు చెరువులోకి ఈత కోసం వెళ్ళి చెరువులో పడి చనిపోవడం జరిగింది.తల్లి తండ్రి శోక సంద్రం లో తీరని లోటుగా తమ కుమారుని అందరిలో చూసుకుంటూ, పిల్లలు మీ తల్లిదండ్రులకు తెలియకుండా ఎటు వెళ్లిపోవద్దు ఈత కోసమని సెల్ఫీలాని ఏ ఇతర కారణాల వలన తల్లిదండ్రులతో చెప్పకుండా బయటికి వెళ్లకూడదని తమ తల్లిదండ్రులు తన కుమారుడు నిత్యం అందరిలో ఉన్నాడు. అన్నట్లు తన జ్ఞాపకాలు నెమరు వేసుకుంటూ తన కుమారుని జ్ఞాపకార్థంతో పుస్తకాలు మరియు 6 వ తరగతి నుండి పదవ తరగతి విద్యార్థినులకు సుమారుగా 40 జతుల పంజాబీ స్కూల్ యూనిఫామ్ మరియు 200 పుస్తకాలు,పెన్నులు మా కుమారుడు ఇసంపెల్లి బాహుతేజ్ జ్ఞాపకార్థంతో పిల్లలందరికీ బహూకరించడం మాట్లాడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ హై స్కూల్ హెచ్ఎమ్ యుపిఎస్ హెచ్ఎమ్ మాజీ సర్పంచ్ లు దర్శనం బిక్షపతి, చీకటి ప్రవీణ్, పిఎసిఎస్ చైర్మన్ గుండా వెంకన్న ఎంపిటిసి కదిరి జగన్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కాలేరు శివాజీ, సాంస్కృతిక సారథి దర్శన యుగేందర్, మీసేవ దర్శనం వీరన్న, గ్రామ హెల్త్ అసిస్టెంట్ ఏఎన్ఎమ్ మాధవి,ఆశలు దర్శనం ఏకాంబరం వీరయ్య,వివేక్, వెంకటేష్, లక్ష్మీ గణపతి, అన్వేష్.హేమావతి,సారయ్య నారాయణ,వెంకటయ్య నాగమ్మ, విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

# బయోమెట్రిక్ హాజరు విధానాన్ని పటిష్టంగా అమలు చేయాలి

## - స్టేట్ హెల్త్ మెడికల్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ డైరెక్టర్ క్రిస్టినా.





**నారాయణపేట్ జిల్లా / నమస్తే భారత్:**మద్దూరు సామాజిక ఆరోగ్య కేంద్రంలో బయోమెట్రిక్ హాజరు విధానాన్ని తప్పనిసరిగా అమలు చేయాలని స్టేట్ హెల్త్ మెడికల్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ డైరెక్టర్ క్రిస్టినా చొంగ్తూ ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తో కలిసి ఆమె మద్దూరు సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించారు. ఆస్పత్రిలోని అన్ని వార్డులను తిరిగి రోగులతో మాట్లాడారు. వైద్య సేవల గురించి రోగులతో వాకబు చేశారు. అనంతరం ఆస్పత్రిలో కలెక్టర్, స్టేట్ హెల్త్ మెడికల్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ శాఖ ముఖ్య అధికారులతో ఆస్పత్రి అభివృద్ధి, ప్రగతి,అవసరమైన వసతి సదుపాయాల గురించి సమీక్ష నిర్వహించారు. బిల్డింగ్, , డ్రగ్స్ పెసిలిటీ, ఎన్ సీ డి స్క్రీనింగ్, టీబీ టెస్ట్, తదితర వాటి గురించి చర్చించారు. ఆస్పత్రికి వెయిటింగ్ కుర్చీలు, బెడ్స్, అవసరమని ఆర్ ఎం వో పావని కోరారు. ఇంకా ఏమైనా అవసరమా ఉంటే ప్రతిపాదనలు పంపించాలని హెల్త్ మెడికల్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ డైరెక్టర్ క్రిస్టినా సూచించారు.

# ఆడపిల్లల సంరక్షణ మనందరి బాధ్యత

## భ్రూన హత్యల నివారణ కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలి మోర్డ్ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు అండే కంటి శ్రీనివాస్






**నమస్తే భరత్, రాజేంద్రనగర్, సెప్టెంబర్ 12,** ఆడపిల్లల సంరక్షణ మనందరి బాధ్యత అని భ్రూణ హత్యలు నివారణ కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని బోర్డ్ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ అండే కంటి శ్రీనివాస్ అన్నారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ పురపాలక పరిధిలో శుక్రవారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆడపిల్లల సంరక్షణ దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మోర్డు స్వచ్ఛంద సంస్థ, రిషి క్లినిక్ సంయుక్తంగా ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమాలు మోడ్ శ్రీనివాస్ మాట్లాడుతూ తల్లి కడుపులో ఉండగానే వైద్య పరీక్షలు చేయగా గర్భం అని తెలిసిన మూడు నెలల తర్వాత ఆడబిడ్డ తెలియగానే ఊపిరి తీస్తున్న ప్రస్తుత సమాజంలో ప్రజా చైతన్యమే సమాజాన్ని పట్టిపీడిస్తున్న పలు సమస్యలకు భారతదేశంలో ఆరేళ్లలోపు ఆడపిల్లల సంఖ్య రాను రాను తగ్గిపోయిందని నివేదికను 1000 మంది పురుషులకు 916 మంది మహిళలు, ఇలాంటి వాటికి అడ్డుకట్ట వేయడానికి, కేంద్ర ప్రభుత్వం తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు ఇప్పటికే హర్యానా రాజస్థాన్ పలు రాష్ట్రాల్లో ఒక ఉద్యమంగా తీసుకున్నాయని, ఒక్క క్షణం ఆలోచించి భృణ హత్యలు నివారణ కోసం కృషి చేస్తే ఆడపిల్లలను కాపాడుకోవచ్చని అన్నారు. లేదంటే మానవమనగడ ప్రశ్నార్థకంగా మారుతుంది అన్నారు. ఇలాంటి వైద్య శిబిరాల వల్ల ఎంతో ప్రయోజనం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఉపన్యాసకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలి

## ఆర్టీసీలను పరిరక్షించాలి సేవ్ ఆర్టిసి డే గా కార్మికులు నల్ల బ్యాడ్జీలు



**నమస్తే భారత్ , రాజేంద్రనగర్, సెప్టెంబర్ 12.** ఆర్టీసీ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలని టి ఎస్ ఆర్ టి సి స్టాఫ్ వర్కర్స్ ఫెడరేషన్( సిఐటియు ) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శుక్రవారం ఆర్టీసీ పరిరక్షించాలంటూ నిరసన కార్యక్రమం చేపట్టారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం లో రాజేంద్రనగర్ డిపో ముందు ఆర్టీసీ రెండు పరిరక్షించాలని సేవా ఆర్టీసీ డే గా కార్మికులు డిమాండ్ చేస్తూ నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రాజేంద్రనగర్ డిపో కార్యదర్శి వడ్డే చంద్రయ్య ఆర్టీసీ స్టాప్ అండ్ వర్కర్ ఫెడరేషన్ హైదరాబాద్ రీజియన్ కార్యదర్శి ఎస్ కృష్ణలు మాట్లాడుతూ ఆర్టీసీలకు కేంద్ర ప్రభుత్వం ప్రవేట్ వ్యక్తులకు సబ్సిడీ మీద ఇస్తున్నటువంటి విద్యుత్ బస్సులను సబ్సిడీ మీద ఆర్టీసీలకే ఇవ్వాలని విద్యుత్ బస్సుల విధానంలో మార్పులు చేయాలని అన్నారు. అదేవిధంగా ఆర్టీసీ కార్మికులందరికీ ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. ఖర్చుకు ఆదాయానికి మధ్య వ్యత్యాసాన్ని ఆర్టీసీలకు చెల్లించాలని, పెండింగ్ వేతన ఒప్పందాలను వెంటనే చేసి ఆరియర్స్ చెల్లించాలని డిమాండ్ చేశారు. బస్సు బాడీ బిల్డింగ్ యూనిట్ వర్క్స్ షాపుల తరలింపులు నిలిపివేయాలన్నారు. సర్వీసులకు శాస్త్రీయంగా సర్వే చేసి సరైన రన్నింగ్ టైం ఇవ్వాలని కోరారు. కార్మికులపై వేధింపులు ఆపాలని కార్మికులందరూ డిమాండ్స్ డే బ్యాడ్జీలు ధరించి వి ధులకు హాజరు కావడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాపయ్య నారాయణ చారి తదితరులు పాల్గొన్నారు.

# అందుకే జగన్‌కు ప్రతిపక్ష హోదా ఇవ్వలేదు మంత్రి కొల్లు రవీంద్ర షాకింగ్ కామెంట్స్



**విజయవాడ, సెప్టెంబరు 12 :** వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై ఏపీ మంత్రి కొల్లు రవీంద్ర తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఐదేళ్లల్లో చేసిన అరాచక పాలన భరించలేకే ప్రతిపక్ష హోదా కూడా ఇవ్వకుండా ప్రజలు జగన్‌ను ఇంట్లో కూర్చో పెట్టారని విమర్శించారు. సూపర్ సిక్స్ సభ మీద జగన్ చేసిన వ్యాఖ్యలు హాస్యాస్పదంగా ఉన్నాయని ఎద్దేవా చేశారు మంత్రి కొల్లు రవీంద్ర.ప్రజల కోసం తిరిగే నాయకుడు చంద్రబాబు అని ఉద్ఘాటించారు. శుక్రవారం విజయవాడలో మంత్రి కొల్లు రవీంద్ర పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. భారతదేశ ఉప రాష్ట్రపతి రాధాకృష్ణన్‌కి శుభాకాంక్షలు తెలిపారు మంత్రి కొల్లు రవీంద్ర.నేపాల్‌లో జరిగిన దాడులు చాలా భయంకరంగా ఉన్నాయని పేర్కొన్నారు. నేపాల్‌లో చిక్కుకున్న ఏపీ వారి కోసం మంత్రి నారా లోకేష్ కృషి చేసి రాష్ట్రానికి తీసుకువచ్చారని తెలిపారు. ఉత్తరాఖండ్ వరదలు వచ్చినప్పుడు కూడా అక్కడ చిక్కుకున్న ఏపీ వారి కోసం ప్రత్యేక విమానాలు ఏర్పాటు చేసి రాష్ట్రానికి తీసుకొచ్చిన ఘనత చంద్రబాబుది అని గుర్తుచేశారు. గతంలో విశాఖపట్నంలో హుద్ హుద్ తుపాన్ వచ్చినప్పుడు కూడా చంద్రబాబు అక్కడే ఉండి సహాయక చర్యలు చేపట్టారని మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు.

# తల్లి, చెల్లికి ద్రోహం చేసిన జగనే బావిలో దుకాలి



**కర్నూల్, సెప్టెంబరు 12 :** వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై తెలుగుదేశం ఎమ్మిగనూరు ఎమ్మెల్యే బీవీ జయ నాగేశ్వరరెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. తల్లి, చెల్లికి ద్రోహం చేసిన జగన్ మోహన్ రెడ్డినే బావిలో దుకాలని షాకింగ్ కామెంట్స్ చేశారు. వైఎస్ఆర్ వారసుడు జగన్ కాదని, తన కొడుకు అని షర్మిల చెబుతున్నారని గుర్తుచేశారు. షర్మిల వ్యాఖ్యలకు ఇప్పుడు జగన్ ఎక్కడ మొహం పెట్టుకుంటారని సెటైర్లు గుప్పించారు బీవీ జయ నాగేశ్వరరెడ్డి.(శుక్రవారం) కర్నూలు జిల్లా ఎమ్మిగనూరులో నిర్వహించిన మీడియా సమావేశంలో బీవీ జయ నాగేశ్వరరెడ్డి మాట్లాడారు. రైతులు యూరియా కోసం క్యూ లైన్‌లో నిలబడితే దానిని వైసీపీ నాయకులు ఫేక్ ప్రచారం చేస్తున్నారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారం కోల్పోయిన జగన్ మతి భ్రమించి మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు గురించి జగన్ మాట్లాడటం విడ్డూరంగా ఉందని విమర్శించారు. వైసీపీ నేత బుట్టా రేణుక ప్రభుత్వ ఆస్పత్రిపై అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. బుట్టా రేణుక తన రాజకీయ ఉనికి కోసం విమర్శలు చేస్తున్నారని ఫైర్ అయ్యారు. జగన్ అండ్ కో కూటమి ప్రభుత్వంపై ఫేక్ ప్రచారం చేస్తే ప్రజలే తగిన బుద్ధి చెబుతారని బీవీ జయ నాగేశ్వరరెడ్డి హెచ్చరించారు.

# లిక్కర్ స్కాంలో నారాయణ స్వామికి బిగుస్తున్న ఉచ్చు.



**విజయవాడ, సెప్టెంబరు 12 :** ఏపీ లిక్కర్ స్కాం కేసులో మరో సంచలన పరిణామం చోటుచేసుకుంది. మాజీ డిప్యూటీ సీఎం, వైసీపీ కీలక నేత నారాయణ స్వామి మొబైల్‌ను పంపేందుకు ఏసీబీ కోర్టు అనుమతి ఇచ్చింది. ఈ క్రమంలో నారాయణ స్వామి కాల్ డేటాతో పాటు, బ్యాంక్ లావాదేవీలపై ఫోకస్ పెట్టారు సిట్ అధికారులు.గత జగన్ ప్రభుత్వ హయాంలో ఎక్సైజ్ శాఖ మంత్రిగా పనిచేశారు నారాయణ స్వామి. ఇప్పటికే లిక్కర్ స్కాం కేసుకు సంబంధించి నారాయణస్వామిని విచారించారు సిట్ అధికారులు. నారాయణ స్వామి మొబైల్‌లో కీలక ఆధారాలు లభిస్తాయని రిపోర్ట్ కోసం ఎదురు చూస్తున్నారు సిట్ అధికారులు.

# రాజధాని అమరావతిపై సజ్జల రామకృష్ణారెడ్డి కీలక వ్యాఖ్యలు



**అమరావతి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతిపై సజ్జల రామకృష్ణారెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. రాజధాని ఏర్పాటుకు విజయవాడ-గుంటూరు మధ్య అభివృద్ధి చేస్తే సరిపోతుందన్నారు. మచిలీపట్నం వరకు మెగా సిటీ అవుతుందని పేర్కొన్నారు. అమరావతిలో ఉన్న భవనాలు చాలు.. కొత్తవి అవసరం లేదని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. రూ.లక్షల కోట్లు అప్పు చేసి ప్రజలపై భారం మోపొద్దని సూచించారు.ఇంతకు ముందు అమరావతిని తీసేస్తామని తాము చెప్పలేదని చెప్పుకొచ్చారు. మూడు రాజధానులు అని తప్పుడు ప్రచారం చేశారని ఆరోపించారు. అభివృద్ధి వికేంద్రీకరణ చేస్తామని మాత్రమే చెప్పామని స్పష్టం చేశారు. పరిపాలనా రాజధాని విశాఖ, న్యాయ రాజధాని కర్నూలు అనుకున్నామని సజ్జల వివరించారు.

# కొత్త కలెక్టర్లతో సీఎం చంద్రబాబు



గత కొద్ది రోజులుగా రాష్ట్రంలో పలువురు ఐఏఎస్‌లు, ఐఎఫ్‌ఎస్‌లు, ఐపీఎస్ లు బదిలీలు జరుగుతున్న సంగతి తెలిసిందే. తాజాగా రాష్ట్రంలో 12 జిల్లాలకు కొత్తగా కలెక్టర్లుగా నియమితులైన అధికారులతో సీఎం చంద్రాబాబు సమావేశం అయ్యారు. సీఎం చంద్రబాబు సామాన్యుడిగా ఉన్నట్లే కలెక్టర్లు కూడా ప్రజలతో సామాన్యులు గా ఉండాలని ఆదేశాలు కూడా జారీ చేశారు. ఎవరైనా ఆరోపణలు చేస్తే వెంటనే స్పందించాలని కలెక్టర్లకు సూచించారు. ఎల్లప్పుడూ రూల్స్ అంటూనే కాకుండా మానవీయ కోణంలో కూడా ఆలోచించి అధికారులు పనిచేయాలన్నారు.ఇదిలా ఉండగా ఈనెల 15, 16 తేదీల్లో మరోసారి సీఎం చంద్రబాబు కలెక్టర్లతో సమావేశం కానున్నారు. సచివాలయం 5వ బ్లాక్ మొదటి అంతస్తులో రెండు రోజుల పాటు కలెక్టర్ల కాన్ఫరెన్స్ జరగనుంది. ఈ సదస్సులో సీఎం చంద్రబాబు నాయుడు కలెక్టర్ లకు దిశానిర్దేశం చేయనున్నారు. అయితే రెండు రోజుల్లో జరగనున్న కలెక్టర్ల సదస్సులో కీలక నిర్ణయాలు తీసుకోనున్నారు సీఎం చంద్రబాబు. ఈ నేపథ్యంలోనే రాష్ట్రంలో అన్ని జిల్లాల సమగ్రాభివృద్ధికి సంబంధించి ఇప్పటికే విజన్ డాక్యుమెంట్లకు రూపకల్పన పూర్తి చేశారు. ఈ సమా వేశంలో ఏడాదిన్నర పాలన విధివిధానాల అమలు తీరుపై సీఎం సమీక్షించనున్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతలపై కూడా ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేయనున్నారు.ఈసారి కలెక్టర్లు, ఎస్పీలతో నిర్వహించే ఈ సదస్సులో వచ్చే మూడేళ్లలో చేపట్టనున్న అభివృద్ధి కార్యక్రమాలు, ప్రభుత్వ పథకాల అమలులో వస్తున్న ఫిర్యాదులను క్రోఢీకరించి నూరు శాతం సంతృప్తి స్థాయికి చేరే లక్ష్యాలను నిర్దేశించనున్నట్లు తెలిసింది. ప్రతి నియోజకవర్గంలో సమస్యల పరిష్కారం దిశగా నిర్ణయాలు తీసుకోనున్నారు. రాష్ట్రానికి పెద్దఎత్తున పెట్టుబడులు వస్తున్న నేపథ్యంలో అందుకు తగ్గట్టుగా మౌలిక సదుపాయాల కల్పన, ప్రజా ప్రయోజనాలు, జిల్లాల వారీ అవసరాలను గుర్తించి అసెంబ్లీ సమావేశాల్లో చర్చించాలనే భావనతో సీఎం చంద్రబాబు వ్యూహరచన చేస్తున్నారు.

# హై టెన్షన్ తాడిపత్రికి కేతిరెడ్డి పెద్దారెడ్డి



**అనంతపురం, సెప్టెంబరు 12 :** మాజీ ఎమ్మెల్యే, వైసీపీ కీలక నేత కేతిరెడ్డి పెద్దారెడ్డి (శుక్రవారం) తాడిపత్రికి వచ్చారు. అయితే, తాడిపత్రిలో పెద్దారెడ్డి ఇంటికి మున్సిపల్ అధికారులు నోటీసులు ఇచ్చారు. ఇంట్లో పెద్దారెడ్డి లేకపోవడంతో తన సిబ్బంది ఈ నోటీసులను తీసుకున్నారు. అనంతరం ఈ విషయాన్ని పెద్దారెడ్డికి తెలిపారు. ఈ క్రమంలో తాడిపత్రికి వచ్చారు పెద్దారెడ్డి.కాగా, సర్వేనెంబర్ 639, 640, 641లోని ప్లాట్ నెంబర్ 1, 16వ నెంబర్ ప్లాట్‌లో 10 సెంట్ల మున్సిపాలిటీ స్థలం ఆక్రమణకు గురైనట్లు గుర్తించారు మున్సిపల్ అధికారులు.ఆక్రమణకు గురైన మున్సిపాలిటీ స్థలం హద్దుల్లో ఉన్న 10 ఇళ్లకు నోటీసులు జారీ చేశారు అధికారులు. ఇందులో భాగంగానే పెద్దారెడ్డి ఇంటికి కూడా నోటీసులు ఇచ్చారు. ఇంటి డాక్యుమెంట్లు, స్థలం లింకు డాక్యుమెంట్లు తీసుకొని వస్తే హద్దులు నిర్ణయిస్తామని నోటీసులో పేర్కొన్నారు మున్సిపల్ అధికారులు. గతంలో ఒకసారి పెద్దారెడ్డి ఇంటిని సర్వే చేసి కొలతలు వేశారు. ఇందులో భాగంగానే పెద్దారెడ్డి మరోసారి పెద్దారెడ్డి ఇంటికి కొలతలు వేస్తున్నారు అధికారు లు.అంతకు ముందు తాడిపత్రికి పెద్దారెడ్డి వస్తున్న విషయాన్ని పోలీసులు తెలుసుకున్నారు. ఈ క్రమంలో పుట్లూరు వద్ద పెద్దారెడ్డిని అడ్డుకున్నారు పోలీసులు. ఇవాళ మధ్యాహ్నం మూడు గంటల తర్వాతనే కేతిరెడ్డి పెద్దారెడ్డి తాడిపత్రికి వెళ్లాలని సూచించారు అనంతపురం జిల్లా ఎస్పీ.మరోవైపు తాడిపత్రిలో జేసీ ప్రభాకర్ రెడ్డి, కేతిరెడ్డి పెద్దారెడ్డి ఇంటి వద్ద పోలీసులు భారీగా బందోబస్తు నిర్వహిస్తున్నారు. దీంతో తాడిపత్రిలో హై టెన్షన్ వాతావరణం నెలకొంది.

# వైఎస్ఆర్ వారసుడు రాజారెడ్డే అని తేల్చేసిన షర్మిల



ఇటీవల ఏపీ కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాల్లో షర్మిల వెంట ఆయన తనయుడు కనిపిస్తూ ఉండటంతో.. అతని పొలిటికల్ ఎంట్రీపై ఆసక్తికర చర్చ జరుగుతుంది. తన కుమారుడు సమయం వచ్చినప్పుడు రాజకీయ రంగప్రవేశం చేస్తాడని.. షర్మిల బహిరంగంగానే ప్రకటించారు. దీంతో రాజారెడ్డి వైఎస్సార్ వారసుడు అంటూ.. షర్మిల అనుచరులు భావిస్తున్నారు. దీనిపై సోషల్ మీడియాలో ఓ వర్గం నుంచి ట్రోల్స్ కూడా మొదలయ్యాయి. ఈ క్రమంలో వైఎస్ షర్మిల ఘాటుగా స్పందించారు. వైఎస్ రాజారెడ్డి నిజమైన వైఎస్సార్ రాజకీయ వారసుడేనని, దీని విషయంలో ఎలాంటి అనుమానం లేదని ఆమె స్పష్టంచేశారు."నా కొడుకు ఇప్పటివరకు రాజకీయాల్లో అడుగు కూడా పెట్టలేదు. పెట్టక ముందే వైసీపీ ఇంత గందరగోళం సృష్టిస్తుంటే ఇది భయమా? లేక బెదిరింపా? వాళ్లకే తెలిసిన విషయం. నా కుమారుడికి 'వైఎస్ రాజారెడ్డి' అనే పేరు స్వయంగా నా నాన్నగారు వైఎస్సార్ పెట్టారు. వైసీపీ ఎంత కేకలు వేసినా, ఎన్ని అడ్డంకులు పెట్టినా ఈ పేరును ఎవ్వరూ మార్చలేరు" అని షర్మిల గట్టిగా చెప్పారు. చంద్రబాబు చెప్తేనే.. తన కొడుకును రాజకీయాల్లోకి తీసుకొచ్చినట్లు ఓ వీడియోను మార్ఫ్ చేసి ప్రచారం చేస్తున్నారని అది చూసి తనకు నవ్వు వచ్చిందన్నారు షర్మిల.ఉపరాష్ట్రపతి ఎన్నికలలో జగన్ వైఖరిని టార్గెట్ చేస్తూ షర్మిల నిలదీశారు. వైఎస్సార్ జీవితాంతం , వ్యతిరేకించారని.. కానీ ఆయన కొడుకే అభ్యర్థికి మద్దతు ఇవ్వడం అవమానకరమన్నారు. రాజ్యాంగం గురించి లోతుగా తెలిసిన న్యాయ నిపుణుడు సుదర్శన్ రెడ్డికి ఎందుకు మద్దతు ఇవ్వలేదు? జగన్ సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. అదానీ, రిలయన్స్ వ్యవహారాలను ప్రస్తావిస్తూ షర్మిల విమర్శలు గుప్పించారు. "వైఎస్సార్ మరణం వెనుక రిలయన్స్ కుట్ర ఉందని జగన్ చెప్పాడు. కానీ అదే రిలయన్స్ వారికి రాజ్యసభ సీటు ఇచ్చాడు. అదానీ కోసం గంగవరం పోర్ట్‌ను త్యాగం చేశాడు. ఐదు ఏళ్ల అధికారంలో ప్రతీ బిల్లుకు జగన్ మద్దతు ఇచ్చాడు. ఇప్పుడు ఏ ముఖంతో ఈ మద్దతు ఇస్తున్నారో జగన్ సమాధానం చెప్పాలి," అని డిమాండ్ చేశారు. పక్క రాష్ట్రంలో నిశ్శబ్దంగా ఉండగా, వైసీపీ మాత్రం ఓటు వేసిందని ఆమె మండిపడ్డారు. టీడీపీ-జనసేన పొత్తు బహిరంగమని, కానీ జగన్ రహస్య ఒప్పందం చేసుకున్నాడని షర్మిల ఆరోపించారు.

# డయేరియాపై ఏపీ ప్రభుత్వం అప్రమత్తం



**విజయవాడ, సెప్టెంబరు 12:** డయేరియాపె ఏపీ ప్రభుత్వ పరంగా అన్ని రకాల జాగ్రత్తలు తీసుకుంటున్నామని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు. న్యూ రాజరాజేశ్వరి పేటలో ప్రస్తుతం డయేరియా పరిస్థితి అదుపులో ఉందని చెప్పుకొచ్చారు. న్యూ రాజరాజేశ్వరి పేటలో మంత్రి సత్యకుమార్ యాదవ్, మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ, ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని), కలెక్టర్ లక్ష్మీశా, మున్సిపల్ కమిషనర్ ధ్యాన చంద్ర పర్యటించారు. మెడికల్ క్యాంపులో రోగులతో మంత్రులు సత్యకుమార్, నారాయణ, ఎంపీ కేశినేని చిన్ని మాట్లాడారు. అనంతరం మీడియాతో మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడారు.తాగునీటి పైపులైన్, అండర్ గ్రౌండ్ వాటర్‌ను పరీక్షలకు పంపామని వెల్లడించారు. నెగిటివ్ రిపోర్ట్ వచ్చినా తాగునీటి సరఫరా నిలిపి వేశామని చెప్పుకొచ్చారు. బయట నుంచి మినరల్ వాటర్ క్యాన్లతో నీటిని సరఫరా చేస్తున్నామని తెలిపారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేస్తున్నారని పేర్కొన్నారు. ఇక్కడ ప్రజలతో కూడా మాట్లాడి ప్రస్తుత పరిస్థితి గురించి కూడా తెలుసుకున్నామని అన్నారు. ఇంటింటికీ వెళ్లి మందులు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఇచ్చామని తెలిపారు. న్యూ రాజరాజేశ్వరి పేటలో 141 మంది డయేరియా బారిన పడ్డారని చెప్పుకొచ్చారు. డయేరియా బారిన పడ్డా అందరికీ చికిత్స చేశామని.. ఇప్పుడు 68 మందికి చికిత్స జరుగుతోందని తెలిపారు మంత్రి సత్యకుమార్ యాదవ్.డయేరియా వల్ల ఎవరూ చనిపోలేదని.. వదంతులు నమ్మొద్దని పేర్కొన్నారు. డయేరియా వచ్చిన వారు పలు రకాల కారణాలు చెబుతున్నారని తెలిపారు. పానీపూరీ తిన్నారని, నీళ్ల అని, వంకాయ, ఎండుచేప కూర తినడం వల్ల డయేరియా వచ్చిందని వారు అంటున్నారని చెప్పుకొచ్చారు. ఈ రిపోర్టులో కూడా నెగిటివ్ వచ్చిందని.. రెండో విడుత కూడా ల్యాబ్‌కు పంపామని వెల్లడించారు. బుడమేరు ప్రాంతం కాబట్టి.. భూగర్భ జలాలు కలుషితం అయ్యాయనే కోణంలో పరిశీలన జరుగుతోందని తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటి పరిణామాలు రాకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటామని మంత్రి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు. అధికారులు వేగంగా స్పందించారు: ఎంపీ కేశినేని శివనాథ్డయేరియా ప్రబలిన వెంటనే అధికారులు వేగంగా స్పందించారని ఎంపీ కేశినేని శివనాథ్ తెలిపారు. అవసరమైన చర్యలు తీసుకుని ప్రజలకు వైద్య సేవలు అందించారని అన్నారు. మంత్రులు నారాయణ, సత్యకుమార్‌లు ఇక్కడకు వచ్చి ప్రజలతో మాట్లాడారని చెప్పుకొచ్చారు. భవిష్యత్తులో ఇక్కడ చేపట్టాల్సిన చర్యలపై ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు, తాను ప్రజల నుంచి అభిప్రాయాలు తీసుకున్నామని అన్నారు. ప్రజలకు ఇబ్బం దులు పరిష్కరిస్తామని ఎంపీ కేశినేని శివనాథ్ పేర్కొన్నారు.

# నన్ను కేసులో ఇరికించినవారిని వదలను.. కోర్టు ఆవరణలో చెవిరెడ్డి కారుకూతలు



**విజయవాడ:** ఏపీ లిక్కర్ స్కామ్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. నిందితులకు ఈనెల 18వ తేదీ వరకు రిమాండ్ పొడిగిస్తున్నట్లు ఏసీబీ కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు సిట్ అధికారులు రిమాండ్ ఖైదీలుగా ఉన్న వారిని జైళ్లకు తరలించారు. కాగా, ఎంపీ మిథున్ రెడ్డిని రాజమండ్రి సెంట్రల్ జైలుకి తరలించినట్లు సమాచారం. అయితే ఏసీబీ కోర్టులో విచారణ సమయంలో సజ్జల శ్రీధర్ రెడ్డి తన వాదనలను న్యాయమూర్తికి విన్నవించారు.ఈ కేసులో న్యాయపరమైన అంశాలు ఏమీ తనకు తెలీదని సజ్జల శ్రీధర్ రెడ్డి స్పష్టం చేశారు. 140 రోజులుగా తాను జైల్లో ఉన్నానని ఆవేదన వ్యక్తం చేశారు. తల్లి తండ్రులను తానే చూసుకోవాలని పేర్కొన్నారు. తాను ఇండిపెండెంట్‌గా ఉంటానని చెప్పారు. తన విజ్ఞప్తిని పరిగణలోకి తీసుకోవాలని సజ్జల శ్రీధర్ రెడ్డి కోరారు. వాదనలు విన్న న్యాయస్థానం ఈనెల 18వ తేదీ తరువాత మరోసారి విచారణ చేపడతామని వెల్లడించింది.అయితే ఏసీబీ కోర్టు దగ్గర మరోసారి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి హడావుడి చేశారు. కోర్టు నుంచి బయటకు వచ్చే సమయంలో తానేమీ తప్పు చేయలేదంటూ మాట్లాడుతూ.. వచ్చారు. మద్యం కుంభకోణంలో తన పాత్ర లేదని తాను మద్యం తాగలేదు, అమ్మలేదని చెప్పుకొచ్చారు. తనని అన్యాయంగా అరెస్టు చేశారన్నారు. కేసులో ఇరికించిన వారిని వదిలేదు లేదని హెచ్చరించారు. పైన దేవుడు ఉన్నాడు.. అన్నీ చూస్తుంటాడు.. అంటూ పోలీసు జీపు ఎక్కి వెళ్లిపోయారు. కాగా, ఏపీ లిక్కర్ స్కాం కేసులో నిందితుల రిమాండ్ ముగిసింది. రిమాండ్ ముగియడంతో నిందితులను విజయవాడలోని ఏసీబీ కోర్టుకు తీసుకువచ్చారు సిట్ అధికారులు.

# మా కూటమి పటిష్టంగానే ఉందిగా

## బీజేపీ అధ్యక్షుడు నయినార్ నాగేంద్రన్



**చెన్నై:** అన్నాడీఎంకే–బీజేపీ కూటమి ఎలాంటి విభేదాలు లేకుండా పటిష్ఠంగా ఉందని, అసెంబ్లీ ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా పయనిస్తోందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు నయినార్ నాగేంద్రన్‌మరోమారు స్పష్టంచేశారు. పరమకుడిలో స్వాతంత్ర సమరయోధుడు ఇమ్మానుయేల్ శేఖరన్ స్మారక మందిరానికి వెళ్లేందుకు గురువారం ఉదయం మదురై చేరుకున్న నయినార్ నాగేంద్రన్ అక్కడ మీడియాతో మాట్లాడారు.దేశ స్వాతంత్ర కోసం ఆంగ్లేయులతో పోరాడి ప్రాణత్యాగం చేసిన సమరయోధులకు ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం మరింత ఘనత చేకూర్చుతోందని, వారి స్మారక మందిరాల అభివృద్ధికి అవసరమైన నిధులను కూడా మంజూరు చేస్తోందన్నారు. అన్నాడీఎంకేను చీల్చాల్సిన ఆవశ్యకత బీజేపీకి రాలేదని, తాము ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి ఎడప్పాడి పళనిస్వామి(ని సీఎం అభ్యర్థిగా అంగీకరించామన్నారు.ప్రధాని, కేంద్రమంత్రులను మర్యాదపూర్వకంగా ఎవ్వరైనా సంప్రదించవచ్చని, ఇటీవల మాజీమ ంత్రి సెంగోటయ్యన్ అమిత్‌షాను కలవడంలో ఎలాంటి రాజకీయం లేదన్నారు. ప్రధాని మోదీ, కేంద్రహోంమంత్రి అమిత్‌షా, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా తనపట్ల సదాభిప్రాయంతో ఉన్నారని, అందువల్ల రాష్ట్ర బీజేపీ అధ్యక్ష పదవి నుంచి తప్పుకోవాల్సిన అవసరం తనకు రాలేదని నయినార్ నాగేంద్రన్ స్పష్టం చేశారు.

# గుర్తుపెట్టుకోండి నా నిర్ణయాలు దీర్ఘకాలిక ప్రయోజనాలు

## హొసూరులో అంతర్జాతీయ విమానాశ్రయం – పెట్టుబడిదారుల సదస్సులో సీఎం స్టాలిన్



**చెన్నై:** స్టాలిన్ అంటేనే 'మేన్ ఆఫ్ స్టీల్' అనేలా తాను తీసుకునే నిర్ణయాలన్నీ దీర్ఘకాలిక ప్రయోజనాలు కల్పించే విధంగానే ఉంటాయని, అంతే కాకుండా కార్యసాధనలో తనకు పట్టుదల ఎక్కువేనని ముఖ్యమంత్రి స్టాలిన్( పేర్కొన్నారు. హొసూరులో శు క్రవారం ఉదయం జరిగిన పెట్టుబడిదారుల సదస్సులో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ... పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతున్న కృష్ణగిరి జిల్లా హొసూరు వద్ద 2వేల ఎకరాల్లో అంతర్జాతీయ విమానాశ్రయం నెలకొల్పనున్నట్లు స్టాలిన్ ప్రకటించారు.గతంలో హొసూరు చిన్న వాణిజ్య నగరంగా ఉండేదని, ప్రస్తుతం ఈ నగరంలో ఫ్యాక్టరీలు ప్రారంభించేందుకు దేశవిదేశాల నుండి పారిశ్రామికవేత్తలు వస్తున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ ప్రాంతంలోనే 5లక్షల చదరపుటడుగుల విస్తీర్ణంలో రూ.400 కోట్లతో ఐటీ పార్క్ ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. ఇటీవల జర్మనీ, ఇంగ్లండ్ దేశాల్లో పర్యటించి రూ.15,516 కోట్ల మేర విదేశీ పెట్టుబడులను సమీకరించగలిగానని, ఆ సంతోషంతోనే హొసూరులో పెట్టుబడిదారుల సదస్సు నిర్వహిస్తున్నామని చెప్పారు.ఈ సదస్సులో రూ.26వేల కోట్లకు పైగా పెట్టుబడులు పెట్టేలా పలు సంస్థలతో ఒప్పందాలు కుదుర్చుకోవటం సంతోషంగా ఉందన్నారు. అంతే కాకుండా ఎనిమిదివేల మందికి ఉపాధి కలిగించేలా రూ.1600 కోట్లతో చేపట్టనున్న నాలుగు పథకాలకు శంకుస్థాపన చేయడం కూడా సంతోషకరమన్నారు. గత నాలుగున్నరేళ్లలో తమ ప్రభుత్వం కుదుర్చుకున్న ఒప్పందాల్లో 77 శాతం మేర కొత్త కర్మాగారాలు ఏర్పాటయ్యాయని, ప్రస్తుతం ఉన్న ఫ్యాక్టరీల్లో విస్తరణ కార్యకలాపాలు జరుగుతున్నాయని ఆయన వివరించారు.92 ఒప్పందాలు... రూ.24,307కోట్ల పెట్టుబడులు...ముఖ్యమంత్రి స్టాలిన్ సమక్షంలో పారిశ్రామిక పెట్టుబడుల ప్రోత్సాహక, వాణిజ్యశాఖ ఆధ్వర్యంలో హొసూరులో నిర్వహించిన పెట్టుబడిదారుల సదస్సులో రాష్ట్ర ప్రభుత్వం 53 సంస్థలతో ఒప్పందాలు కుదుర్చుకుంది. ఆ ప్రకారం ప్రముఖ కంపెనీలు రూ.23,303.15 కోట్ల మేరకు పెట్టుబడులతో కొత్త ఫ్యాక్టరీలు నెలకొల్పి 44,870 మందికి ఉపాధి అవకాశాలు కల్పించనున్నారు. ఎంఎస్‌ఎంఈ శాఖ ఆధ్వర్యంలో రూ.10003.85 కోట్లతో 4483 మందికి ఉపాధి కల్పించేలా 39 ఒప్పందాలు కూడా కుదిరాయి. ఈ మొత్తం 24,307 కోట్ల పెట్టుబడులతో 92 ఒప్పందాలతో 49,353 మందికి ప్రత్యక్షంగా పరోక్షంగా ఉపాధి అవకాశాలు కల్పించనున్నారు. అనంతరం గురువారం సాయంత్రం డెల్టా ఎలక్ట్రానిక్స్ సంస్థ న్యూ డెల్టా స్పాట్ ఉ త్పత్తి కేంద్రాన్ని కూడా స్టాలిన్ ప్రారంభించారు.

# బాంబే హైకోర్టుకు సైతం బాంబు బెదిరింపులు



**ముంబై (మహారాష్ట్ర), సెప్టెంబర్ 12 :** ఢిల్లీ హైకోర్టుకు బాంబు బెదిరింపుల అనంతరం,(శుక్రవారం) బాంబే హైకోర్టుకు కూడా బాంబు బెదిరింపులు వచ్చాయి. దీంతో, న్యాయవాదులు, ఇతర కోర్టు సిబ్బందిని కోర్టు ప్రాంగణాన్ని ఖాళీ చేయమని అధికారులు కోరారు. దీనిపై దర్యాప్తు జరుగుతోందని అధికారులు తెలిపారు. బాంబే హైకోర్టు న్యాయవాది మంగళ వాఘే మాట్లాడుతూ, 'ఈరోజు బాంబే హైకోర్టుకు బాంబు బెదిరింపులు వచ్చాయి. దీంతో, కోర్టును ఖాళీ చేశారు. పోలీసులు దానిపై దర్యాప్తు చేస్తున్నారు.' అని తెలిపారు.బాంబే హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఆదేశాల మేరకు కోర్టు ప్రాంగణాన్ని ఖాళీ చేయమని పోలీసులు కోరినట్లు మరో న్యాయవాది తెలిపారు. కోర్టు ప్రాంగణం, చుట్టుపక్కల బాంబు బెదిరింపు హెచ్చరికతో కోర్టు పరిసరాల్లో తీవ్ర భయాందోళనలు నెలకొన్నాయి. హెచ్చరికలు వచ్చిన వెంటనే, హైకోర్టులోని అన్ని బెంచీలు వెంటనే లేచి బయటకు పరుగులు తీశారు. దీంతో కోర్టులో గందరగోళ పరిస్థితులు తలెత్తాయి. న్యాయ మూర్తులు, న్యాయవాదులు, ప్రజలు భయంతో కోర్టు కాంప్లెక్స్ నుండి బయటకు పరుగులు తీశారు. బాంబు డిస్పోజల్ స్క్వాడ్‌లతో సహా భద్రతా దళాలు ఆ ప్రాంతానికి హుటాహుటీన చేరుకుని చర్యలు చేపట్టాయి. ముందు జాగ్రత్త చర్యగా అగ్నిమాపక వాహనాలు, అంబులెన్స్‌లను రంగంలోకి దించారు. స్నిఫర్ డాగ్‌లతో కూడిన బృందాలు కోర్టు ప్రాంగణాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేశాయి.అటు, ఢిల్లీ హైకోర్టు కు బాంబు బెదిరింపులు రావడంతో కోర్టు ప్రాంగణంలో టెన్షన్ వాతావరణం నెలకొంది. హైకోర్టులో బాంబులు పెట్టినట్లు సెక్యూరిటీ సిబ్బందికి బెదిరింపు మెయిల్ వచ్చింది. అగంతకులు పంపిన మెయిల్‌లో హైకోర్టు ఆవరణలో మూడు ప్రదేశాల్లో అమర్చినట్లు పేర్కొన్నారు.బాంబ్ పెట్టిన నిందితులకు పాక్, ఐసిస్‌తో సంబంధాలున్నట్లు ప్రస్తావించారు. దీంతో ఈ వ్యవహారం మరింత టెన్షన్ క్రియేట్ చేసింది. వెంటనే అలర్ట్ అయిన అధికారులు రంగంలోకి దిగారు. కోర్టు కార్యకలాపాలను తాత్కాలికంగా నిలిపివేశారు. పోలీసులు, బాంబ్ స్క్వా (డాగ్ స్క్వాడ్ తనిఖీలు నిర్వహిస్తున్నాయి. బాంబు బెదిరింపులతో స్థానిక ప్రజలు సైతం తీవ్ర భయాందోళనకు గురయ్యారు.అయితే, ఇప్పటివరకు, ఎటువంటి అనుమానాస్పద వస్తువును స్వాధీనం చేసుకోలేదు. బెదిరింపు ఇమెయిల్ ఎక్కడి నుంచి వచ్చిందో గుర్తించడానికి, దాని వెనుక ఉన్న వారిని గుర్తించడానికి దర్యాప్తు జరుగుతోందని అధికారులు తెలిపారు. 'పవిత్ర శుక్రవారం పేలుళ్లకు పాకిస్తాన్ కుట్ర పన్నింది. జడ్జి గది/కోర్టు ప్రాంగణంలో 3 బాంబులు అమర్చారు. మధ్యాహ్నం 2 గంటలలోపు ఖాళీ చేయండి.

# ట్రంప్ సుంకాలతో తీవ్ర ప్రభావం ఉద్యోగాలు పోతున్నాయి



**న్యూ ఢిల్లీ :** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సుంకాలతో భారత్‌పై తీవ్ర ప్రభావం పడిందని కాంగ్రెస్ సీనియర్ నేత శశి థరూర్ అన్నారు. ఇప్పటికే భారతీయులు అనేక మంది తమ ఉద్యోగాలు కోల్పో యారని తెలిపారు. డొనాల్డ్ ట్రంప్ ఎప్పుడేం చేస్తారో తెలియని వ్యక్తి అని విమర్శించారు. సంప్రదాయక దౌత్య విధానాలను ఆయన గౌరవించట్లేదని అన్నారు. క్రెడాయ్ ఏర్పాటు చేసిన ఓ కాన్ఫరెన్స్‌లో ఆయన ఈ కామెంట్స్ చేశారు భారత వస్తువులపై అమెరికా 25 శాతం సుంకం మరో 25 శాతం పెనాల్టీ విధించిన విషయం తెలిసిందే. దీంతో, భారత్‌పై మొత్తం సుంకాల భారం 50 శాతానికి పెరిగింది. సుంకాల ఎఫెక్ట్‌ను తట్టుకునేందుకు భారత్ తన ఎగుమతులను ఇతర దేశాలకు విస్తరించాలని అభిప్రాయపడ్డారు. సూరత్‌లోని వజ్రాలు, నగల సంస్థల్లో ఇప్పటికే 1.35 లక్షల మంది తమ ఉద్యోగాలు కోల్పోయారని తెలిపారు. మత్స్యరంగం, తయారీ రంగంలో కూడా ఉద్యోగాల కోతలు ఉంటాయని పేర్కొన్నారు 'ట్రంప్ మనసు ఎప్పుడు ఎలా ఉంటుందో చెప్పలేము. ఇంతటి అపారమైన స్వేచ్ఛను అమెరికా వ్యవస్థలు అధ్యక్షుడికి ఇస్తాయి. ట్రంప్‌కు ముందు సుమారు 45 మంధ్య అధ్యక్షులు అమెరికాలో పాలన సాగించారు. కానీ శ్వేత సౌధం నుంచి ఇలాంటి తీరును ఇప్పటివరకూ ఎవ్వరూ ఊహించలేదు. ఏరకంగా చూసినా ట్రంప్‌ది అసాధారణ తీరే. నోబెల్ శాంతి బహుమతిని ఆశిస్తున్నట్టు అంతర్జాతీయ నేతలు బహిరంగంగా చెప్పడం మనం ఇప్పటివరకూ ఎన్నడైనా చూశామా? మీగతా దేశాలన్నీ నా నేను చెప్పినట్టల్లా నడుచుకుంటాయని దేశాధినేత అనడం ఎప్పుడైనా విన్నామా? భారత్, రష్యా దేశాలవి మృత ఆర్థిక వ్యవస్థలనీ ఏ ప్రపంచ నేత అయినా అనగా విన్నామా? కాబట్టి, ట్రంప్ కాస్త అసాధారణ వ్యక్తే' అని అన్నారు 'ట్రంప్ సుంకాల కారణంగా భారత్‌పై తీవ్రస్థాయిలో ప్రతికూల ప్రభావం పడింది. ఇప్పటికే జనాలు ఉద్యోగాలు కోల్పోతున్నారు. సూరత్‌లోని వజ్రాలు, నగల రంగంలో 1.35 లక్షల మంది జాబ్స్ కోల్పో యారు. 50 శాతం సుంకాల కారణంగా అనే భారతీయ ఉత్పత్తుల ఎగుమతులు అసాధ్యంగా మారింది. భారత్ పోటీదా రులపై సుంకాలు తక్కువగా ఉండటంతో అమెరికా మార్కెట్‌లోకి ప్రవేశించడం అసాధ్యమైపోయింది. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకునే మనం చర్చలు జరుపుతున్నాము. వాస్తవానికి భారత్‌పై అదనంగా విధించినది సుంకాం కాదు.. అవి రష్యా చమురు కొనుగోలు చేస్తున్నందుకు ఆంక్షలు. ఇది అన్యాయం. భారత్ కంటే ఎక్కువగా చైనా చమురు, సహజవాయువును రష్యా నుంచి దిగుమతి చేసుకుంటోంది' అని అన్నారు. ఈ పరిస్థితులకు తగ్గట్టుగా భారత్ తనని తాను మలుచుకోవాలని అన్నారు. ఇతర దేశాలకు తన ఎగుమతులను విస్తరించాలని సూచించారు.

# కర్ణాటకలో మళ్లీ కొత్తగా కులగణన సిద్ధరామయ్య ప్రకటన



బెంగళూరు: కర్ణాటక రాష్ట్రంలో మళ్లీ కొత్తగా కులగణన చేపడుతున్నట్టు ముఖ్యమంత్రి సిద్ధరామయ్యశుక్రవారంనాడు ప్రకటించారు. సెప్టెంబర్ 22 నుంచి అక్టోబర్ 7వ తేదీ మధ్య చేపట్టనున్న ఈ కులగణనకు రూ.420 కోట్లు ఖర్చవుతుందని అంచనా. కులగణనలో 60 ప్రశ్నలు ఉంటాయని, ఈ ప్రక్రియ మొత్తం పూర్తి శాస్త్రీయంగా నిర్వహించనున్నామని సీఎం తెలిపారు.'రాష్ట్రంలో సామాజిక, విద్యావిషయక సర్వేను వెనుకబడిన తరగతుల కర్ణాటక రాష్ట్ర కమిషన్ ఈనెల 22 నుంచి అక్టోబర్ 7 వరకూ చేపట్టనుంది. కమిషన్ చైర్మన్ కాంతారాజ్ 2015లో నివేదిక సమర్పించారు. నివేదిక సమర్పించి పదేళ్లయినందున కొత్త సర్వే జరపాలనే నిర్ణయం తీసుకున్నాం. కర్ణాటకలోని 7 కోట్ల ప్రజానీకం సామాజిక, విదాస్థితిని ఈ సర్వే తెలయజేయనుందని మీడియాతో మాట్లాడుతూ సీఎం సిద్ధరామయ్య తెలిపారు. ఇందుకోసం 1,75,000 మంది టీచర్లు పనిచేస్తారని, ఒక్కొక్కరికి రూ.20,000 వరకూ పారితోషిక అందుతుందని తెప్పారు.ఇప్పుడు ఆ పనిని శాశ్వత వెనుకబడిన తరగతుల కమిషన్ చేపట్టనుంది' అని సిద్ధరామయ్య సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో తెలిపారు.రూ.420 కోట్లు కేటాయింపుకర్ణాటకలోని 7 కోట్ల ప్రజానీకం సామాజిక, విదాస్థితిని ఈ సర్వే తెలయజేయనుందని మీడియాతో మాట్లాడుతూ సీఎం సిద్ధరామయ్య తెలిపారు. ఇందుకోసం 1,75,000 మంది టీచర్లు పనిచేస్తారని, ఒక్కొక్కరికి రూ.20,000 వరకూ పారితోషిక అందుతుందని తెప్పారు. ఇది ఖర్చుతో కూడిన పని అని, మొత్తంగా రూ.420 కోట్లు ఈ ప్రక్రియ కోసం కేటాయించామని, అవసరమైతే మరిన్ని అదనపు నిధులను కేటాయిస్తామని చెప్పారుకర్ణాటకలో 2015లో నిర్వహించిన కులగణన సర్వేను పక్కకుపెట్టి కొత్తగా సర్వే జరపాలని గత జూన్ 12న రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది. 2015 కులగణన, ఆర్థిక సమాజిక సమీక్షపై రూపొందించిన నివేదికను కర్ణాటక సర్కార్ గతంలో ఆమోదించింది. అయితే దీనిపై భిన్నాభిప్రాయాలు వ్యక్తం కావడం, పలువర్గాల నుంచి ఆందోళనలు రావడం, కాంగ్రెస్ అధిష్ఠానం సైతం మళ్లీ కులగణన చేపట్టాలని సూచించడంతో కర్ణాటక ప్రభుత్వం మరోసారి కులగణన చేపడుతున్నట్టు ప్రకటించింది.

# ఢిల్లీ హైకోర్టుకు బాంబు బెదిరింపులు




**ఢిల్లీ :** దేశ రాజధాని ఢిల్లీ లో బాంబు బెదిరింపులు మరోసారి కలకలం రేపాయి. ఇటీవలే నగరంలోని పలు పాఠశాలలకు ఇలాంటి బెదిరింపులే వచ్చిన విషయం తెలిసిందే. తాజాగా ఢిల్లీ హైకోర్టుకు బాంబు బెదిరింపులు వచ్చాయి. దీంతో పోలీసులు అలర్ట్ అయ్యారు.ఢిల్లీ పోలీసు వర్గాల సమాచారం ప్రకారం.. శుక్రవారం ఉదయం ఢిల్లీ హైకోర్టులో బాంబులు పెట్టినట్లు ఈమెయిల్ వచ్చింది. కోర్టు ప్రాంగణంలో మూడు బాంబులను అమర్చామని, మరికాసేపట్లో అవి పేలుతాయంటూ అందులో బెదిరించారు. మధ్యాహ్నం 2 గంటల్లోపు ఖాళీ చేయాలని సూచించారు. అయితే, పేలుడు పదార్థాలు ఎక్కడెక్కడ పెట్టారన్నది అందులో పేర్కొనలేదు. ఈ బెదిరింపు మెయిల్‌తో పోలీసులు అలర్ట్ అయ్యారు. వెంటనే బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్‌తో అక్కడికి చేరుకున్నారు.ముందు జాగ్రత్త చర్యగా కోర్టులోని న్యాయమూర్తులు , న్యాయవాదులు, సిబ్బందిని బయటకు పంపించారు. అనంతరం తనిఖీలు చేపట్టారు. అయితే, ఈ తనిఖీల్లో ఎలాంటి పేలుడు పదార్థాలూ, అనుమానాస్పద వస్తువులూ లభించలేదు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఈ బెదిరింపులతో కోర్టు కార్యకలాపాలు నిలిచిపోయాయి.

# నేపాల్ ఆందోళనలు 51కి పెరిగిన మృతుల సంఖ్య 30 మంది బుల్లెట్ గాయాలతోనే



**నేపాల్:** పొరుగు దేశం నేపాల్ లో అవినీతి కి వ్యతిరేకంగా జరిగిన ఆందోళనల్లో మృతుల సంఖ్య 51కి పెరిగింది. వారిలో 30 మంది బుల్లెట్ గాయాలతో మరణించిన వారు ఉన్నారు. మిగతా 21 మంది మంటలు అంటుకుని, ఇతర గాయాలతో మరణించారు. మృతుల్లో పౌరులతోపాటు పోలీసులు కూడా ఉన్నారు. నేపాల్ ఆరోగ్య మంత్రిత్వ శాఖశుక్రవారం మధ్యాహ్నం ఈ వివరాలను వెల్లడించింది.కాగా, నేపాల్ రాజధాని ఖాట్మండులో మృతదేహాలకు పోస్టుమార్టం పూర్తయ్యింది. దాంతో కుటుంబసభ్యులకు మృతదేహాలను అప్పగించే కార్యక్రమం మొదలైంది. ఈ క్రమంలో ఆస్పత్రి పరిసరాల్లో విషాదఛాయలు అలుముకున్నాయి. మృతుల కుటుంబసభ్యులు, బంధువుల రోదనలు మిన్నంటాయి. కాగా వందల మంది గాయాలతో చికిత్స పొందుతుండటంతో మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు అంటున్నారు.

# రాజీనామా తర్వాత తొలిసారి కనిపించిన జగదీప్ ధన్‌ఖడ్



**న్యూఢిల్లీ:** మాజీ ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ ఎట్టకేలకు పబ్లిక్‌లో కనిపించారు. ఉపరాష్ట్రపతిగా సీపీ రాధాకృష్ణన్ శుక్రవారంనాడు రాష్ట్రపతి భవన్‌లో ప్రమాణస్వీకారం చేయగా, ఆ కార్యక్రమానికి ధన్‌ఖడ్ తన భార్యతో కలిపి విచ్చేశారు. రాజీనామా అనంతరం ఆయన బయట ప్రపంచానికి కనిపించడం ఇదే మొదటిసారి. మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు సహా ఆహ్వానితుల జాబితాలో ధన్‌ఖడ్ ఉన్నారు.సీపీ రాధాకృష్ణన్‌కు దగ్గరలో వెంకయ్యనాయుడు సీటు పక్కనే ధన్‌ఖడ్ కూర్చుని వారితో సంభాషించడం కనిపించింది. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సహా పలువురు ప్రముఖులు రాక సందర్భంగా ఆయన నవ్వుతూ గ్రీట్ చేశారు. కొత్త ఉప రాష్ట్రపతి ప్రమాణస్వీకారానికి మాజీ ఉప రాష్ట్రపతులను ఆహ్వానించడం సంప్రదాయంగా వస్తోంది.ధన్‌ఖడ్ గత జూలై మొదట్లో తన పదవికి రాజీనామా చేశారు. ఆరోగ్య కారణాలను ఆయన తన రాజీనామా లేఖలో ప్రస్తావించారు. అప్పటి నుంచి ఆయన పబ్లిక్‌కు దూరంగా ఉన్నారు. ఉప రాష్ట్రపతి ఎన్నికలకు ముందు ఆయన తన అధికారిక బంగ్లా ఖాళీ చేసి ఫాంహౌస్‌కు వెళ్లిపోయారు. ప్రస్తుతం ఆయనకు ఢిల్లీలోని డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం రోడ్డులో టైప్–8 బంగ్లా కేటాయించారు.

# బీజేపీ ఎమ్మెల్యే హార్దిక్ పటేల్‌పై రెండో అరెస్ట్ వారెంట్



**అహ్మదాబాద్:** గుజరాత్‌కు చెందిన బీజేపీ ఎమ్మెల్యే హార్దిక్ పటేల్‌పై అహ్మదాబాద్ కోర్టు రెండో అరెస్ట్ వారెంట్ జారీ చేసింది. తొలి అరెస్ట్ వారెంట్‌కు ఆయన స్పందించకపోవడంతో కోర్టు ఈ నిర్ణయం తీసుకున్నది. దీంతో పోలీసులు ఆయనను అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపర్చాల్సి ఉంటుంది. 2018లో ముందస్తు పోలీసుల అనుమతి లేకుండా అహ్మదాబాద్‌లోని నికోల్‌లో హార్దిక్ పటేల్ నిరాహార దీక్ష చేశారు. దీంతో పోలీసులు ఆయనపై క్రిమినల్ కేసు నమోదు చేశారు.కాగా, బీజేపీ ఎమ్మెల్యే హార్దిక్ పటేల్ ఈ కేసు విచారణ కోసం కోర్టుకు హాజరుకాలేదు. కోర్టు సమన్లను ఆయన విస్మరించారు. దీంతో ఆగస్ట్ 29న తొలి అరెస్ట్ వారెంట్‌ను కోర్టు జారీ చేసింది. సెప్టెంబర్ 10న కోర్టు ముందు హాజరు కావాలని ఆదేశించింది. అయినప్పటికీ హార్దిక్ పటేల్ కోర్టుకు హాజరుకాలేదు. దీంతో సెక్షన్ 70 కింద కోర్టు రెండో వారెంట్ జారీ చేసింది. ఈ నేపథ్యంలో పోలీసులు ఆయనను అరెస్టు చేసి కోర్టు ముందు హాజరుపర్చాల్సి ఉంటుందని సీనియర్ న్యాయవాది తెలిపారు. దీంతో ఈ అంశం గుజరాత్ రాజకీయాల్లో చర్చనీయంశమైంది.

మల్కాజిగిరి
Volume : 1
Issue No : 98
Saturday,september,13,2025
శనివారం,
సెప్టెంబర్ 13, 2025
నమస్తే భారత్
తెలుగు దినపత్రిక
NAMASTHE BHARAT TELUGU DAILY


# రెండు మున్సిపాలిటీలు, ఒక గ్రామ పంచాయతీ ఏర్పాటుకు గవర్నర్ ఆమోదం



**హైదరాబాద్ :**తెలంగాణ లో రెండు మున్సిపాల్టీలు, ఒక గ్రామ పంచాయతీ ఏర్పాటు చేసేందుకు మార్గం సుమగమైంది. వీటికి సంబంధించి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల అసెంబ్లీ, శాసనసభల్లో ఆమోదించిన బిల్లులను గవర్నర్ ఆమోదం కోసం పంపగా.. ఆయన వాటి ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. అలానే మున్సిపాల్ చట్టంలో కొన్ని సవరణలకు కూడా గవర్నర్ ఆమోదం తెలిపారు. ఈ రెండు మున్సిపాలిటీల ఏర్పాటుకు సంబంధించి గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేశారు. దీనికి సంబంధించిన పూర్తి వివరాలు..తెలంగాణ మున్సిపాలిటీ (మూడో సవరణ), తెలంగాణ పంచాయతీ రాజ్ (రెండో సవరణ) చట్టం 2025 బిల్లులను రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఆమోదం తెలిపారు. అలానే సంగారెడ్డి జిల్లాలో ఇంద్రేశం, జిన్నారం మున్సిపాలిటీల ఏర్పాటుకు గవర్నర్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. వీటితో పాటుగా ఇస్నాపూర్ మున్సిపాలిటీ విస్తరణ, అలానే నల్లగొండ జిల్లా, హాలియా మున్సిపాలిటీ పరిధిలో ఉన్న ఇబ్రహీంపేటను కొత్త గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేసేందుకు కూడా గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఆమోదం తెలిపారు. మున్సిపాలిటీల ఏర్పాటు, మున్సిపల్, పంచాయతీరాజ్ సవరణ చట్టాల బిల్లులకు సంబంధించి కొన్ని రోజుల క్రితమే అసెంబ్లీలో తీర్మానం చేసి.. గర్నర్నర్ ఆమోదం కోసం పంపారు. ఈ బిల్లులకు ఆయన గురువారం ఆమోదం తెలిపారు. అనంతరం సెక్రటరీ పాపిరెడ్డి దీనికి సంబంధించి గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేశారు. అలానే స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ల పెంపునకు ఉద్దేశించిన తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం 2025 బిల్లుకు అసెంబ్లీలో ఆమోదం తెలిపారు. ఆపై దాన్ని గవర్నర్ ఆమోదం కోసం పంపించగా.. ఆయన దానికి ఆమోదం తెలపలేదు. కానీ గురువారం నాడు ఈ బిల్లుకు కూడా గవర్నర్ ఆమోదం తెలిపారని.. 42 శాతం బీసీ రిజర్వేషన్లకు లైన్ క్లియర్ అయిందంటూ జోరుగా ప్రచారం జరిగి ంది. అయితే రాజ్ భవన్ వర్గాలు మాత్రం దీన్ని ఖండించాయి.రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణలో బీసీ వర్గాలకు 42 శాతం వరకు రిజర్వేషన్లు కల్పి ంచాలనే ఉద్దేశంతో మున్సిపల్, పంచాయతీరాజ్ ఎన్నికల్లో 50 శాతం రిజర్వేషన్ల పరిమితి ఎత్తివేత బిల్లుకు సవరణలు చేసింది. దీనికి తెలంగాణ అసెంబ్లీ ఆగస్టు 31న, శాసన మండలి సెప్టెంబర్ 1న ఆమోదం తెలిపింది. ఆపై ఈ బిల్లును గవర్నర్ ఆమోదం కోసం పంపగా ఆయన ఇంకా దీనిపై నిర్ణయం తీసుకోలేదు. ప్రభుత్వ వర్గాలు గవర్నర్ ఆమోదం కోసం ఎదురుచూస్తుండగా. బీసీ సంఘాలు మాత్రం తక్షణమే బిల్లుకు ఆమోదం తెలపాలని డిమాండ్ చేస్తున్నారు. మరి గవర్నర్ ఈ బిల్లుపై ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో వేచి చూడాలి.

# మంత్రి జూపల్లి కృష్ణారావు సంచలన వ్యాఖ్యలు



**ఆదిలాబాద్, సెప్టెంబరు 12:** మంత్రి జూపల్లి కృష్ణారావు సంచలన వ్యాఖ్యలు చేశారు. తాను హామీలు ఇవ్వనని.. ఎందుకంటే వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందో లేదో తెలియదని షాకింగ్ కామెంట్స్ చేశారు. అందుకే తాను హామీలు ఇవ్వనని చెప్పుకొచ్చారు. తన వంతుగా ప్రయత్నం మాత్రం చేస్తానని పేర్కొన్నారు మంత్రి జూపల్లి కృష్ణారావు.తన నియోజకవర్గంలోనూ హామీలు ఇవ్వనని తెలిపారు. ప్రజలకు ఏం పనులు కావాలో వాటిని మాత్రమే చేస్తానని స్పష్టం చేశారు. (శుక్రవారం) బోథ్‌లో ఇందిరమ్మ నమూనా గృహం ప్రారంభోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో మంత్రి జూపల్లి కృష్ణారావు, కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడారు. ఈ క్రమంలో మంత్రి జూపల్లి చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు చర్చనీయాంశంగా మారాయి. అయితే, మంత్రి జూపల్లి చేసిన ఈ వ్యాఖ్యలపై టీపీసీసీ ఎలాంటి చర్యలు తీసుకుంటుందోనని కాంగ్రెస్ శ్రేణులు మాట్లాడుకుంటున్నారు.

# ఆ ఘటనలో పూర్తి బాధ్యత హైడ్రాదే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటాం




**హైదరాబాద్ :**హైదరాబాద్‌లోని యాకుత్‌పురాలో సెప్టెంబర్ 11వ తేదీన ఓ చిన్నారి తెరిచి ఉన్న మ్యాన్‌హోల్‌లో పడిపోవడం గందరగోళానికి దారితీసింది. అదృష్టవశాత్తూ స్థానికుల అప్రమత్తతతో ప్రాణాపాయం తప్పింది. ఈ సంఘటన పౌరుల భద్రతపై మళ్లీ చర్చలకు దారితీస్తోంది. పట్టణాల్లో పారిశుధ్య విభాగం నిర్లక్ష్యం కారణంగా మ్యాన్‌హోల్‌లు తెరిచి ఉంచడం అనేది కొత్త విషయం కాదు.కానీ ఇవి ప్రజల ప్రాణాలకు ముప్పు కలిగించే స్థితికి చేరుకోవడం ఆందోళన కలిగిస్తోంది. ఈ ఘటన తర్వాత హైడ్రా కమిషనర్ రంగనాథ్ బాధ్యులపై విచారణ జరిపించి కఠిన చర్యలు తీసుకుంటామని ప్రకటించారు. ఈ ఘటనకు పూర్తి బాధ్యత హైడ్రాదేనని అన్నారు. మాన్సూన్ ఎమర్జెన్సీ టీమ్ బాధ్యతారాహిత్యం కారణంగానే ఈ సంఘటన జరిగిందని ఆయన స్పష్టం చేశారు.ఇలాంటి సంఘటనలు జరగకుండా ఉండేందుకు అధికారులు పలు చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది. మొదటగా.. ప్రతి మ్యాన్‌హోల్‌కి క్వాలిటీ మూతలు అమర్చడం, అవి దెబ్బతిన్నా లేదా సడలిన వెంటనే మరమ్మతులు చేయించడం కీలకం. రెండవది.. పారిశుధ్య సిబ్బందికి క్రమశిక్షణా నియమాలను కఠినంగా అమలు చేయాలి. ఎవరైనా మ్యాన్‌హోల్ మూత తెరిచి ఉంచితే క్రిమినల్ కేసులు, జరిమానాలు, అవసరమైతే జైలు శిక్షలు కూడా విధించాలి.ప్రస్తుతం వాటర్ బోర్డు అధికారులు కూడా మ్యాన్‌హోల్ మూతలను నిర్లక్ష్యంగా వదిలేసిన వారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. కానీ హెచ్చరికలకే పరిమితం కాకుండా పర్యవేక్షణను పెంచడం, టెక్నాలజీ సాయంతో మానిటరింగ్ సిస్టమ్ ఏర్పాటు చేయడం అనేది ముఖ్యం. ఉదాహరణకు.. సీసీటీవీల ద్వారా రహదారులపై ఉన్న డ్రైనేజీలను పర్యవేక్షించడం, ప్రత్యేక హెల్ప్‌లైన్ ఏర్పాటు చేయడం ద్వారా సమస్యలను తక్షణమే పరిష్కరించవచ్చు.ప్రజలు కూడా ఇలాంటి సందర్భాల్లో అప్రమత్తంగా ఉండాలి. తెరిచి ఉన్న మ్యాన్‌హోల్ కనిపిస్తే సంబంధిత అధికారులకు సమాచారం ఇవ్వడం, సోషల్ మీడియా ద్వారా ఫిర్యాదులు చేరవేయడం వంటి చర్యలు తీసుకోవాలి. ప్రభుత్వ, అధికారుల ప్రయత్నాలతో పాటు ప్రజల సహకారం ఉంటేనే ఈ సమస్యకు స్థిరమైన పరిష్కారం దొరుకుతుంది.ఈ సంఘటన ప్రాణనష్టం లేకుండా ముగిసినప్పటికీ.. ఇది అందరికీ హెచ్చరికలాంటిదే. ప్రతి చిన్న నిర్లక్ష్యం పెద్ద ప్రమాదానికి దారి తీస్తుందన్న అవగాహనతో వ్యవహరించాల్సిన అవసరం ఉంది. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా నిరోధించడం ప్రభుత్వ, అధికారులు, పౌరుల అందరి బాధ్యత.

# సర్కార్ నడుపుతున్నారా? సర్కస్ నడుపుతున్నారా?



**హైదరాబాద్ :** కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నిప్పులు చెరిగారు. రేవంత్ సర్కార్ పరిపాలనను గాలికి వదిలేసిందని మండిపడ్డారు. యాకుత్ పురాలో మ్యాన్‌హోల్‌లో చిన్నారి పడిపోయిన ఘటనపై కేటీఆర్ తీవ్రం గా స్పందించారు.అసలు రేవంత్ రెడ్డి సర్కార్ నడుపుతున్నారా..? సర్కస్ నడుపుతున్నారా..? అని కేటీఆర్ ప్రశ్నించారు. ప్రభుత్వ యంత్రాంగం నిర్లక్ష్యం వల్ల నగరంలో నిన్న ఒక చిన్నారి తెరిచి ఉంచిన మ్యాన్‌హోల్‌లో పడిపోయిందని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. అదృష్టవశాత్తూ పాప ప్రాణాలు దక్కాయి. లేదంటే ఆమె కుటుంబానికి పుట్టెడు శోకం కలిగి ఉండేదన్నారు.అయితే చేసిన తప్పును దిద్దుకోవాల్సిన మున్సిపల్ శాఖలోని మూడు విభాగాలేమో ఒకరిపై ఒకరు దుమ్మెత్తిపోసుకుంటున్నాయి. తప్పు హైడ్రాది అని జీహెచ్ఎంసీ ప్రకటిస్తే.. తప్పు మాది కాదు జలమండలిది అని హైడ్రా చేతులు దులుపుకుంది. ఆ వెంటనే అసలు మాకేం సంబంధం లేదని జలమండలి చేతులెత్తేసింది! అని కేటీఆర్ తెలిపారు.మున్సిపల్ శాఖను కేవలం కాసుల వేటకు వాడుకోవడంలో రేవంత్ బిజీగా ఉంటే, ఆయన శాఖలోని విభాగాలేమోసమన్వయలేమితో నగరవాసులకు ప్రత్యక్ష నరకం చూపిస్తున్నాయి అని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

# దింపుడుకల్లెం ఆశలో ఫిరాయింపు ఎమ్మెల్యేలు




**సూర్యాపేట, సెప్టెంబర్ 12 :** బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలోకి ఫిరాయించిన ఎమ్మెల్యేల సమాధానాలు చాలా బలహీనంగా ఉన్నాయని, వారివి దింపుడు కల్లెం ఆశలు అని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్ రెడ్డి అన్నారు. స్పీకర్‌కు ఫిరాయింపు ఎమ్మెల్యే సమాధానాలపై సూర్యాపేట జిల్లా కేంద్రంలోని క్యాంప్ కార్యాలయంలో మీడియాతో ఆయన మాట్లాడారు. ఫిరాయింపు ఎమ్మెల్యేలు స్పీకర్‌కు సమాధానంలో పార్టీ మారలేదని చెప్పడం సిగ్గుచేటు అన్నారు. రేవంత్‌ను కలిసింది కేవలం నియోజకవర్గ అభివృద్ధి కోసం అంటే ఎవరైనా నమ్ముతారా అని ప్రశ్నించారు. రేవంత్ కప్పింది పార్టీ జెండా కాదు.. జాతీయ జెండా అని చెప్పడం హాస్యాస్పదం అన్నారు. ఇది జాతీయ జెండాను అవహేళన చేయడమేన్నారు. దొంగతనం చేసి తప్పించుకోలేని స్థితిలో పార్టీ మారిన ఎమ్మెల్యేలు ఉన్నారన్నారు. ఇప్పటికే పార్టీ విశ్వాసం కోల్పోయారు.నమ్మిన పార్టీకి, ప్రజలకు ద్రోహం చేసిన ఎమ్మెల్యేలను ప్రజలు క్షమించరు. కోట్లాది మంది ప్రజలకు గంతలు కట్టే ప్రయత్నం చేస్తున్నారు. కేసీఆర్‌పై నమ్మకమున్నప్పుడు నోటీసులు వచ్చినప్పుడు కేసీఆర్ దగ్గరకే రావాలి కదా అని ఆయన ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి ఇంటికి ఎందుకు వెళ్లారో సరైన సమాధానం చెబుతారా? ఇచ్చిన గడువు లోపు స్పీకర్‌కు సమాధానం ఇస్తాం. ప్రజల ముందు అడ్డంగా దొరికిన దొంగలు వీళ్లు. ఎవరో కాపాడుతారానుకుంటే అది వాళ్ల తెలివి తక్కువ తనమేనన్నారు. రేవంతే కాదు వాళ్లను ఎవరూ కాపాడలేరన్నారు. వాళ్లను అనర్హులుగా ప్రకటించడం, ఉప ఎన్ని కలు రావడం, ప్రజలు తగిన బుద్ధి చెప్పడం ఖాయం అన్నారు. వారిని రాజకీయంగా శాశ్వతంగా బొందపెడతరని పేర్కొన్నారు.

# భాగ్యనగర వాసులకు బిగ్ అలర్ట్ మూసీ పరివాహక ప్రాంతాల్లో రెడ్ అలర్ట్



**హైదరాబాద్, సెప్టెంబరు 12 :** తెలంగాణతో పాటు గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీంతో హిమాయత్ సాగర్, ఉస్మాన్ సాగర్ జంట జలాశయాలకు భారీగా వరద నీరు చేరుకుంది. అలాగే మూసీకి కూడా భారీగా వరద నీరు చేరుకోవడంతో మూసీ పరివాహక ప్రాంతాల్లో జీహెచ్ఎంసీ అధికారులు రెడ్ అలర్ట్ జారీ చేశారు. ఈ నేపథ్యంలో మూసీ పరివాహక ప్రాంత ప్రజలను అప్రమత్తం చేశారు జీహెచ్ఎంసీ అధికారులు.జంట జలాశయాల గేట్లు ఎత్తడంతో ఉగ్రరూపం దాల్చింది మూసీ. జియాగూడ, పురానాపూల్, చాదర్ ఘాట్, మూసారాంబాగ్ వద్ద ఉధృతంగా ప్రవహిస్తోంది మూసీ. ఈ క్రమంలో జియాగూడ, పురానాపుల్ వద్ద ఆలయాలు, ధోబీ ఘాట్లు నీట మునిగాయి. భారీగా వరద నీరు చేరడంతో జియాగూడ 100 ఫీట్ రోడ్డు మార్గం మూసివేశారు.జంట జలాశయాల ఎనిమిది గేట్లు ఎత్తివేత..అలాగే, హిమాయత్ సాగర్ , ఉస్మాన్ సాగర్ జంట జలాశయాలకు భారీగా వరద నీరు చేరుకుంది. భారీగా వరద ప్రవాహంతో హిమాయత్ సాగర్, ఉస్మాన్ సాగర్ ఎనిమిది గేట్లు ఎత్తివేశారు. జంట జలాశయాల నుంచి 8,000 క్యూసెక్కుల వరద నీరు విడుదల చేశారు. హిమాయత్ సాగర్ నాలుగు గేట్లను 4 అడుగుల మేర ఎత్తి.. 5, 215 క్యూసెక్కుల నీటిని మూసీలోకి వదులుతున్నారు అధికారులు.అలాగే ఉస్మాన్ సాగర్ నాలుగు గేట్లను 4 అడుగుల మేర ఎత్తి.. 2800 క్యూసెక్కుల నీటిని మూసీలోకి వదులుతున్నారు అధికారులు. హిమాయత్ సాగర్ ఇన్ ఫ్లో 5500 క్యూసెక్కులకు చేరింది. ఉస్మాన్ సాగర్ ఇన్ ఫ్లో 2300 క్యూసెక్కులకు చేరింది.

# సీబీఐకి ఫిర్యాదు చేస్తా ఎమ్మెల్సీ కవిత సంచలన వ్యాఖ్యలు




**హైదరాబాద్ :**రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్న ఎమ్మెల్సీ కవిత .. మరింత దూకుడు పెంచారు. ఈ సందర్భంగా సింగరేణి సంస్థలో అవినీతి పెరిగిపోతోందని ఆమె తీవ్ర వ్యాఖ్యలు చేశారు. అదే సమయంలో అవినీతిని అరికట్టకపోతే సీబీఐకి కంప్లైంట్ చేస్తానని హెచ్చరించారు. ఇక సింగరేణి అవినీతిలో కాంగ్రెస్ నేతలకు కూడా ముడుపులు అందుతున్నాయని తీవ్ర ఆరోపణలు గుప్పించారు. ఇక రానున్న సింగరేణి ఎన్నికల్లో హిందూ మజ్దూర్ సభ గెలుస్తుందని కవిత తేల్చి చెప్పారు. ఇటీవల హిందూ మజ్దూర్ సభ (హెచ్ఎంఎస్) గౌరవ అధ్యక్షురాలిగా ఎన్నికైన ఎమ్మెల్సీ కవితను హెచ్ఎంఎస్ శ్రేణులు ఘనంగా సత్కరించారు.హైదరాబాద్ బంజారాహిల్స్ లోని తెలంగాణ జాగృతి కార్యాలయంలో హెచ్ఎంఎస్-సింగరేణి జాగృతి నేతృత్వంలో సంయుక్త సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడిన కవిత.. సింగరేణిలో అవినీతిపై సీబీఐకి ఫిర్యాదు చేస్తామని చెప్పారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత సింగరేణిలో అవినీతి విపరీతంగా పెరిగిపోయిందని కవిత ఆరోపించారు. రాబోయే సింగరేణి ఎన్నికల్లో హిందూ మజ్దూర్ సభ జెండా ఎగురుతుందని ఆమె తేల్చి చెప్పారు. ఈ క్రమంలోనే సింగరేణిలో పెరుగుతున్న అవినీతిని రాష్ట్ర ప్రభుత్వం కట్టడి చేయకుంటే సింగరేణి భవన్‌ను ముట్టడిస్తామని తీవ్ర హెచ్చరికలు చేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీపై ఎమ్మెల్సీ కవిత తీవ్ర వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ అంటేనే కరప్షన్ పార్టీ అని సంచలన ఆరోపణలు చేశారు. సింగరేణిలోని ప్రతీ కాంట్రాక్ట్‌లో 25 శాతం అవినీతి జరుగుతోందని.. దానిలో 10 శాతం వాటా కాంగ్రెస్ పెద్ద నేతలకు అందుతోందని కవిత ఆరోపించారు. సింగరేణిలో జరుగుతున్న అవినీతిని ఎట్టిపరిస్థితుల్లో అంగీకరించేది లేదని తేల్చి చెప్పారు. ఈ అవినీతిపై చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా సీఎం, డిప్యూటీ సీఎంలను కవిత డిమాండ్ చేశారు. ఒకవేళ రాష్ట్ర ప్రభుత్వం ఈ అవినీతిపై స్పందించకుంటే తామే సీబీఐకి, కేంద్ర దర్యాప్తు సంస్థలకు ఫిర్యాదు చేస్తామని కవిత స్పష్టం చేశారు. హెచ్ఎంఎస్ గౌరవాధ్యక్షురాలిగా తనను ఎన్నుకుని.. తనకు ఇచ్చిన గౌరవాన్ని కాపాడుకుంటూ కార్మికుల మంచి కోసం పనిచేస్తానని కవిత హామీ ఇచ్చారు. తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం (టీబీజీకేఎస్).. గత ఎన్నికల్లో పోటీ చేయలేదని.. వాళ్లు వాపును చూసి బలుపు అనుకుంటున్నారని సంచలన వ్యాఖ్యలు చేశారు. నిజానికి సింగరేణి ఎన్నికల్లో టీబీజీకేఎస్‌కు గెలిచే సత్తా లేదని.. అప్పుడు ఉన్న రాజకీయ నేపథ్యం కారణంగా అలాంటి పరిస్థితి వచ్చిందని పేర్కొన్నారు. సింగరేణిలో ఇప్పుడు ఉన్న ఎర్రజెండా కాకుండా మరో జెండా ఎగరబోతోందని తెలిపారు. హెచ్ఎంఎస్, తెలంగాణ జాగృతి సంస్థలు మొత్తం 40 వేల మంది సింగరేణి కార్మికుల కోసం పనిచేస్తాయని కవిత తేల్చి చెప్పారు. సింగరేణి కార్మికులకు తాము అండగా ఉంటామని ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత భరోసా ఇచ్చారు.

# ఇందిరమ్మ ఇండ్లపేరిట యధేచ్ఛగా ఇసుక దోపిడీ



**నెన్నెల :** ఇందిరమ్మ ఇండ్ల పేరిట నెన్నెల మండలంలో ఇసుక దోపిడీ యధేచ్ఛగా కొనసాగుతుంది. స్థానిక ఇండ్లకు ఇసుక పర్మిషన్ ఇవ్వని అధికారులు పక్కా మండలాలకు ఇసుక తీసుకుపోయేందుకు మాత్రం అనుమతులు ఇచ్చారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. మండల కేంద్రంలో దాదాపు 40 ఇండ్లకు ఇసుక లేక నిర్మాణాలు నిలిచి పోయాయి.స్థానిక వాగు నుంచి స్థానికులు ఇసుక తీసుకునేందుకు రెవెన్యూ అధికారులు ఇచ్చిన టోకెన్లతో ట్రాక్టర్లను తీసుకొని వెళితే అనుమతులు లేవంటు 5 ట్రాక్టర్లపై కేసులు నమోదు చేశారని వాపోయారు. స్థానికంగా కర్జీ ఇసుక రిచ్ ఉన్నప్పటికీ అధికారులు మాత్రం మైలారం వాగు పేరిట అనుమతులను బెల్లంపల్లి మండలం ట్రాక్టర్లకు ఇవ్వడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నిస్తున్నారు.ఇందిరమ్మ ఇండ్ల పేరిట తరలిస్తున్న ఇసుక ఎక్కడికి పోతుందో తెలియని పరిస్థితి ఉందని ఆరోపించారు. గువ ప్రాంతాల్లో భారీ వర్షం కురవడంతో మానేరు వాగు ఒక్కసారిగా ఉగ్రరూపం దాల్చింది. వాగు మధ్యలో ఇసుక నింపుకుంటున్న ట్రాక్టర్లు ఎటూ వెళ్లలేని స్థితిలో నిలిచిపోయాయి. అయితే ఇసుక నింపుకున్న 5 ట్రాక్టర్లు వాగు దాటేందుకు ప్రయత్నిస్తున్న క్రమంలో వరద ఉధృతి భారీగా పెరిగింది. దీంతో 5 ఎటు వెళ్లలేని స్థితిలో మునిగి పోయాయి. ట్రాలీలు బోల్తా పడటంతో డ్రైవర్లు ట్రాక్టర్ పైకి ఎక్కి ఆహాకారాలు చేశారు. స్థానికులు, పోలీసుల అప్రమత్తతతో ప్రాణనష్టం తప్పింది. తాళ్ల సహాయంతో డ్రైవర్లను సురక్షితంగా ఒడ్డుకు చేర్చారు. ట్రాక్టర్లను బయటికి తీసుకొచ్చేందుకు సహాయక చర్యలు చేపట్టారు.ఇసుక తరలింపుపై నిఘా లేక పోవడం తో ట్రాక్టర్ యాజమానులు ఇష్టరాజ్యాంగ బయట మార్కెట్ లో రూ. 5 వేల నుంచి రూ. 6 వేల వరకు విక్రయిస్తు కోట్లు దోచుకుతింటున్నారని సమాచారం. ఒక్క ఇంటికి 8 నుంచి 10 ట్రిప్పులు ఇసుకకు అనుమతులు ఇస్తున్నా, అన్ని ట్రిప్పులు యాజమానికి చేరడం లేదని సర్వత్రా ఆరోపణలు వినబడుతున్నాయి.


# మీడియాపై కేసులు పెడుతారా జర్నలిస్టులను భయపెడుతారా



**హైదరాబాద్ :** రైతుల యూరియా కష్టాలను చూపిస్తే మీడియాపై కేసులు పెడతారా..? అణిచివేతలు, ఆంక్షలతో జర్నలిస్టులను భయపెడుతారా..? అని కాంగ్రెస్ సర్కార్‌ను మాజీ మంత్రి హరీశ్‌రావు నిలదీశారు. రైతులు పడుతున్న యూరియా కష్టాలను ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చేందుకు ప్రయత్నించిన టీ న్యూస్ ఖమ్మం రిపోర్టర్ సాంబశివరావుపై పోలీసులు అక్రమ కేసులు బనాయించడం దుర్మార్గం అని మండిపడ్డారు.రైతుల సమస్యలను తెలుసుకునేందుకు వెళ్లిన జర్నలిస్టుపై పోలీసులు ఉల్టా కేసులు పెట్టడం రాష్ట్ర ప్రభుత్వ నిరంకుశ పాలనకు నిదర్శనం. గడిచిన 2 నెలలుగా రైతులు యూరియా కోసం అష్టకష్టాలు పడుతుంటే పట్టించుకోని ప్రభుత్వం.. ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని ఎత్తి చూపుతున్న మీడియా ప్రతినిధులపై కేసులు పెట్టడం శోచనీయం. శాంతిభద్రతల నిర్వహణను పక్కన పెట్టి ప్రజల గొంతు నొక్కేందుకు పోలీసులను వాడడం అప్రజాస్వామికం. జర్నలిస్ట్ సాంబశివరావుపై పెట్టిన కేసులను తక్షణం ఉపసంహరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని, డీజీపీని డిమాండ్ చేస్తున్నాం అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

మల్కాజిగిరి
Volume : 1
Issue No : 98
Saturday,september,13,2025
శనివారం,
సెప్టెంబర్ 13, 2025
నమస్తే భారత్
తెలుగు దినపత్రిక
NAMASTHE BHARAT TELUGU DAILY


# బంగ్లా బోణీ హాంకాంగ్‌పై ఘన విజయం




ఆసియా కప్ టోర్నీఅబుదాబి: ప్రతిష్టాత్మక ఆసియాకప్‌లో బంగ్లాదేశ్ బోణీ కొట్టింది. గురువారం జరిగిన గ్రూపు–బీ పోరులో బంగ్లా 7 వికెట్ల తేడాతో హాంకాంగ్‌పై ఘన విజయం సాధించింది. టాస్ గెలిచిన బంగ్లా.. హాంకాంగ్‌ను బ్యాటింగ్‌కు ఆహ్వానించింది. బంగ్లా బౌలింగ్‌ను దీటుగా ఎదుర్కొంటూ హాంకాంగ్ నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 143 పరుగులు చేసింది. నిజాకత్‌ఖాన్(42), జీషన్ అలీ (30) రాణించారు. తంజీమ్ హసన్ (2/21), రిషాద్ (2/31), తస్కిన్ (2/38) రెండేసి వికెట్లు తీశారు. ఆ తర్వాత లక్ష్యఛేదనకు దిగిన బంగ్లా 17.4 ఓవర్లలో మూడు వికెట్లు కోల్పోయి 144 పరుగులు చేసింది. కెప్టెన్ లిటన్‌దాస్ (59), తౌహిద్ హృదయ్ (35 నాటౌట్) విజయంలో కీలకమయ్యారు.ఆడుతూ పాడుతూ:హాంకాంగ్ నిర్దేశించిన 144 పరుగుల లక్ష్యాన్ని బంగ్లా ఆడుతూ పాడుతూ ఛేదించింది. జట్టు 24 పరుగులకే శుక్లా బౌలింగ్‌లో ఓపెనర్ పర్వేజ్ హుస్సేన్(19) వికెట్ కోల్పోయిన బంగ్లా వెనుకకు తగ్గలేదు. అనుభవం లేని హాంకాంగ్ బౌలింగ్‌ను అలవోకగా ఎదుర్కొంటూ పరుగులు సాధించారు. భారీ షాట్ ఆడే క్రమంలో ఇక్బాల్ వేసిన ఆరో ఓవర్‌లో తంజిద్‌హసన్(14). .నిజాకత్‌కు క్యాచ్ ఇచ్చి రెండో వికెట్‌గా వెనుదిరిగాడు. దీంతో పవర్‌ప్లే ముగిసే సరికి బంగ్లా రెండు వికెట్ల నష్టానికి 51 పరుగులు చేసింది.ఈ క్రమంలో తౌహిద్‌తో కలిసి కెప్టెన్ లిటన్ దాస్ ఇన్నింగ్స్‌ను గాడిలో పడేశాడు. క్రీజులో కుదురుకునేందుకు ఒకింత సమయం తీసుకున్న దాస్..ఆ తర్వాత హాంకాంగ్ బౌలర్లను లక్ష్యంగా చేసుకున్నాడు. ఇన్నింగ్స్ 14వ ఓవర్‌లో వరుసగా రెండు బౌండరీలతో దాస్ టచ్‌లోకి వచ్చాడు. ఈ క్రమంలో ముర్తజా 16వ ఓవర్‌లో భారీ సిక్స్‌తో 33 బంతుల్లో దాస్ అర్ధసెంచరీ మార్క్ అందుకున్నాడు. విజయానికి రెండు పరుగుల దూరంలో దాస్..ఇక్బాల్ బౌలింగ్‌లో ఔట్ కావడంతో మూడో వికెట్‌కు 95 పరుగుల భాగస్వామ్యానికి బ్రేక్ పడింది.సంక్షిప్త స్కోర్లుహాంకాంగ్: 20 ఓవర్లలో 143/7( నిజాకత్ ఖాన్ 42, జీషన్ అలీ30, తంజిమ్ 2/21, రిషాద్ 2/31),బంగ్లాదేశ్: 17.4 ఓవర్లలో 144/3 (దాస్ 59, తౌహిద్ 35 నాటౌట్, ఇక్బాల్ 2/14, శుక్లా 1/32).

# ఎల్ఐసీకి కష్టకాలం 70 శాతం వరకు కోల్పోయిన పెట్టుబడులు

బీమా దిగ్గజం ఎల్ఐసీ కష్టకాలాన్ని ఎదుర్కొంటున్నది. గడిచిన ఏడాదికాలంలో కంపెనీ షేర్లు 15 శాతం వరకు తగ్గగా, అలాగే సంస్థ పెట్టుబడులు పెట్టినదాంట్లో 70 శాతం సంస్థల షేర్లు 70 శాతం వరకు నష్టపోయాయి. తాజాగా ట్రెండ్లీనే విడుదల చేసిన డాటాలో ఈ విషయాన్ని స్పష్టంచేసింది. గతేడాది సెప్టెంబర్‌లో 52 వారాల గరిష్ఠ స్థాయికి చేరుకున్నదాంతో పోలిస్తే ప్రస్తుతం కంపెనీ షేరు 20 శాతం నష్టపోయింది. అలాగే ఈ ఏడాది మార్చిలో 52 వారాల కనిష్ఠ స్థాయి రూ.715.30కి పడిపోయిన విలువ ప్రస్తుతం ఈ భారీ నష్టాల నుంచి కోలుకున్నది. గడిచిన 200 రోజుల సరాసరి షేరు ధర రూ.865 స్థాయిలో ఉన్నది. జూన్‌తో ముగిసిన త్రైమాసికంలో కంపెనీ రూ.2,25,451 కోట్ల ఆదాయంపై రూ.10,957 కోట్ల నికర లాభాన్ని గడించింది.కంపెనీ షేరు ధర రూ.850 నుంచి రూ.920 మధ్యలోనే స్వల్పకాలం పాటు కొనసాగనున్నదని, భవిష్యత్తులో రూ.1,000 మార్క్‌కు చేరుకునే అవకాశం ఉన్నదని దలాల్‌స్ట్రీట్ వర్గాలు అంచనావేస్తున్నాయి. గడిచిన ఏడాదికాలంలో కంపెనీ పెట్టుబడులు పెట్టిన 186 సంస్థల షేర్లు 70 శాతం వరకు నష్టపోయాయి. వీటిలో 150 సూచీలు రెండంకెల స్థాయిలో పతనాన్ని మూటగట్టుకున్నాయి. వీటిలో వీఎల్ ఈ–గవర్నెన్స్ అండ్ ఐటీ సొల్యుషన్స్, ఫ్లెక్సిటఫ్ వెంచర్స్ ఇంటర్నేషనల్, ఈజీ ట్రిప్ ప్లానర్స్, జైప్రకాశ్ అసోసియేట్, వాక్రెంజ్, సిమెన్స్, జై కార్ప్ షేర్లు 50 శాతానికి పైగా నష్టపోయాయి. 13 షేర్లు 40 శాతం నుంచి 50 శాతం వరకు పతనం చెందాయి. వీటిలో పంజాబ్ అండ్ సింద్ బ్యాంక్, అదానీ గ్రీన్ ఎనర్జీ, ఇండస్‌ఇండ్ బ్యాంకులు ఉన్నాయి.25 వేల పాయింట్ల పైకి నిఫ్టీదేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా లాభాల బాటపడుతున్నాయి. అమెరికా ఫెడరల్ రిజర్వు మదుపరుల్లో ఉత్సాహన్ని నింపింది. ఫలితంగా 30 షేర్ల ఇండెక్స్ సూచీ సెన్సెక్స్ వరుసగా నాలుగో రోజూ లాభాల్లో ముగిసింది. ఇంట్రాడేలో 200 పాయింట్లకు పెరిగిన సూచీ చివరకు మార్కెట్ ముగిసే సమయానికి 123.58 పాయింట్లు అందుకొని 81,548.73 వద్ద నిలిచింది. దీంతోపాటు నిఫ్టీ మూడు వారాల గరిష్ఠ స్థాయి 25 వేల కీలక మైలురాయిని అధిగమించింది.చివరకు 32.40 పాయింట్లు అందుకొని 25,005.50 వద్ద స్థిరపడింది. గత నాలుగు రోజుల్లో సెన్సెక్స్ 837.97 పాయింట్లు, గత ఏడు రోజుల్లో నిఫ్టీ 290.45 పాయింట్లు ఎగబాకినట్టు అయ్యాయి. ఎన్‌టీపీసీ, యాక్సిస్ బ్యాంక్, పవర్‌గ్రిడ్, భారతీ ఎయిర్‌టెల్, ఎటర్నల్, సన్‌ఫార్మా షేర్లు లాభాల్లో ముగిశాయి. కానీ, ఇన్ఫోసిస్, టైటాన్, అల్ట్రాటెక్ సిమెంట్, హెచ్‌యూఎల్ షేర్లు నష్టాల్లోకి జారుకున్నాయి.

# బీసీసీఐ అధ్యక్షుడిగా సచిన్



ముంబై: భారత క్రికెట్ దేవుడు సచిన్ టెండూల్కర్ బీసీసీఐ అధ్యక్ష పీఠాన్ని అధిరోహించనున్నాడా? వయో పరిమితి నిబంధనల కారణంగా బోర్డు అధ్యక్షుడు రోజర్ బిన్నీ (70) ఆ పదవి నుంచి వైదొలగగా రాజీవ్ శుక్లా ప్రస్తుతం ఆ బాధ్యతలను నిర్వర్తిస్తున్నారు. ఈనెల 28న ముంబైలో జరగాల్సి ఉన్న బీసీసీఐ ఏజీఎంలో అధ్యక్షుడితో పాటు పలు కీలక పదవులకు ఎన్నికలు జరుగనున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో బీసీసీఐ అధ్యక్షుడిగా మాస్టర్ బ్లాస్టర్‌ను ఎన్నుకోనున్నట్టు జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి.అయితే టెండూల్కర్ టీమ్ మాత్రం ఈ వార్తలను ఖండించింది. ఈ మేరకు సచిన్ టీమ్ స్పందిస్తూ.. 'బీసీసీఐ ప్రెసిడెంట్‌గా సచిన్ పోటీ చేస్తున్నాడని, ఆ పోస్టుకు నామినేట్ అయ్యాడని వస్తున్న పుకార్లు మా దృష్టికి వచ్చాయి. ప్రస్తుతానికి సచిన్ అలాంటి నిర్ణయమేదీ తీసుకోలేదు' అని తెలిపింది. పుకార్లేనని స్పష్టం చేసింది.

# లోన్ కట్టకుంటే ఫోన్ లాక్



కిస్తీ కట్టకపోతే ఫోన్ ఇక వాడలేరు
ఫోన్ లాకింగ్‌పై రుణదాతలకు అనుమతినిచ్చే యోచనలో ఆర్బీఐరుణదాతలకు అనుమతిచ్చే యోచనలో ఆర్బీఐన్యూఢిల్లీ, సెప్టెంబర్ 11: క్రెడిట్‌పై మొబైల్ ఫోన్లు కొన్నాక ఆ రుణాన్ని తీర్చకుండా దాటవేస్తున్నారా? అయితే ఆ ఫోన్లు పనికిరాకుండాపోయే అవకాశాలున్నాయి జాగ్రత్త. లోన్ ద్వారా మొబైల్స్ కొని, ఆ లోన్ ఎగవేతలకు పాల్పడుతున్నవారికి చెక్ పెట్టేందుకు ఆర్బీఐ ఓ ఆలోచన చేస్తున్నది మరి. ఇందులో భాగంగానే మొబైల్ ఫోన్ కొనడానికి తీసుకున్న రుణం చెల్లించకపోతే ఆ రుణం ఇచ్చిన సంస్థలకు సదరు ఫోన్లను లాక్ చేసే అధికారం ఇవ్వాలని చూస్తున్నది. లోన్ కిస్తీలు కట్టకపోతే ఏ ఫోన్ కోసమైతే అప్పు ఇచ్చారో దాన్ని వినియోగించకుండా చేసేస్తారన్నమాట. మొండి బకాయిలకు అడ్డుకట్ట వేసేందుకే ఈ ప్లాన్ అని బ్యాంకింగ్ వర్గాలు చెప్తున్నాయి.ఫోన్ లాక్ ఇలా.లోన్ ద్వారా మొబైల్ ఫోన్ కొంటున్నప్పుడే ఆ రుణం ఇచ్చే సంస్థలు సదరు ఫోన్లలో ఓ యాప్‌ను ఇన్‌స్టాల్ చేస్తాయి. మీరు రుణ వాయిదాలు సక్రమంగా చెల్లిస్తే ఏ సమస్యా లేదు. కానీ ఈఎంఐలను చెల్లించకపోతే మాత్రం ఆ యాప్ ద్వారా మీ రుణదాతలు ఫోన్‌ను లాక్ చేసేస్తారు. దీంతో దాన్ని ఇక మీరు వాడుకోలేరు. ఈ మేరకు ఫోన్–లాకింగ్ మెకానిజంపై మార్గదర్శకాలు రానున్నాయి. రుణదాతలతో సంప్రదించి ఆర్బీఐ ఓ తుది నిర్ణయానికి వస్తుందని సమాచారం. నిజానికి గత ఏడాదే ఈ ఆలోచన వచ్చిందని, దీంతో త్వరలోనే ఇది అమల్లోకి రావచ్చని కూడా అంటున్నారు. ఇదే జరిగితే బజాజ్ ఫైనాన్స్, డీఎంఐ ఫైనాన్స్, చోళమండలం ఫైనాన్స్ వంటి సంస్థలకు ప్రయోజనం చేకూరవచ్చన్న అంచనాలు ఇండస్ట్రీ నుంచి వినిపిస్తున్నాయి. కన్జ్యూమర్ డ్యూరబుల్ లోన్లలో 85 శాతం వాటా బ్యాంకింగేతర ఆర్థిక సంస్థలదే. అలాగే లోన్ రికవరీలతోపాటు క్రెడిట్ స్కోర్ తక్కువగా ఉన్నవారికీ రుణలభ్యత పెరగవచ్చన్న అభిప్రాయాలూ వ్యక్తమవుతున్నా యి.పెద్ద ఎత్తున మొబైల్ కొనుగోళ్లుప్రస్తుతం దేశ జనాభా 140 కోట్లపైనే. ఇందులో 116 కోట్ల మంది మొబైల్ ఫోన్లు వాడుతున్నట్టు టెలికం రెగ్యులేటర్ ట్రాయ్ చెప్తున్నది. ఇక మొబైల్ ఫోన్లు సహా కన్స్యూమర్ ఎలక్ట్రానిక్స్ అమ్మకాల్లో మూడింటా ఒక వంతు రుణాలపైనే జరుగుతున్నాయని నిరుడు హోమ్ క్రెడిట్ ఫైనాన్స్ చేసిన అధ్యయనం ద్వారా తేలింది. నిత్యం అప్‌డేట్స్, అధునాతన ఫీచర్లతో రకరకాల ఫోన్లు మార్కెట్‌లో సందడి చేస్తుండటంతో క్రెడిట్ ఆధారంగా మొబైల్ ఫోన్ల విక్రయాలైతే ఏటేటా భారీ ఎత్తున పెరుగుతున్నాయని సర్వేలు సైతం వెల్లడిస్తున్నాయి.అయితే డిఫాల్టర్లూ పెరుగుతుండటం ఆందోళన కలిగిస్తున్నది. ఇక లక్ష రూపాయల దిగువన ఉన్న రుణాలకైతే ఎగవేత రిస్క్ ఎక్కువగా ఉంటున్నది. దీంతోనే ఆర్బీఐ పైవిధంగా అడుగులు వేస్తున్నది. ఇదిలావుంటే లాక్ చేసిన ఫోన్లలో ఉన్న వినియోగదారుల విలువైన సమాచారం చోరీ లేదా దుర్వినియోగం కాకుండా తీసుకునే చర్యలపైనా ఆర్బీఐ దృష్టిపెట్టినట్టు తెలుస్తున్నది.

# టీమిండియా క్రికెటర్లు భారతీయులం అని నిరూపించుకునేందుకు ఆరాట పడుతున్నారు




భారత్, పాకిస్థాన్ మ్యాచ్‌కి ముందు పాక్ మాజీ క్రికెటర్ షాహిద్ అఫ్రిదీ వివాదాస్పద వ్యాఖ్యలు చేశాడు. ఆసియా కప్ 2025లో భాగంగా ఈ నెల 14న అంటే ఆదివారం దుబాయ్ వేదికగా భారత్, పాక్ జట్లు తలపడనున్నాయి. ఈ క్రమంలో ఓ టీవీ షోలో పాల్గొన్న అఫ్రిదీ టీమిండియా మాజీ క్రికెటర్ ఇర్ఫాన్ పఠాన్‌పై పరోక్షంగా విమర్శలు గుప్పించాడు. కొంత మంది టీమిండియా క్రికెటర్లు తాము భారతీయులం అని నిరూపించుకునేందుకు ఆరాట పడుతున్నారని అన్నాడు.అలాగే పాకిస్థాన్‌తో భారత్ క్రికెటర్ ఆడేందుకు వేదికలు, టోర్నమెంట్లు అంటూ భారత్ సాకులు చెబుతోందని విమర్శించారు. ఇలా ద్వంద్వ వైఖరి అవలంభించడం సరికాదని అన్నాడు. ఆసియా కప్‌లో పాకిస్థాన్‌తో మ్యాచ్ ఆడొద్దనే డిమాండ్ వ్యక్తం అయినప్పటికీ.. బీసీసీఐ పాక్‌తో మ్యాచ్‌కు ఓకే చెప్పింది. కానీ, అంతకంటే ముందు రిటైర్డ్ ఆటగాళ్లు పాల్గొన్న లెజెండ్స్ టోర్నీలో మాత్రం భారత మాజీ క్రికెటర్లు పాకిస్థాన్‌తో మ్యాచ్ ఆడేందుకు నిరాకరించారు.లీగ్ దశలో ఒక మ్యాచ్‌లో, అలాగే సెమీ ఫైనల్ మ్యాచ?ను పాకిస్థాన్‌తో ఆడాల్సి ఉండగా.. యువరాజ్ సింగ్ కెప్టెన్సీలోని టీమిండియా తమకు దేశం ముఖ్యం అంటూ పాకిస్థాన్‌తో మ్యాచ్‌ను రద్దు చేసుకుంది. దీనిపై ఆ టోర్నీలో పాక్ కెప్టెన్‌గా వ్యవహరించిన అఫ్రిదీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాడు. అప్పుడు ఆడని వాళ్లు, ఇప్పుడు ఆసియా కప్‌లో పాకిస్థాన్‌తో ఎలా ఆడతారంటూ ప్రశ్నించాడు. ఈ ద్వంద్వ వైఖరి సరికాదని, పూర్తిగా పాకిస్థాన్‌తో క్రికెట్ ఆడటమే మానుకోవాలని కూడా అన్నాడు.

# ఇన్ఫీ 18 వేల కోట్ల బైబ్యాక్




దేశీయ ఐటీ దిగ్గజాల్లో ఒకటైన ఇన్ఫోసిస్ మరోసారి భారీ స్థాయి బైబ్యాక్‌ను ప్రకటించింది. రూ.18 వేల కోట్ల విలువైన షేర్ల తిరిగి కొనుగోలు ప్రక్రియకు కంపెనీ బోర్డు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. కంపెనీ చరిత్రలో ఒకేసారి ఇంతటి స్థాయిలో బైబ్యాక్ ప్రకటించడం ఇదే తొలిసారి. రూ.5 ముఖ విలువ కలిగిన 2.41 శాతానికి సమానమైన 10 కోట్ల ఈక్విటీ షేర్లను తిరిగి హస్తగతం చేసుకోనున్నది. ఒక్కో షేరుకు రూ.1,800 చెల్లించనున్నది. గురువారం స్టాక్ మార్కెట్ ముగిసే సమయానికి నమోదైన షేరు ధర కంటే 19 శాతం ఎక్కువకు కొనుగోలు చేయనున్నది. ఈ బైబ్యాక్ ప్రతిపాదనపై కంపెనీ బోర్డు సమావేశమై అనుమతినిచ్చింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికం చివరినాటికి కంపెనీ వద్ద 884 మిలియన్ డాలర్ల(రూ.7,805 కోట్లు) నగదు నిల్వలు ఉన్నాయి. ఈ మొత్తాన్ని బైబ్యాక్ కోసం వినియోగించబోతున్నది. స్టాక్ మార్కెట్ ముగిసే సమయానికి కంపెనీ షేరు ధర 1.51 శాతం నష్టపోయి రూ.1,509.50 వద్ద నిలిచింది. 2017లో సంస్థ తొలిసారిగా బైబ్యాక్‌ను ప్రకటించింది. మళ్లీ ఎనిమిదేండ్ల తర్వాత షేర్లను తిరిగి కొనుగోలు చేయబోతున్నది. అప్పట్లో 4.92 శాతానికి సమానమైన 11.3 కోట్ల షేర్లను తిరిగి కొనుగోలు చేసిన విషయం తెలిసిందే. ఒక్కో షేరుకు రూ.1,150 చెల్లించి రూ.13 వేల కోట్ల నిధులను వెచ్చించింది.

# అందరూ మహిళలే ఐసీసీ చరిత్రాత్మక నిర్ణయం



దుబాయ్: ఈ నెల 30 నుంచి భారత్, శ్రీలంక సంయుక్తంగా ఆతిథ్యమివ్వనున్న మహిళల వన్డే ప్రపంచకప్‌లో అంపైరింగ్ బాధ్యతలను పూర్తిగా మహిళలే నిర్వర్తించనున్నారు. వన్డే ప్రపంచకప్ టోర్నీ చరిత్రలో మునుపెన్నడూ లేని విధంగా రాబోయే ఎడిషన్‌లో ఫీల్డ్ అంపైర్లు, మ్యాచ్ రిఫరీలు అంతా మహిళలే ఉండనున్నారు. ఈ మేరకు ఐసీసీ గురువారం ఒక ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించింది.ఈ సందర్భంగా ఐసీసీ చైర్మన్ జై షా స్పందిస్తూ.. 'మహిళల క్రికెట్ ప్రయాణంలో ఇది ఒక మైలురాయి మాత్రమే కాదు.. క్రికెట్‌లో స్త్రీ, పురుషుల సమానత్వానికి ఐసీసీ నిబద్ధతకు నిదర్శనం' అని పేర్కొన్నారు. గతంలో కామన్వెల్త్ క్రీడలు (2022), 2024 ఉమెన్స్ టీ20 వరల్డ్ కప్‌లో పూర్తిస్థాయి మహిళా అంపైరింగ్ ప్యానెల్‌తో టోర్నీలను నిర్వహించినా వన్డే ప్రపంచకప్‌లో ఇలా చేయనుండటం ఇదే మొదటిసారి కావడం విశేషం.

# పసిడి రుణాలు రికార్డు స్థాయికి



న్యూఢిల్లీ: బంగారం విలువ వేగంగా ఎగబాకుతోంది. గడిచిన ఏడాది కాలంలో 10 గ్రాముల పసిడి రేటు 53 శాతం పెరిగింది. దాంతో బంగారం తాకట్టు పెట్టి తీసుకునే రుణాలూ అంతకంటే వేగంగా పెరుగుతున్నాయి. ఆగస్టు నెలలో బ్యాంకుల గోల్డ్ లోన్ పోర్ట్‌ఫోలియో సరికొత్త జీవితకాల గరిష్ఠ స్థాయి రూ.2.94 లక్షల కోట్లకు చేరుకుంది. 2024 ఏప్రిల్‌లో ఇది కేవలం రూ.1.02 లక్షల కోట్లే. ఈ రుణాలు ఆల్‌టైం రికార్డు స్థాయికి పెరగడం వరుసగా ఇది 15వ నెల. అంతేకాదు, ఈ మార్చి నుంచి ప్రతినెలా ఈ రుణాల్లో వార్షిక ప్రాతిపదికన 100 శాతానికి పైగా వృద్ధి నమోదైంది. బంగారం ధరలు పెరుగుతున్నంత కాలం గోల్డ్ లోన్స్‌లోనూ అప్‌ట్రెండ్ కొనసాగనుందని దేశీయ రేటింగ్ ఏజెన్సీ ఇక్రా సీనియర్ వైస్ ప్రెసిడెంట్ కార్తీక్ శ్రీనివాసన్ అన్నారు.ఇవీ కారణాలు: బంగారం తాకట్టుపై గతంలో కంటే అధికం రుణం లభిస్తుండటం, బ్యాంకులు తనఖా రహిత వ్యక్తిగత రుణాల మంజూరులో ఆచితూచి వ్యవహరిస్తుండటం ఇందుకు ప్రధానం కారణం. వ్యక్తిగత రుణంతో పోలిస్తే గోల్డ్ లోన్స్‌పై వడ్డీ కూడా తక్కువగా ఉండటమూ మరో కారణం. వ్యక్తిగత రుణం లభించే అవకాశం లేనివారికి బంగారం తనఖా రుణాలు మంచి ప్రత్యామ్నాయంగా మారాయని ఇండస్ట్రీ వర్గాలంటున్నాయి

# హెచ్‌సీఏ అకౌంట్ నిర్వహణకు అనుమతి

హైదరాబాద్: హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ) సొంత నిబంధనల ప్రకారం అకౌంట్ నిర్వహించేందుకు అనుమతించాలని బ్యాంకుకు హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. పాలక మండలి గుర్తించి ఇద్దరు అధీకృత అధికారుల వివరాలను తీసుకుని అసోసియేషన్ ఖాతా నిర్వహణకు అనుమతి ఇవ్వాలని బ్యాంకుకు ఆదేశించింది. హెచ్‌సీ ఏలో అక్రమాలు,అవకతవకలపై క్రిమినల్ కేసునమోదు కావడంతో సీఐడీ ఆదేశాలతో నిలిచిపోవడంతో చెల్లింపులు ఆగిపోయాయని చెప్పారు. దీనిపై ప్రభుత్వ న్యాయవాది స్పందిస్తూ అసోసియేషన్ చుకునే వీలుందన్నారు. వాదనల తర్వాత హైకోర్టు, అసోసియే షన్ పాలకవర్గం గుర్తించిన ఇద్దరి గుర్తింపు వివరాలను తీసుకుని ఖాతా నిర్వహణకు అనుమతించాలని బ్యాంకుకు ఆదేశాలు జారీ చేసింది.

మల్కాజిగిరి

Volume : 1
Issue No : 98

Saturday,september,13,2025

శనివారం,
సెప్టెంబర్ 13, 2025

నమస్తే భారత్ తెలుగు దినపత్రిక
NAMASTHE BHARAT TELUGU DAILY



# రీతూ వర్మ నువ్వు కూడానా ఇంత షాకిచ్చావేంటి

రీతూ వర్మ.. ఈ పేరు తెలియని, పరిచయం లేని తెలుగు ప్రేక్షకులు ఉండరు. బాద్‌షా సినిమాలో కాజల్ స్నేహితురాలిగా కనిపించినా, ఆ తర్వాత నాని హీరోగా వచ్చిన ఎవడే సుబ్రహ్మణ్యం సినిమాలో సెకండ్ లీడ్ క్యారెక్టర్‌లో కనిపించి ఆలరించింది.చివరికి ప్రేమ ఇష్క్ కాదల్ సినిమాతో హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చి టాలీవుడ్‌లో పోటీకి దిగింది. విజయ్ దేవరకొండ హీరోగా ఎంట్రీ ఇచ్చిన పెళ్లి చూపులు సినిమాతో మంచి గుర్తింపు తెచ్చుకున్నప్పటికీ, ఆశించినంతగా అవకాశాలు మాత్రం తలుపులు తట్టలేదు.ఈ క్రమంలో తమిళంలో దుల్కర్ సల్మాన్, విశాల్ వంటి స్టార్లతో కూడా సినిమాలు చేసినా ఎక్కడా టాప్‌కు చేరుకోలేకపోయింది. ఇండస్ట్రీకి వచ్చి పుష్కరాలు దాటినా, నటించిన సినిమాలు కూడా డజన్ దాటలేదు. చేసిన అన్ని పాత్రల్లో పక్కింటి అమ్మాయి లాగా, నిండైన చీరకట్టులో కనిపించి ఫ్యామిలీ ఆడియన్స్‌కు దగ్గరైంది. దీంతో సినిమాల సంఖ్యలో వెనుకబడింది. ఏడాదికి ఒకటి తప్పితే ఎక్కువ సినిమాలు చేయలేకపోయింది.గత సంవత్సరం స్వాగ్, ఈ సంవత్సరం సందీప్ కిషన్ మజాకా సినిమాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చి మాయమైంది. ప్రస్తుతం చేతిలో సినిమాలు లేక అవకాశాల కోసం ఎదురు చూస్తోంది.ఈ నేపథ్యంలో కాలం గడిచేకొద్దీ అనేక మంది ముద్దుగుమ్మలు ‘రయ్’మంటూ ఎంట్రీ ఇవ్వడం, దేనికైనాసై అంటుండటం వల్ల పోటీ పెరిగి అవకాశాలు తగ్గిపోయాయి. ఇక చేసేదేమీ లేక రీతూ కూడా గ్లామర్ బాట పట్టక తప్పలేదు.నిన్నమొన్నటి వరకు పక్కింటి అమ్మాయి, గర్ల్ నెక్స్ట్ డోర్‌లాగా కనిపించిన ఈ హైదరాబాద్ అమ్మాయి, ఉన్నపలంగా ఒక్కసారిగా తాను ఇప్పటివరకు కనిపించని విధంగా గ్లామర్ గేట్లు తెరిచి చేసిన ఫోటోషూట్ చూసిన ఆడియన్స్‌కు సడన్ షాక్ ఇచ్చింది. ఆ ఫోటోలు చూసిన వారంతా “ఏంటీ మనం చూస్తున్నది రీతూ వర్మనేనా? ఇలా మారిపోయిందేంటి?” అని ఖంగు తింటున్నారు. ఇప్పటికైనా అవకాశాలు రావాలని నెటిజన్లు కోరుకుంటున్నారు.



# సొంతింటిని స్కూల్‌గా మార్చిన రాఘవ లారెన్స్


తనదైన మార్కు సినిమాలతో తమిళ, తెలుగు రాష్ట్రాల్లో మంచి పేరు, గుర్తింపు సంపాదించుకున్న నటుడు రాఘవ లారెన్స్ . సినిమాలో హీరోగా వీరోచితమైన పాత్రలకు తలదన్నేలా నిజ జీవితంలోనూ నిత్యం ప్రజాసేవలో ముందుండుతూ, అవసరమైన వారికి చేదోడు వాదోడుగా ఉంటున్నారు. అనాథలకు ఆశ్రయం, నిరుపేదలకు ఉన్నత విద్యకు తోడ్పాటు, దివ్యాంగులకు సహాయం, రైతులకు ట్రాక్టర్లు ఇలా అనేక మందికి కావలసిన విధంగా సహాయం చేస్తూ “సేవే పరమావధి” అని ప్రపంచానికి చాటి చెబుతున్నారు. ఇతరులకు ఆదర్శంగా నిలుస్తూ నిజమైన హీరోగా గుర్తింపు పొందుతున్నారు. ఇటీవలే రెండు కాళ్లు సరిగ్గా లేని యువతికి కృతిమ కాళ్లు అమర్చించి, స్కూటీ అందించి, ఓ ఇల్లు కూడా నిర్మించి వార్తల్లో నిలిచారు. ఈ సందర్భంగా తాజాగా మరో సేవా కార్యక్రమంతో ఔరా అనిపించారు. ఇందుకు సంబంధించిన విషయాన్ని ఆయన స్వయంగా వివరిస్తూ ఓ వీడియోను విడుదల చేశారు.ఈ వీడియోలో ఆయన మాట్లాడుతూ %-% “ప్రస్తుతం నేను నటిస్తున్న కాంచన 4 సినిమా షూటింగ్ వేగంగా సాగుతోంది. అన్ని చోట్ల నుంచి మంచి స్పందన వస్తోంది. అయితే అన్నింటికంటే ముఖ్యంగా నేను చాలాకాలంగా చేయాలనుకుంటున్న ఒక సామాజిక కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నాను” అని తెలిపారు.తన కెరీర్ ప్రారంభం నుంచి డ్యాన్సర్‌గా కష్టపడి సంపాదించిన డబ్బుతో కొనుగోలు చేసిన తన తొలి ఇంటిని ఇప్పుడు కాంచన 4 కోసం వచ్చిన అడ్వాన్స్‌తో ఉచిత విద్యాలయంగా మార్చాలని నిర్ణయించుకున్నట్లు చెప్పారు. “ఈ ఇంటితో నాకు ఎన్నో జ్ఞాపకాలు ఉన్నాయి. మొదట దీనిని అనాథ పిల్లల కోసం మార్చాను. ఇప్పుడు



నా కుటుంబం వేరే చోట నివసిస్తున్నప్పటికీ, నా పిల్లలు పెద్దవారై ఉద్యోగాల్లో స్థిరపడిన తర్వాత ఈ ఇంటిని మళ్లీ సామాజిక సేవకు అంకితం చేయాలని నిర్ణయించుకున్నాను” అని భావోద్వేగంగా తెలిపారు.ఇంకా ఆయన మాట్లాడుతూ “ఈ విద్యాలయంలో మొదటి గురువుగా పని చేయబోయేది కూడా అదే ఇంటిలో పెరిగిన చిన్నారి. ఇది నాకు ఎంతో గర్వంగా ఉంది. నా జీవితాన్ని తీర్చిదిద్దిన చోటే, తదుపరి తరానికి విద్యను అందించే అవకాశం దక్కడం నా అదృష్టంగా భావిస్తున్నాను. మీ అందరి ఆశీస్సులు కావాలని కోరుకుంటున్నాను” అన్నారు. ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియాలో బాగా వైరల్ అవుతోంది. లారెన్స్ చేపట్టిన సేవా కార్యక్రమానికి పలువురు ప్రశంసలు కురిపిస్తున్నారు.

# తస్సాదియ్యా 43 ఏళ్ల వయసులో తగ్గని క్రేజ్.

భారతీయ సినిమాల్లో అత్యంత క్రేజ్ హీరోయిన్ శ్రియ శరణ్. తెలుగు, తమిళం, హిందీ భాషలలో ఎన్నో సూపర్ హిట్ చిత్రాల్లో నటించి మెప్పించింది. ఆమె పాన్-ఇండియా సినిమా అంతటా అభిమానులను సంపాదించుకుంది. 1982లో జన్మించిన శ్రియ శరణ్ 2001లో తెలుగు చిత్రం ఇష్టంతో తన నటనా రంగ ప్రవేశం చేసింది. సంతోషం, శివాజీ: ది బాస్, నేనున్నాను వంటి హిట్ చిత్రాల్లో నటించి మెప్పించింది. తెలుగు, తమిళం, హిందీ, కన్నడ భాషలలో అనేక చిత్రాల్లో నటించింది. నటనతో పాటు, శ్రియ శిక్షణ పొందిన కథక్ నృత్యకారిణి. ప్రపంచవ్యాప్తంగా అనేక ప్రతిష్టాత్మక వేదికలలో ప్రదర్శనలు ఇచ్చింది. 2024 నాటికి, శ్రియ శరణ్ దక్షిణ భారత చలనచిత్ర పరిశ్రమలో అత్యధిక పారితోషికం తీసుకునే నటీమణులలో ఒకరిగా మారింది. ఆమె ఒక్కో చిత్రానికి రూ. 3-4 కోట్ల మధ్య తీసుకుంటుందని సమాచారం. ఆమె బ్రాండ్ ఎండార్స్‌మెంట్‌లు ద్వారా సంపాదిస్తుంది. నివేదికల ప్రకారం ఆమెకు రూ. 80 కోట్లు ఆస్తులు ఉన్నాయట.శ్రియ తన భర్త, రష్యన్ టెన్నిస్ క్రీడాకారుడు, వ్యవస్థాపకుడు ఆండ్రీ కోస్చీవ్, కుమార్తె రాధతో కలిసి ముంబైలో ఉంటుంది. శ్రియ శరణ్ గ్యారేజీలో అత్యంత విలాసవంతమైన కార్లు ఉన్నాయి, వాటిలో రూ. 65 లక్షల విలువైన ఆడి %ూ%6, రూ. 1 కోటి విలువైన మెర్సిడెస్-బెంజ్ రూ. 12 లక్షల విలువైన ఫోర్డ్ ఎకో స్పోర్ట్, రూ. 1.7 కోట్ల విలువైన 7 సిరీస్ ఉన్నాయి. మిరాయ్ చిత్రంలో కీలక పాత్రలో నటించింది.



# ‘కిష్కింధపురి’ రివ్యూ. బెల్లంకొండ శ్రీనివాస్ కొత్త సినిమా

యువ కథానాయకుడు బెల్లంకొండ శ్రీనివాస్ ప్రధాన పాత్రలో నటించిన తాజా చిత్రం ‘కిష్కింధపురి’ ఈ సినిమాకు కౌశిక్ పెగల్లపాటి దర్శకత్వం వహించగా.. ఈ చిత్రంలో అనుపమ పరమేశ్వరన్ హీరోయిన్‌గా నటించింది. షైన్ స్క్రీన్స్ బ్యానర్‌పై సాహు గారపాటి నిర్మించారు. మంగళవారం ఈ సినిమాకు ప్రీమియర్స్ వేయడంతో వాటికి పాజిటివ్ టాక్ వచ్చిన విషయం తెలిసిందే. దీంతో ఈ విడుదలకు ముందే మంచి రెస్పాన్స్‌ను దక్కించుకుంది ఈ చిత్రం. అయితే భారీ అంచనాల మధ్య నేడు ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం ఎలా ఉంది అనేది ఒకసారి రివ్యూలో చూసుకుందాం.కథరాఘవ్ (బెల్లంకొండ శ్రీనివాస్), మైథిలి (అనుపమ పరమేశ్వరన్) ప్రేమికులు. వీరు తమ స్నేహితుడితో కలిసి “ఘోస్ట్ వాకింగ్” పేరుతో హాంటెడ్ హౌస్‌లను సందర్శిస్తూ థ్రిల్ కొరుకునే వారికి భయం అనుభూతిని పంచుతూ ఉంటారు. ఇలాంటి టూర్‌లో భాగంగా మొత్తం 11 మందితో కలిసి కిష్కింధపురిలోని ఒక పాత రేడియో స్టేషన్ ‘సువర్ణమాయ’ కి వెళ్తారు. ఆ పాడుబడిన భవనంలోకి వెళ్లగానే రేడియో నుంచి ఒక భయంకరమైన వాయిస్ వినిపిస్తుంది. అది దెయ్యంలా మారిన వేదవతి వాయిస్ అని ఆ తరువాత తెలుస్తుంది. తన రూల్స్‌ని అధిగమించి ఆ భవనంలోకి అడుగుపెట్టిన ఆ 11 మందిని చంపేస్తానని వేదవతి వారిని హెచ్చరిస్తుంది. అనుకున్నట్లుగానే ఆ బృందం లోని ముగ్గురు చనిపోతారు. ఆ తరువాత వేదవతి ఒక చిన్నారిని టార్గెట్ చేస్తుంది. అది గమనించిన రాఘవ్ తన ప్రాణా లకు తెగించి ఆ దెయ్యంతో పోరాడతాడు. మరి ఆ చిన్నారిని రాఘవ్ కాపాడాడా? మిగిలిన వాళ్ల పరిస్థితి ఏమిటి? అసలు వేదవతి ఎవరు? ఎందుకు దెయ్యంగా మారింది? సువర్ణమాయ స్టేషన్‌తో ఆమెకు ఉన్న సంబంధం ఏమిటి? వీళ్ళందరినీ ఎందుకు చంపాలనుకుంటుంది అనేది చూడాల్సిందే.విశ్లేషణజి కిష్కింధపురి ఒక హారర్-థ్రిల్లర్ సినిమా. ఇందులో సినిమా మొదటి భాగంలో భయపెట్టే సన్నివేశాలు, రెండో భాగంలో దెయ్యం వెనుక ఉన్న కథను చూపించడం ద్వారా ప్రేక్షకులకు థ్రిల్‌ను అందించే ప్రయత్నం చేశారు. భయపెట్టే



సన్నివేశాలు బాగా ఉన్నప్పటికీ, రెండో భాగంలో థ్రిల్ కాస్త తగ్గినట్లు అనిపిస్తుంది. అయితే, కథనంలో వచ్చే కొన్ని ఊహించని మలుపులు సినిమాపై ఆసక్తిని పెంచుతాయి. సినిమాలో హైపర్ ఆది చెప్పినట్లుగా, “హారర్‌కి లాజిక్ ఉండదు” అన్నట్లుగానే కొన్ని లాజిక్ లేని సన్నివేశాలు కూడా ఉన్నాయి. అయినప్పటికీ, సినిమా ఫస్ట్ హాఫ్‌లో భయానక వాతావరణం, సౌండ్ ఎఫెక్ట్స్, విజువల్స్, మరియు నిర్మాణ విలువలు ప్రేక్షకులను ఆకట్టుకుంటాయి. కథలోకి వెళ్తే, సువర్ణమాయ రేడియో స్టేషన్‌లోకి అడుగుపెట్టాకే అసలు కథ మొదలవుతుంది. అక్కడ వినిపించే వేదవతి గొంతు సినిమా హారర్ కోణాన్ని ముందుకు తీసుకెళ్తుంది. రైలులోని పైలట్లను, ఆ తర్వాత ఒకరిని బిల్డింగ్ పైనుంచి కిందకు పడేసి చంపే సన్నివేశాలు నిజమైన భయాన్ని కలిగిస్తాయి. ముఖ్యంగా, కథానాయిక అనుపమ నేపథ్యంలో వచ్చే ట్విస్ట్ మరియు క్లైమాక్స్ ముందు వచ్చే సన్నివేశాలు ప్రేక్షకులకు మంచి థ్రిల్‌ను అందిస్తాయి. రామాయణం స్ఫూర్తితో పాత్రలకు పేర్లు పెట్టడం బాగున్నప్పటికీ, అది కథపై పెద్దగా ప్రభావం చూపించలేదు. మొత్తంగా, బెల్లంకొండ శ్రీనివాస్ హారర్ కథలో కనిపించడం కొత్త అనుభూతినిస్తుందిన టీనటులు జిబెల్లంకొండ శ్రీనివాస్ హారర్ జోనర్‌ను ప్రయత్నిస్తూనే, తన యాక్షన్ స్టైల్‌ను వదల్లేదు. యాక్షన్ సన్నివేశాలతో పాటు, హారర్ సన్నివేశాల్లోనూ మంచి నటన కనబరిచారు. అనుపమ పరమేశ్వరన్ అందంగా కనిపిస్తూనే, రెండో భాగంలో భయపెట్టే పాత్రలో ఒదిగిపోయింది. ఆమె దెయ్యంగా మారే సన్నివేశం ఆకట్టుకుంటుంది. శాండీ మాస్టర్ విశ్రవపుత్ర పాత్రలో అద్భుతంగా నటించారు. ఫస్ట్ హాఫ్‌లో ఆయన కనిపించిన విధానమే భయాన్ని కలిగిస్తుంది. హైపర్ ఆది మరియు సుదర్శన్ సినిమా ప్రారంభంలో సందడి చేసినప్పటికీ, కామెడీ పెద్దగా పండలేదు. సీనియర్ నటి ప్రేమ డీ-గ్లామర్ పాత్రలో జీవించారు. క్లైమాక్స్ సన్నివేశాల్లో ఆమె పాత్ర ఒక మంచి మలుపునిస్తుంది.సాంకేతిక అంశాలుఈ సినిమా సాంకేతికంగా ఉన్నతంగా ఉంది. సామ్ సీఎస్ అందించిన నేపథ్య సంగీతం సినిమాకు ప్రధాన బలం. చేతన్ భరద్వాజ్ స్వరపరిచిన పాట బాగుంది. విజువల్స్ ఆకట్టుకున్నాయి, ఎడిటింగ్ చాలా పదునుగా ఉంది. నిర్మాణ విలువలు గొప్పగా ఉన్నాయి. దర్శకుడు కౌశిక్ ఒక కొత్త కథాంశాన్ని ఎంచుకున్నారు, కానీ కథనంలో మరికొన్ని మెరుగుదలలు అవసరం. బలాలుజిభయపెట్టే సన్నివేశాలు ఆకట్టుకుంటాయి.నేపథ్య సంగీతం మరియు సినిమాటోగ్రఫీ సినిమాకు ప్రధాన బలం.కథానాయకుడు, కథానాయికల జోడీ బాగుంది. బలహీనతలు జిసినిమా ద్వితీయార్థం లో వచ్చే కొన్ని ఆశించిన స్థాయిలో లేవు.రేటింగ్ 3/5


# ఆ హీరో అంటే నాకు పిచ్చి

టాలీవుడ్ ప్రేక్షకులను కొత్త అందాలు పలకరిస్తున్నాయి. యంగ్ బ్యూటీస్ రీసెంట్ డేస్ లో ఓవర్ నైట్ లో స్టార్ డమ్ తెచ్చుకుంటున్నారు. ఒకే ఒక్క సినిమాతో పాపులర్ అయిన ముద్దుగుమ్మలు చాలా మంది ఉన్నారు. అలాంటి వారిలో రితిక నాయక్ ఒకరు. ఈ ముద్దుగుమ్మ చేసింది తక్కువ సినిమాలే కానీ విపరీతమైన క్రేజ్ తెచ్చుకుంది. ఈ యంగ్ బ్యూటీ విశ్వక్ సేన్ నటించిన అశోకవనంలో అర్జున కళ్యాణం సినిమాతో తెలుగు ప్రేక్షకులను పలకరించింది. తొలి సినిమాతోనే తన అందంతో ఆకట్టుకుంది. క్యూట్ పర్ఫామెన్స్ తో ఆకట్టుకుంది ఈ అమ్మడు. ఇక ఇప్పుడు మిరాయ్ సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది ఈ చిన్నది. తేజ సజ్జ హీరోగా నటించిన మిరాయ్ నేడు ప్రేక్షకుల ముందుకు వచ్చింది.ఇది కూడా చదవండి : మహేష్ బాబును అన్న అన్న అని పిలిచేదాన్ని.. చాక్లెట్స్ కూడా ఇచ్చేవాడు.. యంగ్ హీరోయిన్ క్రేజీ కామెంట్స్రితికా నాయక్.. ఢిల్లీకి చెందిన ఈ ముద్దుగుమ్మ మోడలింగ్ ద్వారా కెరీర్ ప్రారంభించింది. ఆతర్వాత నటిగా మారి ప్రేక్షకులను అలరిస్తుంది. ఆమె ప్రధానంగా తెలుగు చలనచిత్ర పరిశ్రమలో పనిచేస్తుంది. మొదటి సినిమాతోనే నటిగా మంచి మార్కులు కొట్టేసింది. కానీ ఈ సినిమా తర్వాత అమ్మడుకు అంతగా ఆఫర్స్ రాలేదు. నాని నటించిన హాయ్ నాన్న మూవీలో చిన్న పాత్రలో మెరిసింది. ఇక ఇప్పుడు ఈ బ్యూటీ క్రేజీ ఆఫర్స్ అందుకుంటుంది.తాజాగా రితికా నాయక్ తనకు ఓ స్టార్ హీరోతో కలిసి నటించాలని ఉందని తెలిపింది. ఆ హీరో ఎవరో కాదు ఐకాన్ స్టార్ , నేషనల్ అవార్డు విన్నర్ అల్లు అర్జున్. అల్లు అర్జున్ తో నటించడం అనేది నా కల. ఆయన సినిమాలో ఎలాంటి పాత్ర అయినా సరే.. ఎలాంటి సినిమా అయినా సరే నేను నటిచడానికి రెడీ. చిన్న పాత్ర అయినా సరే నటిస్తా అని రితికా నాయక్ చెప్పుకొచ్చింది. ఈ కామెంట్స్ ఇప్పుడు ఇండస్ట్రీలో హాట్ టాపిక్ గా మారింది. ఇక రితిక సోషల్ మీడియాలోనూ చాలా యాక్టివ్ గా ఉంటుంది.



# బిగ్‌బాస్9 తెలుగు గురువారం హైలైట్స్

ఈ వారం బిగ్‌బాస్ తెలుగు 9 హౌస్‌లో గురువారం రాత్రి చాలా ఆసక్తికరంగా సాగింది. సభ్యుల మధ్య కొన్ని గొడవలు, సరదా క్షణాలు, ప్రేమ కథలు, వోటింగ్ డ్రామాలతో హౌస్ సందడిగా మారింది. సభ్యుల మధ్య ఘర్షణలు చోటు చేసుకోగా, కామెడీతో ప్రేక్షకులను నవ్వించేందుకు పలువురు ప్రయత్నాలు చేశారు. ముఖ్యంగా సంజనా గల్రాని కెప్టెన్‌గా ఎంపిక కావడం అందరి దృష్టిని ఆకర్షించింది. ఇక గురువారం ఎపిసోడ్‌లో ఏమి జరిగిందో చూద్దాం!ప్రియా షెట్టీ తన నిజాయితీని నిరూపించాలనుకునే ప్రయత్నంలో ఉండగా, మణీష్ వ్యూహాత్మకంగా ఆటను ముందుకు నడిపాడు. ఇద్దరి మధ్య మాటల యుద్ధం చోటుచేసుకుని హౌస్‌లో ఉత్కంఠ వాతావరణం నెలకొంది. రీతు చౌదరి ఇమాన్యుయేల్ కలిసి సరదాగా ప్రవర్తించి, హౌస్‌లో నవ్వుల వర్షం కురిపించారు. దీంతో హౌస్ మెంబర్స్‌కు కాస్త ఉపశమనం కలిగించారు. హౌజ్‌లోని సభ్యుల మధ్య జరిగిన పోటీ తర్వాత సంజనా గల్రాని కెప్టెన్‌గా ఎంపికవగా.. మిగతా వారు సపోర్ట్ ఇచ్చారు.మరోవైపు.. రితు చౌదరి, కళ్యాణ్ పాదాల మధ్య అనుబంధం మరింత పెరుగుతోన్నట్లు తెలుస్తోండగా ఇద్దరి తరుచూ మాట్లాడుకోవడం, దగ్గరగా ఉండడం హౌస్‌లో అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. బయట పబ్లిక్




సైతం వీరి మధ్య నడిచే డ్రామాను ఆసక్తిగా గమనిస్తున్నారు. ఈ వారం మొదటి నామినేషన్స్‌లో సంజనా గల్రానిని ఇతర సభ్యులు నామినేట్ చేశారు. హౌస్‌లో ఆమెపై నమ్మకం తగ్గిందని, కొన్ని అభిప్రాయ భేదాల వల్లే ఇలా జరిగిందని సభ్యులు పేర్కొన్నారు. దీంతో హౌస్‌లో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. చివరగా.. ప్రేక్షకుల వోటింగ్ ఫలితాలు హౌస్‌లోని వ్యూహాలను ప్రభావితం చేయనుండడంతో సభ్యులు తమ ఆట తీరులో మరింత జాగ్రత్తగా వహిస్తున్నారు. ఈ ఎపిసోడ్ గురువారం ప్రేక్షకులకు ఆసక్తికరమైన మలుపులతో, భావోద్వేగాలు మరియు సరదాతో నిండిన అనుభూతిని అందించింది. రానున్న బిగ్‌బాస్ తెలుగు 9 ఎపిసోడ్ కోసం ప్రేక్షకులు మరింత ఉత్కంఠగా ఎదురుచూస్తున్నారు.

Printed by SREE SESHA SAI ENTERPRISES Published by KANDADI MAHENDER REDDY on behalf of KANDADI MAHENDER REDDY, printed at MEDCHAL MALKAJGIRI and published at Flat no.101, Ushodaya Towers, IDA Jeedimetla, Quthbullapur editor KANDADI MAHENDER REDDY, RNI NO ; TGTEL/25/A0880, CONTACT : 94906 17666, 9490617567